ఆంధ్ర సచిత్ర వార

# పత్రిక



40 పై

10-7-70


చూచి ఆనందించండి!
VIJAYA
E.V.R. పిక్చర్స్ సమర్పించు
భయంకర
గూఢచారి
( ఈస్ట్మన్ కలర్ )
దర్శకత్వం
రామన్న
నిర్మాత
E.V. రాజన్
విజయ రిలీజ్






# ఉత్తరాలు

## కథలు

'నా హితవు కోరేవాడు, నన్ను ప్రేమతో అనురాగంతో లాలించి బుజ్జగించేవాడు, నా ఆపద సమయాలలో ఆప్యాయతతో ఆదుకునే వాడు నాకు కావాలి. అందుకే ఈ తెగింపు.

ప్రేమ వివాహాలంటే తలితండ్రులకు చిన్నచూపు. అదే పెద్ద నేరం. ఘోరం. కాని కట్నమిచ్చి పెళ్లి చేయలేనివారు, ప్రేమ వివాహాలని ప్రోత్సహించని వారు ఏ కార్యానికీ పూనుకోకుండా, కూతురి నెలా సుఖ పెడతారు? కూతురు కెలా ఆనందాన్ని కలిగిస్తారు. అందుకనే పిల్లలు తెగించి సుఖపడాలి అని హితవు చెప్పిన కథ 'తెగింపు'.

'నిమిష, నిమిషానికీ భర్త ప్రవర్తనను శంకించే స్త్రీ సుఖపడలేదు. అతనిని సుఖపెట్టలేదు' అనే నిజాన్ని తెలియ చెప్పే కథ 'అపార్థం.'

విద్యాకుమారి, [హైదరాబాదు]

* * *

'అపార్థం' అను కథ ఉత్తమంగా వుంది. రచయిత్రికి హృదయపూర్వక అభివందనలు.

కుమారి చంద్రకళ, [కొత్తగూడెం]

* * *

జతికుశా సోమేశ్వర్‌గారి 'అపార్థం' కథ ఎంతో సహజంగా ఉంది. 'ధర్మపథం' పిన్నలకి, పెద్దలకి ఎంతో ఉపయోగకరమైన సంగతులు బోధిస్తున్నది. సీరియల్స్ రెండూ బాగుంటున్నాయి. స్వామికి పావనికి పెళ్లి జరిగినందుకు సంతోషమే. కాని స్వామిలో యింత మార్పుకు కారణమైన, పావని తరువాత పశ్చాత్తాప పడదు కదా!

జి. పుష్పలత, [జగాద. వ. జిం.]

* * *

"ఆకలి" కథ ఎంతో బాగుంది. "సప్తపది" కథ కూడా సహజంగా వుంది. "మరువలేనికథ" నిజంగా మరువలేనిదే.

వి. రామకృష్ణ [శ్రీకాకుళం]

* * *

క్రిందటివారం పత్రికలో "విషవలయం" నాటికను ప్రచురించినందుకు చాల సంతోషం. చాల రోజుల తర్వాత ఒక మంచి నాటికను మా పత్రిక ద్వారా అందునా శ్రీ శేళ్లపల్లివారి రచనను అందిచ్చిన మీరు అభినందనీయులు. నాటిక చాల బాగుంది. శేఖర్ పాత్రను చాల బాగా సృష్టించారు రచయిత. తరుచు ఈలాంటి రచనలను ప్రచురించమని సంపాదకులను కోరుతున్నాను.

26—6—70 పత్రికలో "తెగింపు" కథ చాల బాగుంది. కథలో ఒక నూతనత్వం అగుపింపజేసిన రచయిత అభినందనీయులు.


రాధా కృష్ణంరాజు, [బెంగుళూరు]

* * *

# రాత్రి ఎక్కడ గడుపుదామని మీ ఉద్దేశం?

మెత్తని పరుపు మీద తియని రాత్రి గడిపి, ప్రొద్దున్నే హుషారుగ బోయింగ్ ఎక్కి, ప్రొద్దు గ్రుంకక ముందే లండన్ చేరుకోవాలని ఉద్దేశిస్తున్నారా?

లేదుపో. ఒక బోయింగ్‌లో వెళ్ళగా, హాయిగా నిద్రపోయి, మరుసటి రోజు పగలు లండన్ నగరంలో పని చూచుకొందామని అనుకొంటున్నారా.
మేము దేనికైనా "సై" అంటాము.
రండి, మా ఆతిథ్యము స్వీకరించండి!




**ఎయిర్-ఇండియా**

సహకారులు : బి.ఓ.ఏ.సి. మరియు క్వాంటాస్.

# ఉత్తరాలు

## వ్యాసాలు

అయ్యా,

ఆంధ్రప్రదేశ్ [ఇది ఏ భాషో నాకు తెలీదు!] అనబడే రాష్ట్రం యొక్క రాజధానీ నగరంలోనే ఆంధ్రులు— పాపము శమించుగాక తెలుగువారు— తమ జాతిని మరిచిపోతూ హిందీ మాట్లాడుకుంటూ ఉంటే ఎక్కడో ఉత్తరదేశంలో తెలుగుతనం లేదని విచారించటం ఆశ్చర్యం కలిగించక మానదు.

—ఒక ఆంధ్రుడు, [విజయవాడ]

* * *

'ప్రవాసి' గారి 'మనం ఆంధ్రులం' వ్యాసం, 19—6—70 సంచికలో బదరీ ప్రసాద్‌గారి ఉత్తరం చదివి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.

ఎక్కడో అనంతపురంలో కూర్చొని ప్రవాసాంధ్రులను, వారి ఆంధ్రాభిమానాన్ని అంచనా కట్టటం, కించపరచటం మిక్కిలి శోచనీయం.

'న్యూఢిల్లీ' లాంటి నగరాల్లో 'దక్షిణ భారత నటీ నట సమాఖ్య' వారి నాటక కార్యక్రమాలు, శ్రీ సంజీవయ్యగారి అధ్యక్షతన, జరిగే కవి, రచయితల సమ్మేళనాలు చూస్తే తెలుస్తుంది రాష్ట్రం వదలి బయటవున్న తెలుగువాడు తన భాష, సంస్కృతి అంటే ఎంతగా పడిచస్తున్నాడు అని.

ప్రవాసాంధ్రుల మాట అటుంచి—స్వరాష్ట్రం లోనే యిలాంటి మనస్తత్వం కలవారు మరికొందరు తయారయితే ఆంధ్రత్వం నశించక మరేం చేస్తుంది.

విరంజన్‌రావ్ చిట్టూక్స్ 850, ఫీల్డ్ పోస్టాఫీస్,
కేరాఫ్ 99 ఆర్మీ పోస్టాఫీస్.




# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 10—7—'70

శ్రీ సాధారణనామ సం॥ ఆషాఢ బ॥ శుద్ధ షష్ఠి

సంపుటము : 63 సంచిక : 43

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

| | |
|---|---|
| సంవత్సర చందా | 26.00 |
| 6 మాసముల చందా | 13.00 |
| 3 మాసముల చందా | 6.50 |


## విషయానుక్రమణిక

ముఖచిత్రం
నటి రాజశ్రీ ఫొటో: ప్రకాశక్



మనకి శుభవార్త
ప్రధాని పరమైన దేశీయాంగ శాఖ
నా శ్రమ ఫలించింది!
ఆర్థిక సూత్రాలను వల్లెవేస్తున్న చవాన్
నామీద ప్రధానికి విశ్వాసం పోనందుకు సంతోషంగా వుంది
భారత మంత్రివర్గంలో కొందరు కమ్యూనిస్టులున్నారు మంచిదే!
మంత్రివర్గంలో మార్పులు
దురదృష్టం! ఆర్థికమంత్రిని అయివుండే వాడేని!

# కస్టమ్స్‌లో రాష్ట్రపతి పరివారం

రాష్ట్రపతి గిరి గారి విదేశయాత్ర స్విట్జర్లాండ్, ఫిన్‌లాండ్, పోలాండ్‌లతో— ముగిసింది. చాందినీ చవుక్‌లో ప్రధానమంత్రి పెద్ద ఉపన్యాసం, కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ప్రస్తుతం వార్తలలో విశేషాలు.

తమ 'భారతదేశం కర్చుతో ప్రపంచయాత్ర' ఎంతో సందర్భోచితంగానూ, ఉపయోగకరంగానూ ఉన్నట్లు రాష్ట్రపతి అన్నారు. సందర్భోచితంగా ఎలాగ ఉందీ అంటే— పయిన చెప్పిన దేశాలతో భారతదేశం సంబంధబాంధవ్యాలు ప్రమాదకరమయిన పరిస్థితిలో ఉన్నాయి. శ్రీ గిరిగారు తమ పేరు మోసిన రాజనీతి కౌశల్యం చూపి వాటిని సరి చేశారు అని సమాధానం ఇవ్వవచ్చు. ఇక ఉపయోగాల సంగతి—వార్తాపత్రికలు ఈ యాత్ర ఫలాలని గురించి రాశాయి. ఇది పాడిన పాటే అయిపోయింది. కొంతకాలం క్రితం భారత ప్రధాని మేడమ్ ఇందిరాగాంధి లాటిన్ అమెరికన్ దేశాలని చూసి వచ్చారు. ఆమె వెళ్ళివచ్చిన తర్వాత ఒక వ్యాపార దౌత్య వర్గం కూడా వెళ్ళి వచ్చింది. అవర్ణనీయమయిన వ్యాపారావకాశాలు మొదలయ్యాయని కొందరు ప్రచారం చేశారు ఇదంతా జరిగిన తర్వాత లాటిన్ అమెరికా— భారతదేశాల మధ్య వ్యాపారం ఎంత పెరిగింది?

ప్రధానమంత్రి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జపాన్‌లు కూడావెళ్ళి వచ్చారు. భారత దేశానికి మాత్రం ఆసియా వ్యాపార సభలో సభ్యత్వం కూడా లేదు.

వ్యాపారాభివృద్ధి కోసం మంత్రులు మొదలయిన వారు పర్యటించటం అనే కట్టుకథకి ఎప్పుడో విలువ లేకుండా పోయింది.

## పత్రికలో వార్త

ఇదంతా ఎలాగ ఉన్నా రాష్ట్రపతి పర్యటన చరిత్రాత్మకమయినది. ఎందుచేతనంటే, న్యూఢిల్లీ నుంచి వెలువడే స్టేట్స్‌మన్ పత్రిక ప్రకారం రాష్ట్రపతి వెంబడే వారి సతీమణి, కుమార్తె, అల్లుడు, కనీసం ఒక కుమారుడు వెళ్ళారుట. ఈ పత్రికకి రాష్ట్రపతితో స్నేహంగా ఉండే పార్టీ అంటే ఇష్టంలేదు. ఈ పత్రిక ఈ క్రింది అంశాన్ని ప్రచురించింది.

'రాష్ట్రపతి పరివారంవారు తమ వెంట తీసుకు వచ్చిన కొన్ని విలువకల వస్తువులని ఢిల్లీ విమానాశ్రయం కస్టమ్స్ అధికారులు తీసుకుని నిర్బంధంలో పెట్టారు.

'రాష్ట్రపతి పరివారం రెండు జట్లుగావచ్చింది. మొదటి దానితో రాష్ట్రపతి ప్రయాణం లగేజి కూడా వచ్చింది. ఆలస్యం లేకుండా కస్టమ్స్ అధికారులు వారిని పంపించి వేశారు.

'రెండవ జట్టు వారు తర్వాత [సోమవారం నాడు] వచ్చారు. వారిలో ఇంచుమించు అందరూ కస్టమ్స్‌వారి పరీక్షకి లోనయి ఏదో ఒకరకం సుంకం కట్టుకున్నవారే.

'ఈ జట్టులో అధికారులే ఎక్కువమంది ఉన్నారు. వారు తమ అభ్యంతరాలని తెలిపారు. కొన్ని వస్తువులు రాష్ట్రపతికి కానుకలు అనబడగా కస్టమ్స్ అధికారులు వాటిని వేరుగా ఉంచారు. డ్యూటీ ఆఫీసరు, వాటిని జాయింట్ సెక్రెటరీ స్థాయికల అధికారి తనిఖీ చెయ్యవలసి వస్తుందని అన్నారు. భారత దేశం నుంచి రాష్ట్రపతి తీసుకు వెళ్ళిన కానుకలని ఆస్థాయికల అధికారే తనిఖీ చేసి దేశం బయటికి పంపటానికి అంగీకారం తెలిపారుట.

'రాష్ట్రపతి ఆంతరంగిక సిబ్బందిలో ఒకరూ తమ వెంట అంతకిముందే వీలయినంత సామానుని తీసుకరావటం వల్ల ఈ జట్టు వారితో వచ్చిన ఆయన పెట్టెలు కొన్నిటిని బయటికి వదలటం వీలు కాదని అధికారులు అన్నారు.

'రాష్ట్రపతి పరివారంలోని ఒక వ్యక్తి 'మామూలు' కెమెరా ఒకదానిని తీసుకురాగా దాని మీద రు 55 సుంకం విధించారుట''



పార్లమెంటరీ వ్యవహారాలు, షిప్పింగ్, ట్రాన్స్‌పోర్ట్ శాఖలమంత్రి శ్రీ కె. రఘురామయ్య.

## తూషాఖానా సాంప్రదాయం

ఇక్కడ కొన్ని విషయాలని పరిశీలించవలసి ఉంటుంది. రాష్ట్రపతి, ప్రధానమంత్రి తమకి ఆతిథ్యం ఇచ్చిన వారితో కానుకలని ఇచ్చి పుచ్చుకుంటారు. వీరు ఇచ్చే కానుకలు ప్రజల డబ్బుతో కొన్నవి. పాత బ్రిటిషు పద్ధతి ప్రకారం భారత దేశ ప్రతినిధులు తీసుకునే కానుకలన్నీ 'తూషాఖానా' లో భద్రపరచవలసిందే. 'తూషాఖానా'లు కేంద్రంలోనూ రాష్ట్ర రాజధానులలోనూ కూడ ఉండేవి. కొంతకాలంగా మన రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు స్వీకరించే కానుకలన్నీ 'తూషాఖానా' చేరుకుంటున్నాయా? ఈ విషయాన్ని తనిఖీ చెయ్యటానికి ఒక పార్లమెంటు సంఘాన్ని ఏర్పాటు చెయ్యటం అవసరం. బాబూరాజేంద్రప్రసాద్‌కి జపాన్ చక్రవర్తి ఒక ఖరీదయిన ముత్యాలహారం ఇవ్వటం ఈ విలేఖరికి గుర్తు. ఇక ఇండోనేసియాలో బహూకరింపబడిన కానుకలు తీసుకు రావటానికి ఒక విమానాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యవలసి వచ్చింది. 1901 నుంచి నేటిదాకా 'తూషాఖానా' లోకి చేరిన సరుకునంతటినీ [అంటే కర్జన్ ప్రభువు కాలంనుంచి మేడమ్ గాంధి కాలం దాకా చేరిన సరుకునంతటినీ] లెక్క వెయ్యటం అవసరమేమో....

లెనిన్ శత జన్మదినోత్సవాలు జరుగుతున్నాయి. రష్యాలో విప్లవంవల్ల ఒక దేశంలో సమాజం రూపమే మారిపోయిందంటారు. కాని, రష్యా ప్రభువులు జార్‌ల ఆస్తిని ఇంచు మించు అంతటినీ అలాగే ఉంచారు. వారి ముక్కుపొడుము డబ్బాలు కూడా అలాగే ఉన్నాయి.

భారతదేశంలో విప్లవం జరగలేదు. ఇక్కడ బ్రిటిషురాజ్యం శాంతియుతంగా నిష్క్రమించింది.

నేడు రాష్ట్రపతి భవనం అనబడేదానిని బ్రిటిషు వారు వెల కల సరంజామాతో నింపారు— తివాసీలు, శిల్పాలు, చిత్రాలు వగయిరా. కలకత్తాలో రాజభవనం గురించి కర్జన్ ఒక పుస్తకం రాశాడు. సిమ్లా, మదరాసు, బొంబాయి, లక్నో, పాట్నా, నాగపూరు మొదలయిన స్థలాల్లో బ్రిటిషు పాలకులు చక్కని భవనాలు కట్టించారు.

## పుకార్లు

ఇవన్నీ నిజమేనా అని తనిఖీ చేసే సంఘాన్ని నియమించటం అవసరం. ఈ విధంగా చెయ్యకపోతే కాంగ్రెసు పార్టీ గవర్నర్లు కొందరు ఖరీదయిన సామగ్రిని బదిలీ లేక రిటయిరు అయ్యేటప్పుడు



కంపెనీ వ్యవహారాలమంత్రి
శ్రీ కె. వి. రఘునాథరెడ్డి.

తీసుకు వెళ్ళిపోతారనే అనవ్యాయమయిన పుకార్లని అణచి వెయ్యవచ్చు.

సాధారణంగా దేశాలకి అధిపతులుగా ఉండేవారు విదేశాలకి చక్కర్లు కొట్టడం అరుదు. అనలు విదేశాల నుంచి ఆహ్వానాలు కావాలని తాపత్రయ పడటమే వింతగా ఉంటుంది. న్యూఢిల్లీలో మాత్రం ఇది ఒక పెద్ద గొడవ అయిపోయింది. అందరూ ఆహ్వానాలకోసం ఎగబడుతున్నారా అన్నట్లు ఉంటోంది......

బ్రిటిషు ప్రధానమంత్రి ఎంతో అవసరం అయితే విదేశాలకి వెళ్ళి వస్తాడు. మన దేశంలో అది మంత్రి పదవి హక్కులలో ఒకటి అయి కూర్చుంది. రాష్ట్రపతి వంటి వ్యక్తి విదేశ యాత్ర చెయ్యటంవల్ల వచ్చే మేలు ఏమీ ఉండదు. ఇక ప్రధానమంత్రి సంగతి— ఆమె తమ తండ్రితో, తర్వాత ప్రధానమంత్రిగా చేసిన విదేశయాత్రలన్నీ ఆమెకి ఏవిధంగా సహాయ పడ్డాయి? బ్రిటన్‌లో విండ్సర్ డ్యూక్ అనే ఆయన తెగ దేశాలని తిరుగుతూ ఉంటాడు. ఆయనవల్ల బ్రిటన్‌కి ఒరిగినది ఏమిటి? ఈ రకం దుబారా ఖర్చుమీద పార్లమెంటు అధికారం ఏమిటి? దానిని తగ్గించటానికి సభ్యులు ఎందుకు ప్రయత్నించరు? ఈ ప్రశ్నలకి సమాధానం ఉందని కొందరి అభిప్రాయం. పార్లమెంటు సభ్యులు కూడా ఈ రకం ఖర్చుల వల్ల లాభం పొందుతున్నారు కాబట్టి, వాటు కూడా విలాస యాత్రలలో పాల్గొంటారు కాబట్టి అని వీరు అంటారు.

## మార్గదర్శి మరణానంతరం

విలాస యాత్రల మార్గదర్శి కీ. శే. సుకర్నో. ఆయన ఇప్పుడు మనతో లేరు. ఆయన చూపిన దారిని తప్పి వెళ్ళినా ఫరవాలేదు. అంతేకాక, పేదరికాన్ని బహిష్కరించటానికీ, సోషలిజాన్ని పెంపొందించటానికీ విదేశ విలాస యాత్రలు సహాయ పడవు.

మేడమ్ ఇందిరా గాంధి గారు కూడా ఇటీవల చాందినీ చవుక్‌లో ఒక బహిరంగ సభలో ఉపన్యాసం చేశారు. "కూడా" అని ఎందుకు అంటున్నానంటే, ఈ సభల పోటీ మొదలు పెట్టింది జన సంఘం. మొదట ఆ పార్టీ నాయకుడు శ్రీ వాజ్‌పేయి రామలీలా మయిదానంలో ఒక పెద్ద సభ చేశారు. ప్రధానమంత్రి ఆదరణ కోసం తహ తహలాడే కొందరు కాంగ్రెస్ నాయకులు ఆమె కోసం కూడా పెద్ద గుంపుని గుమిగూడించగలమని నిరూపించటానికి ప్రధాన మంత్రి సభ ఏర్పరచారు. జనసంఘం ప్రచారాన్ని ఖండించటం కన్నా ప్రధాన మంత్రి ఆదరణ కోసం ప్రయత్నించటమే వీరి కర్తవ్యం.

చాందినీ చవుక్‌లో గుంపుని గుమిగూడించటం పెద్ద ఘనకార్యం కాదు. రామలీలా ఉత్సవాలకోసం లక్షల జనం ఇక్కడ గుమిగూడుతూ ఉంటారు.

న్యూఢిల్లీలో సభ చెయ్యటంలో ఉంది గొప్ప. కాంగ్రెసు సభలు ఇక్కడ ఏర్పరచవలసింది.

## పోలీసు బందోబస్తు

మేడమ్ ఇందిరాగాంధిగారి సంరక్షణ గురించి ప్రభుత్వ వర్గాల ఆదుర్దా గురించి కొంత చెప్తాను. చాందినీచవుక్ ప్రాంతంలోనే 1912లో హార్డింజి ప్రభువుమీద బాంబు వేశారు. ఈ బాంబుని ఒక ఇంటి కప్పుమీద నుంచి విసిరి వేశారు.

ఇదంతా మనస్సులో ఉంచుకుని సంరక్షణ ఏర్పాటు చేసేవారు. సభ మరొక చోట పెడితే బాగుంటుంది అన్నారు. ప్రధానమంత్రి అనుచరులు కొందరు దీనికి ఇష్టపడలేదు. సభ వేరేచోట

( 64వ పేజీ చూడండి )

# సుకర్నో

జూన్ 21 నాడు మరణించిన ఇండోనేసియా రాజకీయనాయకుడు సుకర్నోకి ఆప్తుడయిన పత్రికా రచయిత కీ. శే. లూయీ ఫిషర్ ఒకసారి మహమ్మదాలీ జిన్నాని గురించి రాస్తూ 'మహాపురుషుడు సిద్ధాంతం' మీద తనకి నమ్మకంలేదనీ, పరిస్థితులని బట్టి కొందరు కొన్ని కాలాలలో రాణిస్తారనీ; అయితే చెడు చెయ్యటానికి మాత్రం ప్రత్యేకత కలవారు కొందరు ఉంటారనీ అన్నారు. కీ. శే. జిన్నాని ఈరకం వ్యక్తిగా ఆయన పరిగణిస్తున్నట్లు రాశాడు ఫిషర్. శాంతి, అహింస, సర్వమానవప్రేమ మొదలయిన సిద్ధాంతాలని బోధించే మతప్రవర్తల పేరనే (వారి మతాల పేరనే) జరిగిన, జరుగుతున్న హింసాకాండని గురించి తలుచుకుంటే కేవలం ఒకదేశం, ఒకజాతి అభిమానాన్ని చాటే సిద్ధాంతాల, ఉద్యమాలపేర జరిగిన, జరుగుతున్న అన్యాయాలు, అమానుషాలు అంత ఆశ్చర్యం కలిగించవు. నేడు ఇండోనేసియా అనబడుతున్న ద్వీపాల గుంపుని డచ్‌వారి పరిపాలననుంచి విముక్తిచేసి ఒక స్వతంత్ర దేశంగా రూపొందించటానికి కృషి చేసిన రాజకీయ నాయకులలో సుకర్నో ప్రథములు. 1950 ప్రాంతంలో సుకర్నో ప్రపంచ నాయకులలో ఒకరుగా, విలాసపురుషులలో ప్రథములుగా పేరు పొందారు. ఈకీర్తి వెనుక ఎంత బలహీనత దాగి ఉందో బయట పడటానికి ఒక దశాబ్దం పట్టింది, సుకర్నో పరిపాలన కింద ఇండోనేసియా అధోగతిని పొంది ఆయన



నిష్క్రమణ తర్వాత ఇప్పుడిప్పుడే కోలుకుంటూ ఉంది. అధికార వ్యామోహం ఎంత వినాశానికి దారి తీస్తుందో కూడా సుకర్నో జీవితం స్పష్టంగా చెప్తుంది. ఒక సుప్రసిద్ధ బ్రిటిషు మేధావి అన్నట్లు— 'అధికారం చెడగొడుతుంది. సంపూర్ణమయిన అధికారం సంపూర్ణంగా చెడగొడుతుంది, మహాపురుషులందరూ చెడ్డవారే'...నేమో!

—(ఒ. వి.)

# కారణ జన్ముడు వీరేశలింగం

—డా. అక్కిరాజు రమాపతిరావు



కందుకూరి వీరేశలింగం పంతులుగారి 122 వ జన్మదినోత్సవ సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము. —సం॥

వీరేశలింగం పంతులుగారి గొప్పతనం ఏమిటని ప్రశ్నిస్తే, సర్వసామాన్యంగా, ఆయన సంఘ సంస్కర్త అనీ, తెలుగుసాహిత్యం సర్వతోముఖంగా అభివృద్ధి పొందటానికి చాలా కృషి చేసినవాడనీ, ఎవరైనా చెప్పగలరు. ఇది అందరకూ తెలిసిన విషయమే. ఇంచుమించుగా వెయ్యిపుటల ఆయనగారి స్వీయ చరిత్రం కూడా సాహిత్యరంగంలోనూ, సంఘ సంస్కరణ రంగంలోనూ పంతులుగారు తమ యావజ్జీవితమూ, సలిపిన కృషిని తేటతెల్లం చేస్తూనే వున్నది. పేరు ప్రతిష్ఠలకోసం కానీ, లేక గాఢంగా తాము నమ్మిన విషయములను లోకంలో ప్రచారం చేయుటానికి కానీ, కొందరు పూనుకొని, కొన్ని సత్ఫలితాలను సాధించటం అపూర్వమైన విషయమేమీ కాదు. ప్రపంచం లోనూ మనదేశంలోనూ కూడా, ఇటువంటి మహా పురుషులు ఇదివరలో చరిత్ర ప్రసిద్ధులయ్యే వున్నారు. అయితే వీరేశలింగం పంతులుగారు తాము నమ్మిన సిద్ధాంతాలను ప్రచారం చేయటమూ, సంస్కరణలను ప్రవేశపెట్టటమూ సాహిత్యకృషి చేయడమూ ద్వారా, అటువంటి సంస్కర్తల, సాహిత్య వేత్తలలో ఒకడు మాత్రమే కాగలిగేవాడు. తెలుగు దేశానికి నవచైతన్యాన్నిచ్చి, తెలుగు దేశాన్ని ఇంతగా ప్రభావితం చేసిన వ్యక్తి ఇంతవరకు ఇంకొకరు లేరు.

ఆయనగారు తెలుగులో ఈయా శాఖల్లో ఇన్ని గ్రంథాలు రచించాడనీ, ఈ బాటలన్నిట్లో ఆయా ఘనకార్యాలు నిర్వహించాడనీ, చెప్పటం, కొత్త విషయాలు చెప్పటం ఎంతమాత్రమూ కాదు. వీరేశలింగం పంతులు మహోన్నతమైన వ్యక్తిత్వంలో ఆ ఘనకార్యాలు సాధించడమనేది ఒక అంశం మాత్రమే. పంతులు గారు నిజంగా మహాపురుషుడు. దీనుల పట్ల ఆయన మనస్సు పరమార్ద్రంగా, సత్కార్యాచరణ పట్ల ఆయనగుండె వజ్రకాఠిన్యంగా వుండేవి. ఏదైనా ఒక పనిని పూనితే ఆయన సాధించకుండా ఎప్పుడూ విడిచి పెట్టలేదు. లోకంలో మహాయుద్ధాల్లో పాల్గొన్న ఏవీరుడికీ, లోకక్షేమాన్ని కోరి తమ తనువులనే అర్పించిన మహాత్ములకు పంతులుగారు రెండునా తీసిపోరు.

వీరేశలింగం పంతులుగారికి గొప్పతనం తెచ్చిపెట్టిన మహత్తరమైన యోగ్యతలలోకెల్లా మహత్తరమైనది ఆయన త్రికరణశుద్ధి. తాను నమ్మినదానిని, ఆచరణలో పెట్టటంలో ఆయన నిర్భీకత్వం, సాహసం, పట్టుదల, చాలా ఆశ్చర్యాన్ని గగుర్పాటునూ కలిగిస్తాయి. గొప్ప మానవతావాది పంతులుగారు. దీనులపట్ల కరుణతో మనసు కరిగిపోగా వేతగాని తనంతో చేతులు ముడుచుకొని కూర్చోలేదు. ఒంటరిగా రంగంలోకి దూకి మహాభయంకరంగా యుద్ధంచేశాడు. అన్యాయాల పైకి కత్తిదూసి, తన వంట్లో ఓపికవున్నంత వరకూ చేతనైనంతవరకు, వాటిని రూపుమాపారు. ఎక్కడా అన్యాయాన్ని, అక్రమాన్ని, అవినీతిని సహించి వూరుకోలేదు పంతులుగారు. పేరు ప్రతిష్ఠలకోసమో లేదా అనుకోకుండా తమకు లభించిన అవకాశాలద్వారానో, గొప్పవారు కాలేదు పంతులుగారు. ఒకచిన్న సంఘటనను ఉదాహరిస్తాను. పంతులుగారు భార్య రాజ్యలక్ష్మమ్మగారితో ప్రయాణం చేస్తున్నారు. బెజవాడ రైల్వేస్టేషనులో రైలుదిగారు. ఇంకోరైలు ఎక్కాలి. ప్లాట్‌ఫారంమీద నడుస్తున్నారు. ఒకటికెట్ కలెక్టరు ఒక అమాయకుణ్ణి, చదువుసంధ్యలు రానివాణ్ణి మోసం చేసే వుద్దేశంతో అతడిదగ్గర నుంచి తృణమో, పణమో రాబట్టుకొనే దురాశతో భయపెడుతున్నారు. నీ టికెట్ సరియైనదికాదనో నీనెత్తిన మూటకు లగేజీ కట్టాలనో బెదిరిస్తున్నాడు. పంతులుగారు చూశారు ఆటికెట్టు కలెక్టరు తలపెట్టిన దురన్యాయాన్ని ఎదుర్కొన్నారు. తనవెంట వున్న పరివారాన్ని అక్కడే నిలిపి పై అధికారులదాకా వెళ్లి ఉద్యోగి అక్రమ ప్రవర్తనను గూర్చి ఫిర్యాదుచేశారు. అమాయకుణ్ణి, దవుర్జన్యంనుంచి మోసంనుంచి కాపాడారు. పంతులుగారు జీవితమంతా దీనికే ధారపోశారు. పంతులుగారు పదివూళ్ళ తిరగవలసినవారు. నిరంతర కార్యవ్యగ్రులు. అప్పుడారైలుదిగి వేరే రైలెక్కవలసివుంది. అయినా ఆ అన్యాయాన్ని ప్రతిఘటించిందాకా ఆయనకు మనస్సు వొప్పలేదు. ఇది పంతులుగారి మహోన్నత వ్యక్తిత్వం

తాము త్రికరణశుద్ధిగా నమ్మిన విషయాన్ని

ఇతరులు ఏమనుకుంటున్నారు అన్న దృష్టితో పంతులుగారెన్నడూ చూడలేదు తామీ విధంగా ప్రవర్తిస్తే ఇతరులు నొచ్చుకుంటారేమో, బాధ పడతారేమో, వాళ్ళకు కష్టనష్టాలు కలుగుతాయేమో, అని అని వెనక్కు తీయలేదు జంకలేదు తమకు ప్రాణమిత్రులు, కుడిభుజమూ అయిన వారు బసవరాజు గవర్రాజుగారు ఆయనగారి తోడల్లుడు చిత్రపుకామరాజుగారు ఆకాలంలో రాజమహేంద్రవరంలో ప్రభుత్వన్యాయవాదిగా వుండి బాగా లంచాలు మరిగాడీయన


ఈయనగారి దుర్వర్తనమంతా పంతులుగారు వివేకవర్ధనిలోకి ఎక్కించారు ముప్పై నలభై వేల రూపాయలు లంచమిస్తామనీ కామరాజుగారిపైన ఆరోపణలను ఉపసంహరించుకోవాల్సిందనీ ప్రతిపక్షులు, పంతులుగారికి ఆశ చూపారు. పంతులుగారు లోబడివుంటే, ఆయన మహాపురుషుడు ఎట్లా అయ్యేవారు? పంతులుగారు కామరాజుగారి దుర్మార్గాన్నంతా న్యాయస్థానంలో సాక్షిగా నిలబడి రుజావు చేసారు గత్యంతరం లేక కామరాజుగారు ఆత్మహత్య చేసుకొన్నాడు ఈ సంఘటన ఆంధ్రదేశాన్నంతా కార్చిచ్చులా వ్యాపించింది అలజడి సృష్టించింది కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఆత్మ కథలో వ్రాసుకున్నారు

ఆత్మూరు లక్ష్మీనరసింహంగారని, చిన్నప్పుడు పంతులుగారికి కొన్నాళ్ళు ఉపాధ్యాయులుగా ఉండేవారు. బ్రహ్మసమాజ ప్రవాహ బీజాలు, హేతువాద దృష్టి, పంతులుగారిలో మొలకెత్తటానికి ఈయనగారు కూడా కొంత కారణమే ఈయన తర్వాత యజ్ఞం చేశాట్ట. సోమయాజి అనే పేరు కూడా చివర వుండేది ఈయనకు. తరువాత తరువాత పెద్ద పెద్ద ప్రభుత్వోద్యోగాలు చేశారు రాజమండ్రికి మున్సబుగానూ వచ్చారు తరువాత పంతులుగారు దంభాచార్యమున సంటాంటు ప్రహసనాలు వివేకవర్ధనిలో ప్రచురించారు ఈయనను గూర్చి నా కెందుకని వూరుకునే తత్వం కానేకాదు. వీరేశలింగం పంతులు గారిది ఎక్కడ ఏ అన్యాయం అక్రమం కనిపించినా ప్రతిపక్షులు ప్రతికక్షులు ఎంత బలవంతులైనా అండదండలు కలవారైనా ప్రతిఘటించకుండా వుండే స్వభావం కానేకాదు. గురువైనా, చెలిఅయినా, చుట్టమైనా, ఆప్తుడైనా ఆత్మీయుడైనా పంతులుగారు తాము నమ్మిన ఆదర్శాలకు ప్రమాణాలకు వ్యతిక్రమం జరిగితే సహించి వూరుకోరు మిత్రులెందరో శత్రువులైనారు అయినా ఆయన లక్ష్య పెట్టలేదు అపర తుంబురుడనీ, అభినవనారదుడనీ, సంగీత సాహిత్యాలలో రసజ్ఞ చక్రవర్తి అనీ హరికథా పితామహుడనీ ఆజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు పేరు ప్రఖ్యాతులు పొందారు ఆయన ఒకసారి రాజమహేంద్రవరములో దేవదుందుభులు మ్రోగేట్టుగా, కథాకాలక్షేపం చేశారు పంతులు గారా నాటి హరికథకు హాజరు కాలేదు మర్రోజు పురమందిరములో పంతులు గారి నెవరో ప్రశ్నించారు రాత్రి దాసుగారి కాలక్షేపంలో సరస్వతీదేవి సాక్షాత్కరించింది తాము రాలేదా? అని. ఆ అడిగింది పట్టణంలో బాగా పేరు ప్రఖ్యాతులున్న గొప్ప న్యాయవాది. అటువంటి [illegible] వీరేశలింగంపంతులుగారు వినుక్కున్నారా. అప్పటి కయినా ఆయనగారు వదలిపెట్టవచ్చును గదా. దాసుగారినీ, ఆయన హరికథను ఆకాశానికెత్తటం చేశాడు పంతులుగారు సహనాన్ని కోల్పోయారు పతాక హస్తంతో, కోపాన్ని ప్రదర్శిస్తూ దాసుగారి ప్రజ్ఞ అంతా ఆ పిచ్చాయికే తెలియాలి మీకేం తెలుస్తుందని మందలించారు దాసుగారు సమక్షంలోనే వున్నారు న్యాయవాదిగారు తెల్లపోయారు పిచ్చాయంటే, రాజమహేంద్రవరంలో ఆ కాలంలో ప్రసిద్ధి పొందిన వెలయాలు భరత కళా ప్రపూర్ణ అనీ, గాంధర్వ విద్యా విశారద అనీ, నారాయణదాసుగారు మెచ్చుకొన్నారు అది వేరే విషయం పంతులుగారి అభ్యంతరం ఏమంటే, ఆ వెలయాలి ఇంటి ప్రక్కనే నారాయణదాసుగారు ఎందుకు బస చేయాలి? ఆవిడ రసికత్వాన్ని ఎందుకు ఆదరించాలి? అని సంగీతం పట్లకాని, సాహిత్యంపట్ల కాని, విరస భావమేమున్నది ఆయనకు? అభినయ విద్యా విశారద అయితే మటుకు, వెలయాలుతో సహవాస మేమిటి దాసుగారికి అదీ పట్టరాని అసహనానికి కారణమైంది పంతులుగారికి దాసుగారి ముందే, ఆయన్ను నెత్తిన పెట్టుకొనే పెద్దమనిషి ముందే పంతులుగారు తన అసహనాన్నీ, కోపాన్నీ, చీదరనూ వెళ్ళగ్రక్కారు అదీ విశేషం

పంతులుగారు నమ్మినదాన్ని వ్యక్తం చెయ్యడంతో అతనిర్మోకులని చెప్పటమే. కాని, దాసుగారిని కించపరచటమూ, పంతులుగారికి ఆధిక్యాన్ని ఆపాదించడమూ ప్రస్తుత విషయం కాదు వీరేశలింగం పంతులుగారు తాము నమ్మిన దానిని ఆచరించటంలోనూ, పలకటంలోనూ అంత నిర్మొహమాటంగా ఉండేవారన్నమాట అందువల్లనే అరవైనం దాటిన వయస్సున ఆనుష్ఠానిక బ్రహ్మసమాజ దీక్షను స్వీకరించారు అంటే యజ్ఞోపవీతాన్ని విసర్జించి కుల, మత, వర్ణ, వ్యవస్థలకు అతీతమైన జీవిత విధానాన్ని అవలంభించటమన్న మాట. ఆ మరణ పర్యంతమూ తాము నమ్మినదానిని ఆచరిస్తూ సత్యశోధనపట్ల అత్యంతాసక్తిని కనపరుస్తూనే వచ్చారు ఆయన జీవితమంతా విరామ మెరుగని, సంగ్రామ భూమి కాబట్టి వారు అప్పుడప్పుడు ప్రథమ కోపమూ, చలపాది తనమూ, అసహనమూ, కనపరుస్తూ వచ్చాడని ఆయన సమకాలికులు చెప్పినందువల్ల ఆయన తేజోమూర్తికి కళంకం రాబోదు. అరవై సంవత్సరాలకుపైగా తోడునీడలాగా వాక్కున కర్థంలా, కంటికి రెప్పలా, వున్న మహా ఇల్లాలు రాజ్యలక్ష్మమ్మగారు మరణించగానే, నిజంగా పంతులుగారు అసహాయ దశలో కొట్టుమిట్టాడుతుండగా, పుట్టినప్పటి మంచి దృఢగాత్రుడుకాక, శ్వాసకాసాది రోగ పీడితుడై వున్నా, పంతులుగారికి డెబ్బయ్యవ పడి ప్రవేశించిన తరువాత, వ్యభిచారాది దోషాలను కొందరు ప్రబుద్ధులు అంటగట్టడమూ, మరి కొందరు నమ్మి ప్రచారం చేయడమూ చాలా అసంగత




కందుకూరి వీరేశలింగం పంతులుగారు—వారి భార్య శ్రీమతి రాజ్యలక్ష్మి.







# వీరేశలింగం పంతులు

మైన విషయం. పంతులు గారి మాట కటువే కావచ్చు. ఆయన కార్యశూరుడు కనక, ఆయనకు విలువ పూ నిదానంకలేకపోవచ్చు. మహా ప్రవాహంలా, మహా ప్రభంజనంలా, తన జాతి జీవనాడిలో చేరిన విష క్రిములను రూపు మాపటానికి శస్త్రం చేపట్టిన అపర ధన్వంతరి కనక ఇతర అవయవాలకు పాకి, వీటిని కూడా పాడు చేయకుండా, దుష్టాంగంబు ఖండించి, శేషాంగ ప్రాతము రక్ష సేయటానికి పూనుకొన్న చికిత్సకుడు కనక. పూనా నగరంలో మహదేవ గోవిందరానడే ధర్మపత్ని మొదలైనవాళ్ళు నడుపుతున్న అగలిక స్త్రీ విద్యా శిక్షణ కేంద్రాన్ని దర్శించి, అక్కడి నిర్వహణ పద్ధతులను కొండా వెంకటప్పయ్య పంతులుగారు మెచ్చుకొంటే, కందుకూరి వీరేశలింగం పంతులుగారు పుట్టిన దేశం నుంచి వచ్చిన మీరు మమ్మలను మెచ్చుకోవటం ఎంత మాట అని వారు సిగ్గు పడ్డట్లు, కొండ వెంకటప్పయ్యగారు, ఆత్మకథలో వ్రాసుకొన్నారు.

ఆధునికాంధ్ర దేశం అఖండ గోదావరి అయితే, ఈ గోదావరి జన్మస్థలమైన నాసిక త్ర్యంబకం వీరేశలింగం పంతులే నన్నారు, దేవులపల్లి కృష్ణ శాస్త్రిగారు. నిజమే. ఆధునికాంధ్ర దేశపు రూపు రేఖలు దిద్దిన మహాపురుషుడు వీరేశలింగం పంతులు గారే. వంగదేశానికి రాజారామ మోహన రాయల వారు, ఈశ్వర చంద్ర విద్యాసాగరుడు కలిసి ఎంత సేవ చేశారో, వీరేశలింగం పంతులుగారు తెలుగు దేశానికి అంత సేవ చేశారు. అందుకే మహాదేవ గోవింద రానడే., చెన్నపట్టణంలో జరిగిన దేశీయ మహాసభలో, వీరేశలింగం పంతులుగారిని దక్షిణదేశ విద్యాసాగరుడని కీర్తించారు.

గడచిన శతాబ్దంలోనూ, ఈ శతాబ్దంలోనూ కూడా వీరేశలింగం పంతులుగారి వంటి ఆధునిక దృక్పథం కల మహానుభావుడు, ఇంకొకరు కన్పించరు. సంధి, విగ్రహాలను, చిన్నయ సూరిని మించాలని, ప్రౌఢశైలిలో రచించిన వీరేశలింగం పంతులే, ఎప్పటికప్పుడు, కాలాను గుణమైన, హేతువాద దృష్టిని అవలంబిస్తూ వచ్చారు. భాషా విషయం లోనూ, సాహిత్య విషయంలోనూ కూడా. గిడుగు రామమూర్తి పంతులు తలపెట్టిన వ్యవహారిక భాషా ఉద్యమంలోని యాథార్థ్యాన్ని గ్రహించిన తరువాత వ్యవహారిక భాషా వ్యాప్తికై పుట్టిన వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజానికి తొలి అధ్యక్షుడైనాడు వీరేశలింగం పంతులు. నవ్యాంధ్ర వ్యాకరణాన్ని రచించడానికి పూనుకొని నవకవిత్వానికి నిర్వచనంతో ప్రారంభించారు. అర్ధ శతాబ్దికాలం పాటు, తన రచనల ద్వారా జాతిలో నవ చైతన్యాన్ని జాగృతం చేశారు పంతులుగారు. సారస్వతాన్ని సంఘ సంస్కరణ సాధనంగా ఉపయోగించిన సాహిత్య వేత్తలలో, ప్రపంచ వ్యాప్తంగా చూసినా వీరేశలింగం పంతులిని మించిన వాళ్ళుండటం అరుదు. తన కాలాన్ని, ధనాన్ని, విద్యను, దేహాన్ని, సమస్తాన్ని తన దేశీయులకై త్యాగం చేసిన మహానుభావుడు వీరేశలింగం పంతులుగారని చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, పంతులుగారిని ప్రస్తుతించారు. అటువంటి మహాపురుషుడు కొన్ని వందల సంవత్సరాలకు కాని, ఒక దేశంలో, ఒక జాతిలో పుట్టడని, చిలకమర్తి, పంతులుగారి పట్ల భక్తి ప్రపత్తులు కనపరిచారు. ఆయా రంగాలో లబ్ధప్రతిష్ఠులైన తెలుగు వాళ్ళందరూ కూడా, అంతో ఇంతో పంతులు గారి ప్రభావానికి లోనైనారు. పంతులుగారి సమకాలంలోనూ, అనంతర కాలంలోనూ, తెలుగుదేశాన్ని ప్రభావితం చేసేవి తెలుగులో ఇరవైకన్నా మించి, స్వీయ చరిత్ర లనేవి లేవు., సరిగా ఇవాళ రూఢమైన ఆశాఖా లక్షణాలను బట్టి విచారిస్తే. ఇంచుమించుగా, స్వీయ చరిత్రలు రచించిన వాళ్ళందరూ కూడా పంతులుగారిని గూర్చి, తమ తమ అనుభవాలను వ్రాశారు.

సంఘాన్ని, సాహిత్యాన్ని ఆయనలాగా ప్రభావితం చేసినవాళ్ళు, సమకాలికులలో ఇంకెవ్వరూ లేకపోవటమే అందుకు కారణం కావచ్చు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి 'నా జీవిత యాత్ర' అన్న ఆత్మ కథలో పంతులుగారినిగూర్చి చాలా వ్రాశారు వీరేశలింగం పంతులు మానవుష్టం దావా అని ఒక ప్రకరణమే రచించారు. ఆ ప్రకరణంలో పంతులుగారి పట్ల తమకున్న భక్తి ప్రపత్తులను విశదీకరించారు. తను వ్యక్తిత్వాన్ని బాగా ప్రభావితం చేశారు, పంతులుగారని ప్రకాశంగారు వ్రాసుకొన్నారు. వివేకవర్ధనిలో, స్థానిక వృత్తాంతాల కత్తిరింపుల ప్రకాశంగారు లండన్‌లో చదువుకొనే రోజుల్లో వారికి వీరేశలింగం పంతులుగారు పంపే వారట. కె. యన్. కేసరిగారు 'నా చిన్ననాటి ముచ్చట్లు' అన్న తమ స్వీయచరిత్రంలో వీరేశలింగం పంతులుగారిని గూర్చి ఒక ప్రకరణమే వ్రాశారు. వల్లూరి సూర్యనారాయణరావుగారు, కొండ వెంకటప్పయ్యగారు, రాయసం వెంకటశివుడు గారు, దరిశి చెంచయ్యగారు మొదలైన వారి స్వీయ చరిత్ర లన్నిటా వీరేశలింగం పంతులుగారి ప్రసక్తి వున్నది. పంతులుగారి స్వీయ చరిత్రం, ఆధునికాంధ్ర దేశంలో వచ్చిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ, మత, నైతిక పరిణామాల సమగ్ర చిత్రణమే. పంతులుగారు శతాధిక గ్రంథకర్త. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసినవారు. తెలుగులో కళకళలాడుతున్న ఏ ఆధునిక సాహిత్య ప్రక్రియను తీసుకొన్నా, పంతులుగారి చేతిలో అవి తొలుతగా రూపురేఖలు దిద్దుకొన్నవే అన్న విషయం తెలుసుకొంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఆయన గారి కవుల చరిత్రం, రాజశేఖర చరిత్రం, శాకుంతలానువాదం, పత్రికా నిర్వహణం, అనంతరం కాలంలో ఎందరికో ఆయా శాఖల్లో మార్గదర్శకాలైనాయి.

స్త్రీ పునర్వివాహాలు చేయటానికి పంతులుగారేవిధంగా శ్రమించిందీ, ఎట్లా కృత కృత్యులైందీ, వారి స్వీయ చరిత్రంలో చదువుతూ వుంటే,, కల్పనా సాహిత్యంలో అతి సాహసోపేతమైన సన్నివేశాలెన్నో కళ్ళముందు నిలిచి, పంతులుగారి జీవితంలోని ఘట్టాలే చారిత్రక సాహస నవలల సన్నివేశాలను అధఃకరిస్తాయని తోస్తుంది. వెరుపన్నది ఎరగని ధీరుడు వీరేశలింగం పంతులు. ఆయన తెలుగు దేశానికి కీర్తిప్రతిష్ఠలు తేవటానికీ, తెలుగుదేశాన్ని ఉద్ధరించటానికి తనువెత్తిన కారణజన్ముడు.


అతడి చురుకుదనాన్ని అతిశయింపజేస్తున్నది
మిల్లర్
డైనమో లాంప్
అతడు ఎప్పటికన్నా కూడ ఎక్కువ చురుకుగా కనిపిస్తున్నాడు. అతడి నాగరికతను అతిశయింపజేస్తున్నది మిల్లర్ లాంప్ సొబగు. మిల్లర్ కొనటం తెలివైనపని. చిరకాలం పనిచేసేటట్లు సమర్థంగా నిర్మింపబడింది మిల్లర్ ఇది ఎక్కువ ప్రకాశవంతమైన, ఎక్కువ నిలకడైన వెలుగు నిస్తుంది. చురుకుగా ఉండండి నేడే ఒక మిల్లర్ లాంప్ కొనండి!
మిల్లర్ మాత్రమే
MILLER
18 నెలల హామీ కలిగియుంది
® మిల్లర్ అండ్ కం. లిమిటెడ్, ఇంగ్లండు వారి రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు.
ఇండియాలో తయారుచేయబడినది. తయారుచేసినవారు:
టిఐ మిల్లర్ లిమిటెడ్, మద్రాసు-1
ఒక టిఐ ఉత్పత్తి




# బాలుడు నవ్విన కథ * అనువాదం. తిరుమల రామచంద్ర

విక్రమసేనుడు బేతాళుడిని మళ్లీ భుజంమీద వేసుకొని బయలుదేరాడు. 'రాజా, ఈ వెలుగులేని దీర్ఘమైన దారి గడవడానికి ఒక కథ చెబుతాను విను.' అని బేతాళుడు కథ చెప్పడం ప్రారంభించాడు.

రాజా, పూర్వం చిత్రకూటపురం రాజధానిగా ఒక దేశాన్ని చంద్రావలోకుడనే రాజు పాలించేవాడు. అతనివద్ద రత్నాలు అపారంగా వుండేవి. అందువల్ల రత్నాకరుని సిరిని దొంగిలించాడనిపించాడు.

అతడొకసారి వేటకోసం అడవికి వెళ్లాడు. గాలివేగానికి అతని గుర్రం ఒక వనం చేరింది; ఆ వనంలో అందమైన చెట్లెన్నో వున్నాయి. పూలతీగలు పూచాయి. వాటి చుట్టూ తుమ్మెదలు మూగి ఉత్సవం జరుపుకొంటున్నట్టు ఉంది. పెద్దపెద్ద తాల హింతాల తమాల వృక్షాలతో వనం నల్లగా కనిపిస్తున్నది.

ఆ వనం మధ్యన ఒక తామరకొలను కనిపించింది. దాని నీరు అద్దంలాగ స్వచ్ఛంగా వుంది. ఆ సరస్సులో [illegible] వనితలు స్నానం చేస్తారు. వారు తమ కట్టుకు అందుకొన్న కుంకుమపూవు పూత ఆ నీటిలో కలిసి, నీరు కేసరి రంగు దవుతుంది. రాజు అక్కడ విశ్రమించి, లేతతామరతూళ్లు తిని ఆకలి తీర్చుకొన్నాడు.

రాజు అలా గట్టుమీద ఉండగా, ఒక సుందరి కనిపించింది. ఆమె త్రిలోకాల సారంలాగ కనిపించింది. నడక లేడినడక. కడగంటిచూపులు తుమ్మెదల వరుసలాగను, వప్పపూవులలాగను, పెదవులు చిగురుటాకులలాగను, పాలిండ్లు పూవుల గుత్తులలాగను వుండగా, ఆ వనం దేవతలాగ వుంది.

అలాటి సుందరిని చూడగానే, రాజు మనసు మన్మథశరాలతో వ్యాకులమయింది. అవి తలచుకొంటే, వేటలో రాజు బాణాల దెబ్బతిన్న ఆడలేళ్లు శాపం పెట్టాయా అనిపించింది. ఆ కన్య కణ్వముని కుమార్తె అని ఆమె చెలికత్తె ద్వారా తెలుసుకొన్నాడు చంద్రావలోకుడు. ఆమె [illegible] పేరు ఇందీవరప్రభ అని తెలుసుకొన్నాడు. తపోవనానికివెళ్లి, తనకు ఇచ్చి వివాహం చేయుమని కణ్వుని కోరాడు. అతడు సంతోషంతో ఇందీవరప్రభను అతనికిచ్చి పెళ్లి చేశాడు.

రాజు ఆచంద్రవదనను పిలుచుకొని, తన రాజధానికి బయలుదేరాడు. సాయంకాలమయింది. ఒక కొలనుగట్టు చేరాడు. భువనభూషణుడయిన తిగ్మకిరణుడు అస్తమించాడు. చీకట్లు భూమ్యాకాశ మధ్యప్రాంతాన్ని ఆవరించాయి. కొంతసేపటికి మథించిన మదనుని బంధువు, హరుని కిరీటమూ అయిన చంద్రుడు రాత్రి దేవిచేతి శంఖవలయం వంటివాడు ఉదయించాడు. చంద్రుని వెన్నెల స్త్రీలకు చెవిగేదగిరేకుగాను, శరీరమంతటా కర్పూరపు పూతగాను, కుచమండలంమీద ముత్యాలహారంగాను అయింది.

రాజు ఒక అశ్వత్థవృక్షంక్రింద ఏలకుల తీగెల పొదరింట్లో చిగురుటాకుల పాన్పు మీద ఇందీవరప్రభతోపాటు శయనించాడు. అతడు [illegible]

ఆమెకు సిగ్గుపోగొట్టి, సౌముఖ్యం కలిగించుకొని, ఆయుగ్మను అనుభవించాడు.

తెల్లవారింది. వికటాకారం, ఎగుడు దిగుడు కోరలు ఉన్న ముఖంతో ప్రత్యక్షమయ్యాడు, జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడు. రాజుతో ఇలా అన్నాడు.

'పాపిష్ఠుడా, నా ఉద్యానంలో దుర్వినీత అయిన ఈ కన్యతో సిగ్గులేకుండా పడుకున్నావా స్వంత ఉద్యానంలోలాగ? రాజా, నేను నోరుతెరచి, నా వికటమయిన దంతసంపుటంతో నిన్ను నమిలి మింగివేశానా, పుణ్యహీనుడయిన నీవు క్షణంలో నశించిపోతావు?'

చంద్రావలోకుడు అతని గర్జనలకు భయపడిపోయి, అతనినే రక్షించమని శరణుపొందాడు. బుద్ధిమంతులయిన వారు దేశకాలపరిస్థితులు చూచి కాని, ఏపనికి పూనుకొనరు.

రాజు వినయం చూపగానే బ్రహ్మరాక్షసుడు కూడా కొంచెం మెత్తబడ్డాడు. 'రాజా, నీవు ప్రాణాలు రక్షించుకోవాలంటే ఒక్కటే చెబుతాను, విను. నేటికి ఏడవ దినం నీవు ఒక బ్రాహ్మణ బాలకుని ఇక్కడ బలియివ్వాలి. ఆ బాలకునికి ఏడేండ్లు వయస్సు వుండాలి. అతని చేతులు, కాళ్లు తల్లిదండ్రులు గట్టిగా పట్టుకోవాలి నీవు అతని తల పట్టుకోవాలి. నాకు బలియివ్వాలి లేకపోతేనీకూ, నీ పోదరులకూ ముక్తిలేదు' అని హెచ్చరించాడు జ్వాలాముఖుడు రాజుకు చాల దుఃఖమయింది. దుఃఖంతోనే, భార్యతో పాటు వెళ్లిపోయాడు.

నగరంచేరిన తర్వాత బ్రహ్మరాక్షసునికి తను మాటయిచ్చిన దానిని మంత్రి మండలితో ఆలోచించాడు ముఖ్యమంత్రి ఒక ఉపాయం ఆలోచించాడు. రత్నాలు చెక్కిన ఒక బంగారు పురుషవిగ్రహం చేయించి, ఎవరయితే రాజునకోసం తనను సమర్పించుకొంటాడో వానికి ఈ అపర్వమయిన బంగారు విగ్రహం బహూకరిస్తామని వీధివీధినా స్వయంగా ప్రకటనచేశాడు.

ఒక బ్రాహ్మణబాలుడు ఈ ఘోషణ విన్నాడు; ఆ ఉత్తమాశయుడు దానికి అంగీకరించి తనతండ్రికి బంగరు విగ్రహం యిప్పించాడు. కాని, అతని తల్లి, తండ్రి అతనిచర్యకు చాల దుఃఖించారు. 'అమ్మా, తండ్రీ, సౌందర్యసహితుడయిన రాజా శ్రేయస్సుకోసం నను ఈభూరిమూల్యంతో రాక్షసునికి అర్పించుకొంటున్నారు. మీ దారిద్ర్య నాశంకోసం ఈ కుశలకర్మను ప్రారంభించాను. ప్రాణాలు గాలికి కదలాడే దీపశిఖలాగ చంచలమయినట్టివి, ఈదేహమేమో మేదస్సు మాంసరక్త బీభత్సమయింది. క్షణికమయింది. పరోపకారంతోనే ఈలాటి దేహానికి ఆకర్షణ.' ఇలా ఆ బాలుడు దేహాన్ని నిందిస్తూ నెమ్మదిగా తన తల్లిదండ్రులను రాజకార్య పరాయణులుగా చేశాడు.

తర్వాత ఆ మహామాత్యుడు రాజుకు వారివిషయాలు తెలిపి, రాజుతోపాటు వారినందరినీ అశ్వత్థవృక్షం వద్దకు పిలుచుకొని వెళ్లాడు.

రాజు అశ్వత్థవృక్ష మూలంలో పురోహితునితో బ్రహ్మరాక్షసునికోసం వెంటనే మండలం తీర్పించి, ఆ బ్రాహ్మణ బాలకుణ్ని బలి యివ్వడానికి పూనుకొన్నాడు. తల్లి ఆ బాలుని చేతులు పట్టుకొంది, తండ్రి కాళ్లు గట్టిగా పట్టుకొన్నాడు. ఆ సమయంలో బ్రహ్మరాక్షసుడు ఆ బాలకునికి ప్రత్యక్షమయ్యాడు. 'రాజుచేతి ఉన్నామ కరవాలానికి ఎర అవుతున్న నాకు సర్వదా పరోపకారం ప్రధాన లక్ష్యమయిన జన్మే కలుగనీ' అని ఆ బాలకుడు మనస్సులో ధ్యానించాడు. ఇలా ధ్యానిస్తూ ఒక్కనవ్వు నవ్వాడు.

ఆ నవ్వుకు రాజు మొదలయిన వారంతా ఆశ్చర్య పడ్డారు. అతనిని వధించే సాహసం మానుకొని, బ్రహ్మరాక్షసునితో పాటు అందరూ, చేతులు కట్టుకొని, అతనిఎదుట నిలబడి, అతనిని ప్రశంసిస్తూ, ఏమిటిది అని ప్రశ్నించారు.

బహువిధ మాయోపాయాలు ఎరిగిన బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా, బ్రాహ్మణ బాలకుని అకారణ స్మితానికి కారణమేమిటి?' అని ప్రశ్నించాడు.

రాజు ఇలా అన్నాడు:— 'ఎవరైనా, ఏదైనా ఆపద వస్తే, తల్లిని, తండ్రిని శరణు పొందుతారు వారిద్దరూ కాపాడకపోతే, రాజును శరణు పొందుతారు. రాజు కూడా రక్షించకపోతే, దైవాన్ని స్మరించి సంతృప్తి పొందుతాడు. వారంతా ఇప్పుడు తన వధకు పూనుకున్నారు. ఆ బాలుడు సత్వవిపులాశయుడు. వారందరినీ చూచాడు. ఈ శరీరం అతి దుఃఖసారం. నశించేది. దీనికోసం ఈ బుద్ధి కుకర్మ ప్రారంభించింది కదా, అనుకొని నవ్వుకొన్నాడు.'

బేతాలుడు ఈ సమాధానం విని, మళ్లీ శింశుపా వృక్షంమీదికి ఎగిరిపోయాడు.

(ఇంకా ఉంది)



అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌తో భారతదేశం రాయబారి శ్రీ లక్ష్మీకాంత్ ఝా, ఇది జూన్ 11 తేదీన తీసిన ఫొటో.

# ఒక వారం విపరీతం

### ఫాలాక్షుడు

## ప్రాణంతీసిన పోట్లాట

పలిపాళయంలో పళనియప్ప అనే 40 ఏళ్ళ ఆయన భార్యతో పోట్లాడి, ఆమెపోరుపడలేక, ఆత్మహత్యే శరణ్యమనుకుని, తొమ్మిదేళ్ళ సావిత్రి, ఏడేళ్ళ ఈశ్వరి అనే కూతుళ్ళకు 12 ఏళ్ళ మాదయ్య అనే కొడుక్కూ విషం కలిపిన కాఫీయిచ్చి వారు చనిపోయాక, అదే కాఫీ త్రాగి, తనూ చనిపోయాడట.

## దేవుడు చేసిన పెళ్లి

పెళ్ళిళ్ళు పైవాడిచేతిలో వుంటాయనే ముక్క పచ్చి అబద్ధం పొమ్మని కొట్టిపారెయ్యడానికి వీల్లేదని తిరుకోవెలూర్‌లో వో సంఘటన తెలియజేసింది. సౌత్ ఆర్కాటులోని తిరుకోవెలూరు గుడిలో వూకుమ్మడిన బోలెడు పెళ్ళిళ్ళు జరుగుతున్నాయట. వో బ్రాహ్మడు ఒక పెళ్ళికూతురిచేత పూజ చేయించి పక్కనే పెళ్ళి యూనిఫారంలో



వున్న వో పెళ్ళికొడుకును పిలిచి, తాళి చేతికిచ్చి కట్టమంటే ఆ వుత్తముడు పుట్టునకట్టేశాడట. తీరా చూస్తే అతను ఆమెకు నిర్ణయింపబడిన పెళ్ళికొడుకు కాదట. ఇది తొందరపాటులో జరిగిందట. వెంటనే పెద్దలంతా సమావేశమై పంచాయితీ పెట్టి 'భగవత్సానిధ్యంలో జరిగిన యీ పెళ్ళి భగవదనుజ్ఞ' అని తేల్చి ఆ పెళ్ళిని ఖాయపరుస్తూ, జట్టు లేని విడి పెళ్ళికూతుర్నీ, పెళ్ళి కొడుకునూ జతకలిపారట— దైవేచ్ఛంటే యిదే! ఇచ్ఛకు— దైవేచ్ఛకు పొత్తు కుదరదు.

*　　*　　*

వటుగసాత్తు [తమిళనాడు] అనే ఊళ్ళో 21 ఏళ్ళ వసంత అనే ఆమెకూ, ఆమె భర్త షణ్ముగానికి మాటా మాటావచ్చి, మాట్లాడటం మానేశారట. ఈ స్థితి భరించలేని వసంత తన మూడేళ్ళ కొడుకుతో సహా మంటలో దూకి ఆత్మహత్య చేసుకుందట.

## చేను మేసిన కంచె

హాసన్‌కువెళ్లే వో ప్రయాణికుడు బెంగళూరు మెజెస్టిక్ సర్కిల్ వద్ద బస్సుకోసం నిలబడ్డాడట. ఆ పెద్దమనిషివద్దకు సిద్దోజీరావు అనే పోలీసు కానిస్టేబుల్ వెళ్ళి, పక్కననిలబడి అర్ధాంతరంగా అతని చేతిలో సంచి వూడలాక్కుని పారిపోయాడట. ఆ సంచిలో పదమూడు వేల రూపాయల ఖరీదు చేసే నగానట్రా వున్నాయట. సదరు కోర్టు యీ సిద్దోజీరావు అనే పోలీస్ కానిస్టేబుల్‌కి ఆరు నెలల శిక్ష వేసింది— కంచే చేను మేసిన కథలు కొత్త కాదు.

## వాగ్యుద్ధం తీవ్రత

సెల్‌పట్టు గ్రామంలో వడివేలు అనే అతనికి, పళనిస్వామికి వాగ్యుద్ధం ఏర్పడి, అది తీవ్ర రూపం దాల్చిందట. దాంతో పళనిసామి కత్తితీసి, వడివేలు గుండెలో రెండు పోట్లు పొడిచి, వారించడానికి అడ్డొచ్చిన అప్పు అనే అతని కడుపులో పొడిచాడట. వడివేలు అక్కడే గిలగిల తన్నుకుని చనిపోయాడట. వడదీయబోయిన అప్పుస్థితి చెప్పవీల్లేదట— స్వతంత్ర భారతదేశంలో ఒకరు చేసే పనిని మరొకరు అడ్డే హక్కులేదు!

## సైన్సు కందని సైన్సు

సైన్సు అందుకోలేని విషయాలు ఏనాడూ భూమ్మీద జరుగుతూనే వున్నాయి. లాండేక్ అనే వూళ్ళో శరత్‌రాయ్ అనే 45 ఏళ్ళ ఆయన తనకు రెండురోజుల్లో మరణం ఆసన్నమవుతున్నదని చెప్పారట. చెప్పిన ప్రకారమే తొమ్మిదో తేదీన ప్రాణాలు వదిలారట. యోగాసనాలను వేసే యీయన చనిపోయేటపుడు పద్మాసనంలో కూర్చుని వున్నారట. ఆయన తలమీద వో చిల్లుపడి, ఆ చిల్లుగుండా ఆయన ప్రాణంపోయిందట. ఈయన దేహాన్ని చూడ్డానికి జనం తండోపతండాలుగా వెళ్ళున్నారట.

## మోజుతగ్గిన ప్రేమ

ఢిల్లీ కృష్ణపురంలో పోయిన మార్చి తొమ్మిదో తేదీన వివాహం చేసుకున్న చేత్‌రామ్ అనే అతనికి తన భార్యమీద మోజుతగ్గి, టీలో విషం కలిపి యిచ్చాడట. అది త్రాగిన ఆమె వ్సుహాతవ్నీ, అను క్షణంలో చనిపోయిందట.

## పీటలమీద వైధవ్యం

యోగాకి చెందిన బోగావనే అనేవూళ్ళో పెళ్ళయి ఇంకా పసుపు బట్టలైనా విడవకుండానే ఒకామెకు వైధవ్యం ప్రాప్తించిందట. ఆడ పెళ్ళివారింటికి మగపెళ్ళివారు రాగానేవచ్చారుట. అప్పుడు ప్రీతమ్ సింగ్ అనే ఆయన రివాల్వరు తీసి రివ్వున గాలిలోకి ప్రేల్చాడట. పెళ్ళికొడుకు కుల్‌జిత్‌సింగ్ [ఆర్మీ కెప్టెనట] గమ్మున ప్రీతమ్‌సింగ్ మీదపడి ఆ రివాల్వరు లాక్కోబోవడంలో చేయి ట్రిగర్‌మీద పడి అది ప్రేలిందట. దాంతో కుల్‌జిత్‌సింగ్ కుప్పగా కూలి, అక్కడే చనిపోయాడట. ఇంతకూ ప్రీతమ్ సింగ్ ఎందుకు రివాల్వరు ప్రేల్చినదీ తెలలేదు.

## దిగంబర విద్యార్థులు

ఇంగ్లండుకు చెందిన వేల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు [ఆడామగా కూడా] 'అబ్బబ్బ. . . ఏం వుక్క బాబూ'' అవటాని వున్న బట్టలు విప్పేసి తల పారేసి ఝామ్మని దిగంబరులై తిరగ నారంభించారట. ఈ దిగంబర విద్యార్థులు సుమారుముప్పయిమంది అలా విశ్వవిద్యాలయంలో తిరగడమేగాక, స్టోర్సుకు కూడా వెళ్ళారట. ఈలోగా పోలీసులు వారికోసం రివ్వున వచ్చారట. ఈ విద్వారం చూసిన ఆ స్టోర్స్ అసిస్టెంటు 'ఇది ఒకానొక రోజుల్లో పకడ్బందీ అయిన యూనివర్సిటీయే, కానీ యిప్పుడు . . . హు. . . . ఏం చేస్తాం. . . . రోజులు మారుతున్నాయి'' అని నిట్టూర్చిందట. దటీజ్ బ్రిటన్!

## కైంకర్యం, కింకర్తవ్యం?

మాత్తూరుకు చెందిన సుగుణన్ అనే అతను తను పని చేస్తున్న ప్రభుత్వ ఆఫీసులోంచి 15వేలు కైంకర్యం చేసి, అది ప్రచారానికి, ప్రశ్నకూ వచ్చే సమయానికి హోమలూరు అనేవూరు వెళ్ళి, అక్కడ విషం త్రాగి మరణించాడట! హౌ టూ రికవర్ ది మనీ!




## ఆరుశవాల కథ

తిరుత్తణి కోవెల కోనేరులో ఆరు శవాలు తేలుతున్నాయట. ఈ ఆరు శవాలూ తాడుతో ఒకటిగా కట్టబడున్నాయట. పోలీసుల దర్యాప్తు ద్వారా ఆయన పేరు కోదండరామన్ అనీ, మద్రాసునుంచి వచ్చారనీ తెలిందట. ఆ మీదట ఇది ఆత్మహత్య అని పోలీసు నిర్ణయించిందట— హవ్‌దట్! కట్టగా కట్టుకొని కోనేరులో ఎలా దూకగలిగారు! సమ్‌థింగ్ నిట్!

## కరెంటుతీగ సరదా

కళ్యాన్ అనే వూళ్లో కోపం వచ్చిన ఓ కరెంటు తీగ వుబలాటంతో భూమిమీద కొచ్చి వాలిందట. ఆ దారిన వస్తున్న ఒకామె పొరపాటున దానిమీద చెయ్యివేసి, కెవ్వున కేకవేసి అక్కడే చనిపోయిందట.




ఆమెను వెతుకుతూ ఆమె భర్త అక్కడికి వచ్చి, ఆమె మీద చెయ్యివేసి, ఎగిరి అవతలపడి, స్పృహ కోల్పోయాడట. ఆ తరువాత క్రితం రోజే పెళ్ళి చేసుకున్న ఆమె అన్నగారు వారిని వెతుకుతూ వచ్చి చెల్లెలి స్థితిని చూసి, ఒకకర్రతో ఆ వైరులాగబోయేసరికది ఎగిరి అతని భుజంమీద పడిందట. దాంతో అతనూ పొలికేక వేసి, అక్కడే పడి, చనిపోయాడట.—షరా: కరెంటు తీగల కోపము ప్రాణములు తీయును. ఇదియే విద్యుత్ నీతి యనబడును.

## డాక్టర్ అంతర్ధానం

ఢిల్లీలో డాక్టర్ గియాన్‌చంద్ గ్రోవర్ అనే ఆయన ఇద్దరు విధవలను వివాహం చేసుకున్నాడట. అందులో ఒకామె చనిపోయిన తన అన్నగారి భార్యట. ఈ ఆయనకూ ఒకాసుపత్రిలోని నర్సుకూ సంబంధ వుందట. 'ఈ విషయం పసిగట్టి మీ భార్య కృష్ణకుమారి వాళ్ళ నాన్నకు రాసిందో వుత్తరం" అని ఆ నర్సు చెప్పేసరికి డాక్టరుగారు తన భార్య కృష్ణకుమారిని కోపంతో చావబాదారట. ఆసుపత్రిలో చేర్చాక ఆమె చనిపోయిందట. డాక్టరుగారంతర్ధానమైపోయారట.

## స్టెరిలైజ్‌డ్ పిల్లలు

స్టెరిలైజా [కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకుని గొడ్రాలైన] చేయించుకున్న స్త్రీ తిరిగి మాతృత్వాన్ని సంపాదించే అవకాశం విజ్ఞానశాస్త్రం ఇవ్వగలదని గైనకాలజీ [పలకడంరైటేనా] డాక్టర్ పీటర్‌రోడ్‌విక్ అన్నారట. 'ఆ' ఆపరేషను చేయించుకున్న స్త్రీకి మరొక స్త్రీ గనుక వోవరీసెల్స్ దానం చేస్తే సరిపోతుందట. ఎటొచ్చీ దానం చేసే స్త్రీ, దానం పుచ్చుకునే ఆమె ఏకజాతి రక్తానికి చెంది వుండాలట. వీరిద్దరూ తల్లీ కూతుళ్ళు, లేక అక్కాచెల్లెళ్లు అయ్యుంటే ప్రశస్తమని ఆయనన్నారట.

## పొడుగువాళ్ల గోడు

బెర్లిన్‌లో పొడుగుపాటి వారు తమ కష్టసుఖాలను చర్చించుకునేందుకు సమావేశమైయ్యారట. ఈ సమావేశానికి డెన్మార్క్, స్వీడన్, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాల నుంచి పొడుగు పాటివారంతా వచ్చారట. ప్రసిడెంటు ఏడడుగుల ఎనిమిదంగుళాల ఎత్తట. తమకు గమ్మున బజారులో చెప్పులు, బట్టలూ దొరకడం లేదని, గుడ్డ చాలా పడ్తోందని, కుట్టుకూలీ విపరీతంగా అడుగుతున్నారని, హోటళ్లలో మంచాలు, [ఒక్కోచోట గదుల పొడుగూ] చాలటం లేదని గోల పెట్టారట— యదార్థంఖలు!

## దురాశ దుఃఖానికి...

పోర్ట్స్‌స్మౌత్‌లో ఎర్నెస్ట్‌ఫోర్డ్ అనే 90 ఏళ్ళ రిటైర్డు పోలీసాయనకు మూడేళ్ళక్రితం తన పెరట్లో బంగారపు నిధి వున్నట్టు కల వచ్చిందట. ఆ రోజునుంచి పెరడంతా త్రవ్వి పారేశాడట. మొన్న 18 తేదీకి ఆ గొయ్యి నూరు అడుగులలోతు అయ్యిందట. అయితే 19వ తేదీ ఆయనా గోతిలో చచ్చిపడున్నాడట. కారణం తెలీదు.

డాక్టర్ కబుర్లు

## వయస్సు మళ్లిన ముదుసల్లారా—జాగ్రత్త!

"అలవాటు మానండి— లేదా ఎముకలు విరగగలవు. జాగ్రత్త!"

వయస్సు మళ్లినవారు ఈ హెచ్చరికని గుర్తుంచుకుంటే మంచిది.

ఈ హెచ్చరికని గుర్తుంచుకునే సందర్భాలు ఎటువంటివి? హడావుడిగా వరిగెత్తుకుంటూ వెళ్లే సందర్భాలు! టెలిఫోన్ కోసం, ఇంకేదయినా అవసరం వచ్చినప్పుడు...

చిన్నవయస్సులో హడావుడి ఫరవాలేదు. అప్పుడు కండలు, బొమికలు గట్టిగా ఉంటాయి వయస్సు మళ్లిన కొద్దీ కండలు బలహీనం అవుతాయి, బొమికలు పెళుసు అవుతాయి. కిందపడి దెబ్బతిగిలితే నయంకావటం కష్టం!

బాగా వయస్సు మళ్లినవారు నడిచేముందు జాగ్రత్తగా



నడవటం మంచిది. కాలికి ఏదయినా తగిలి పడే ప్రమాదం ఉంటే గమనించాలి.

(కాపీరయిటు)



# పరాజితులు

కె.వి.కృష్ణకుమారి

'అసలు ప్రేమంటే మీ ఉద్దేశ్యం రాజా. ప్రేమనే మాటపట్ల ఎంతో కళ్లల్లో తమాషగా వెలిగి కనురెప్పల
ఏమిటి?' తేలిక తనం, ఆ భావన మీదే ఒక విధ మాటున అంతర్హితమై హృదయంలో
పేకముక్కల్ని చెకచెకా పంచుతూ మైన తిరస్కారభావం. అన్నిటినీ ఇంకిపోయాయి.
మాటిగా మూర్తి కళ్ళల్లోకి చూశాడు మించిన ఏదో విగూఢ నిర్లిప్తత, రాజా 'లవ్వీ వెల్డ్ అంటారు అమత

వజ్ఞాలు...' పేడాలమీదకు వేళ్ళను బలవంతంగా రప్పించుకుంటూ పేకముక్కలు అందుకున్నాడు రవి.

'నో నో, ప్రేమే దైవమంటారు భగ్న ప్రేమికులు...' పేక ముక్కలను వరుస క్రమంలో పేరుస్తూ నిండుగా నవ్వాడు మూర్తి.

'ఎవరండీ ఆ భగ్నప్రేమికులు యూస్‌లెస్‌ఫెలోస్. తిని కూర్చోలేక తిన్నదరక్క వయసు తెచ్చే ఆలోచనలను అరికట్టుకోలేక, కంటికి నచ్చిన వ్యక్తి కనబడగానే, ఇంక వాళ్లే లోకంగా వాళ్లతోడిదే జీవితంగా, తెలిసిపోని గాలిమేడలు కట్టుకుని, స్వప్నలోకాల్లో విహరిస్తూ, తీరా అనుకున్నది కాకపోతే, అథఃపాతాళానికి కృంగిపోటం, జీవితంలో ఏదో పోగొట్టుకున్నట్టు పోజులు కొట్టటం అందరి సానుభూతికోసం దేబరించటం, అడ్డమైన అలవాట్లకూ లొంగిపోటం.

ప్రేమే దైవమని ప్రచారం చేస్తూ—
ఆత్మను వంచించుకుంటూ—
చివరకు దిక్కులేని చావు చావటం—'

ప్రేమించటమే మహా పాపమన్నట్టు, వింతో నిర్లక్ష్యంగా మాట్లాడుతున్న రాజాని క్షణకాలం రెప్ప వాల్చకుండా చూసిన రవి, మౌనంగా తల దించుకున్నాడు. తిరిగి ఆటలోకి తల దూర్చటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాడు.

అటు తిరిగీ ఇటు తిరిగీ టాపిక్ మళ్లా మొదటికే వచ్చింది. 'మిష్టర్ రాజా జీవితాన్ని మీరంత తేలిగ్గా తీసుకుంటారనే విషయాన్ని మీ మాటలే చెబుతున్నాయి. ప్రేమ మీద మీకు నమ్మకం గౌరవం లేకపోయె — అంటున్నారాన ప్రేమనూ ప్రేమికుల్నీ ద్వేషించాలని ఎక్కడా వ్రాసిలేదు కదండీ—జీవితం జీవించటానికే అన్న మీ అభియాన్ని నేను సమర్థిస్తాను కానీ—కేవలం జీవించటానికే జీవించే జీవితం సారంలేని చెరకు పిప్పిలాంటిది. కనీసం ఒక్కసారైనా ప్రేమనూ, ఆ అనుభూతులనూ జీవితంలో రుచి చూడాలంటాను నేను. అప్పుడు కానీ లైఫ్‌లో పరిపక్వతనేదే వుండదు.

మీ దృష్టిలో ప్రేమకు అర్థం లేకపోవచ్చు. కానీ నా దృష్టిలో ప్రేమకు నిర్వచనం లేదు. సరిహద్దూ లేదు—అఫ్‌కోర్స్, మీ వ్యక్తిగత విషయాలు మీవనుకోండి...!'

తేలిగ్గా నవ్వుతూ ప్రక్కనే వున్న జానకిని కొంటెగా చూస్తున్న మూర్తిని చూసి పెద్దగా నవ్వేశాడు రాజా.

మౌనంగా వీళ్ల మాటలు వింటున్న జానకి, భర్త మెరిసే చూపుకు సమాధానంగా చిరునవ్వు నవ్వబోయి ఆగిపోయింది.

'ఎస్. ఎస్. పక్షపాత బుద్ధితోనైనా రచయిత హృదయముంటూ మీకుంది కనుక సరిగ్గానే శెలవిచ్చారు. నిజమే ప్రేమకు నిర్వచనం లేదు' వుండకూడదు. సరిహద్దూ లేదు, అనలుండదు కూడా. ఏరా రవీ!'

పేకముక్కల్ని చొత్తిగా పెట్టి మౌనంగా కూర్చున్న రవి కళ్లు అర్థంకాని ఆవేదనతో చెలించాయి.

'మాట్లాడవేరా భగ్న ప్రేమికుడిలా, ఏమిటా ఆ పోజు నువ్వూను. సారీ...' మరింత పెద్దగా నవ్వుతూ రవిని మోచేత్తో పొడిచి తమాషాగా బుజాలెగరేశాడు రాజా.

'సరదాగా పేకాట మొదలుపెట్టి మళ్లా ఈ టాపిక్కెందుకురా...!' భారంగా ధ్వనించింది రవి కంఠం.

'ఏమండీ రాజా మీరింత యాక్టివ్‌గా వుంటారే. మరీ మీ ఫ్రెండెందుకంత దిగులుగా, ఏదో పోగొట్టుకున్నట్టుంటారు? కొంపదీసి ఆయనో భగ్న ప్రేమికుడు కాదు కదా!' చిరునవ్వుతో కుతూహలంగా అంటున్న మూర్తిని చూసి, పెద్దగా, మరింత పెద్దగా నవ్వబోయిన రాజాను, విపరీతమైన దగ్గుతెర కమ్మి ఉక్కిరి బిక్కిరి చేసింది. తెల్లగా పాలిపోయిన మొహాన్ని నీలినీడలు కమ్ముకున్నాయి. బాధను తట్టుకోలేక లేచి నిలబడ్డ రాజాని, ఆత్రుతతో గట్టిగా పట్టుకున్నాడు రవి.

'...మంచినీళ్లు కావాలేమో...ఇందాక స్టేషన్‌లో పట్టినట్టున్నారు కదూ...!' అర్థంకాని బాధతో భర్త నుద్దేశిస్తూ లేవబోయిన జానకి అప్పటికే మరచెంబును రాజాకందివ్వబోతున్న మూర్తిని చూసి నిస్సహాయంగా కూర్చుండి పోయింది.

'నో నో...వై...అన్నెనసరీ...' పట్టి పట్టి పలుకుతూ [illegible] అతనింకా పట్టుకున్న రవిని మృదువుగా వారించి మూర్తి చేతిలోని చెంబును అంతకన్నా మృదువుగా నిరాకరించి గబ గబా బాత్‌రూమ్‌లోకి వెళ్లి తలుపులు మూసుకున్నాడు.

కాళ్లు జాపుకుని ముసుగులు తన్ని మరీ పడుకున్న ఇద్దరు ముగ్గురు హైక్లాస్ ప్రయాణీకులు, రాజా చేస్తున్న హడావుడికి, నిద్రా భంగమైందన్న కోపంతో ముసుగులోంచి గుర్రుగా చూసి సభ్యత తెలిసిన వాళ్లవటంవల్ల తిరిగి ముసుగు దన్ని మౌనంగా ముడుచుకు పడుకున్నారు. అప్పటికే నిద్రలోమునిగి గుర్రు పెడుతున్న ప్రయాణీకులు పిడుగుపడ్డా చెలించనంతటి మైకంలో మునిగివున్నారు. నిద్ర పట్టక మిగిలివున్న ఆశావాదులు మటుకు వీళ్ల వాదోపవాదాలను కుతూహలంగా వింటూ కూర్చున్నారు.

కారుచీకటిని చీల్చుకుని, అన్ని అనుభూతులనూ, వివిధ మనోభావాలనూ, మనస్తత్వాలనూ, కడుపులో నింపుకుని నిండు చూలాలిలా, భారంగా ముందుకు సాగిపోతోంది రైలు.

రైలు పెట్టెలాంటిది మన జీవితం.

రైలు ప్రయాణం లాంటిది మన జీవిత గమనం.

జీవితంలో ఎందర్నో కలుసుకుంటాము. ఎందరితోనో బంధాలు పెంచుకుంటాము. అనుబంధాలను పెంపు జేసుకుంటాము. ఎన్నో విధాలుగా మమతలకూ, మమకారాలకూ నారుపోసి, నీరుపోసి, అనురాగామృతంతో ప్రాణప్రదంగా పెంచి పెద్ద చేసి హృదయంలోనే భద్రపరచుకుంటాము. విడని వుండలేనంతగా గాఢా బంధాలతో, మనుష్యులతో, మమతలతో పవిత్రబంధం ఏర్పరచుకుని.

అవే శాశ్వతం అనుకుంటాము.

అనుకోవాలి—

ప్రేమ పేరిట అనురాగం పేరిట మానవులు పెంచుకొన్న మమతలను క్రూరవిధి అతిక్రూరంగా పరిహసించినప్పుడు, పరిస్థితులు విధించే వియోగానికి కృంగని, విఘాతానికి తట్టుకొని, ఏటికెదురీదే మనస్తత్వం, కాలక్రమేణ పొందగలిగిన మానవుడు ఎంత అదృష్టవంతుడు?

రైలు సాగుతున్నంతసేపూ, సహృదయులైన ప్రయాణికులమధ్య కల్పించుకునే ఆత్మీయత, ఆప్యాయత, అనురాగం, అనుబంధం, అమితంగా పెరుగుతూనే వుంటాయి. ఏదో తెలియని అవ్యాజ భావనేదో, స్వతంత్రించి ఉదయిస్తుంది.

కానీ—ఆ అర్థంకాని అపారానురాగం రైలు గమ్యస్థానంలో ఆగటంతో, శలవు తీసుకుని, కాలక్రమేణ నమసిపోతుంది. సాధారణంగా ఎప్పుడో గాని, ఏ కొద్దిమందికోగాని, మధురస్మృతిగా మనసులో మెదలదా అనుబంధం. మెదిలినా వెచ్చని హాయినీ వేడి నిట్టూర్పునూ మనసులో నింపి, మరుక్షణంలో తప్పుకుంటుంది.

ఈ సత్యాన్నే జీవితంలోనూ అన్వయించుకుని, ఎటువంటి మనఃక్లేశాన్నయినా ఎటువంటి వియోగ బాధనైనా మరచి, ధైర్యంగా తల ఎత్తి గుండె ధైర్యంతో ముందుకు సాగడం, ఆత్మస్థైర్యం, మనో నిగ్రహం ఎందరికుంటుంది—

మెల్లగా తల ఎత్తి జానకిని సూటిగా చూశాడు రవి.

అర్థం చేసుకోలేని భావాలతో వివరీతంగా చలించింది జానకి మనసు. సన్నని నీటిపొరలు ఆమె కళ్లను కమ్ముకున్నాయి.

విసురుగా వీస్తున్న గాలి జానకికి హేమవంతంగా తగులుతోంది. లేగిన జుట్టు

# పరాజితులు

ముదురును అల్లరి పెడుతున్నా భయంకరంగా అరుస్తూ ముందుకు పరుగులు పెడుతున్న రైలు గమనాన్ని గుర్తించనంతటి తూగివిలా నిశ్చలంగా కూర్చున్న జానకి మొహాన్ని విమ్మచీకటి కమ్ముకుంటూ, చిరుడీపాలు వెలుగునిస్తూ, రైలు ఉరకలు పెడుతూ ముందుకు సాగిపోతోంది.

ఒకరు గంభీరంగా, మరొకరు మౌనంగా వుండిపోవడంతో, ఏం చెయ్యాలో తోచని మూర్తి పేకను ఒకటిగా చేర్చి కత్తెరవేస్తూ కూర్చున్నాడు.

బాత్‌రూమ్ తలుపులు తెరుచుకొని, కందిన మొహాన్ని కర్చీఫ్‌తో తుడుచుకుంటూ వచ్చిన రాజా మౌనంగా కూర్చుండిపోయిన ముగ్గురినీ చూసి పరిహాసంగా నవ్వాడు.

'అదేమిటి? కాలం స్తంభించిపోయినట్టు కూర్చున్నారు...భలేవారేనే మీరు...!' కులాసాగా నవ్వుతూ, సిగరెట్‌ను తీసి వెలిగిస్తూ, రవి కొకటి అందించి, మూర్తికికూడ ఇవ్వబోయి చేయి వెనుకకు తీసుకున్నాడు.

'ఓ. ఐయామ్ సారి. జానకీదేవిగారు మిమ్మల్ని సిగరెట్ జోలికి పోవద్దని శాసించారన్నారు కదూ. అదృష్టవంతులు. పతి ఆరోగ్యమే మహాభాగ్యంగా తలచగల భార్యలు చాల అరుదుగా వుంటారు... బిమీన్—వుంటారనుకుంటాను. రియల్లీ ఐయామ్ అప్రీషియేటింగ్ హర్ లవ్వెండ్ అఫెక్షన్ టువార్డ్స్ యూ...!'

బలంగా సిగరెట్ దమ్ము లాగుతూ, దట్టమైన పొగను గాలిలోకి వదిలి తదేకంగా చూస్తూ కూర్చుండిపోయాడు రాజా.

కిటికీ బయటకు తలపెట్టి శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది జానకి. ఎటో చూస్తున్న రవికళ్లలో అర్థం లేని ఆవేదనలు సుళ్లు తిరుగుతున్నాయి.

'మీరు బ్రహ్మచారులు కనుక అలా మాట్లాడుతున్నారు. అందుకనే మీకు జీవితంలో ఇంకా అనుభవం లేదంటాను. మన సాంప్రదాయం ప్రకారం, అగ్నిసాక్షిగా, మూడు ముళ్లూ వేసిన మరుక్షణంలోనే, భార్యా భర్తలమధ్య ఎన్నో జన్మల అనుబంధం స్థిరపడి పోతుంది. ఒకరికోసం వొకరు ఎంతటి త్యాగాలను చెయ్యటానికైనా వెనుకాడనంతటి మహత్తు వుంటుందా దాంపత్య బంధంలో. మీకూ పెళ్లి చేసుకుంటే తెలుస్తుంది...!'

సన్నగా నవ్వుతూ వోరగా జానకిని చూశాడు మూర్తి.

కళ్లు మూసుకుని మగతనిద్రలో వున్న ట్లునిపించింది జానకి.

'ష్యూర్...తప్పక పెళ్లిచేసుకుంటాను. మీ జంటను చూస్తుంటే, నాకూ పెళ్లి చేసుకోవాలనే కోరిక కలుగుతోంది...!' దట్టమైన సిగరెట్‌పొగ రాజా మొహాన్ని కప్పివేసింది.


'థాంక్యూ...! మీ పెళ్లికి మమ్మల్ని పిలవటం మర్చిపోకండి. ఎక్కడున్నా సరే మీ ముఖ్య అతిథులుగా ముందుగానే వచ్చి కూర్చుంటాము.'

'ష్యూర్...ష్యూర్...!'

కులాసాగా నవ్వుతున్న మూర్తిని చూస్తూ ఏదో అనబోయిన రాజా గొంతులో పొగ అడ్డుగా నిలిచింది.

అప్పుడప్పుడు దగ్గు వస్తుందంటూ, మళ్లీ...అదే అంత ఫ్రీక్వెంట్‌గా సిగరెట్ తాగక పోతేనేం ... అఫ్‌కోర్స్...నా కడిగేటంతటి మనువు లేకపోయినా యూజ కో హాబిటర్...!

మూర్తి కూతలకు అడ్డు తగులుతూ మిగల తెచ్చాడు రాజా



'చనువుండటం వుండకపోవటం అనేది వ్యక్తుల అనుబంధం మీద ఆధారపడి వుంటుంది మూర్తిగారూ. ఆ ఆత్మీయత అనేదేదో క్షణాలమీదే రావచ్చు... క్షణ క్షణానికీ పెరగనూ వచ్చు...సో దేరీజ్ నో లిమిట్ ఫర్ దట్...!' ఆఖరి దమ్ము నురింత గట్టిగా లాగి, సిగరెట్ పీస్‌ను క్రింద పడేసి బలంగా బూట్ కాలి క్రింద నలిపి వేశాడు.

వరాసంగా ఇటే చూస్తున్న జానకి తల వాల్చుకుంది

అప్పుడే జానకిని చూసిన రవి శూన్యంలోకి దృష్టి మరల్చుకున్నాడు.

'చూశారా. మీరే వప్పేసుకున్నారు దానికి. మీరన్న ఆ ఎఫెక్షన్...ఇద్దరు మగవాళ్ల మధ్యనైతే అనుబంధంగా మారుతుంది. అదే ఆపోజిట్ సెక్స్... ఐతే...లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటారు చూశారూ...!'

'చూడలేదు విన్నాను. ఐనా ఆ మాటల మీద నా కసలు కాన్ఫిడెన్స్‌కూడ లేదు. వకౌనంగా కూర్చున్న రవి భుజాలను పట్టి కుదుపుతూ, చిరునవ్వుతో అన్నాడు రాజా.

'మైగాడ్. ఐతే అసలు సృష్టిలో ప్రేమనేదే లేదంటారా? దానికసలు అర్థమే లేదా మీ దృష్టిలో...'

విస్మయంతో ముందుకు వంగాడు మూర్తి.

'లేదనుకుంటాను. మీరనే ప్రేమకు నా డిక్షనరీలో అర్థం సెక్స్. మొదటి చూపులో మెరిసి కలిసిపోయేది మీరనుకునే ప్రేమ ఎంతమాత్రం కాదు. అదొక కోరిక. మనసును దహించి పిచ్చివాణ్ణి చేయగల ఒక మహాశక్తి. ఎంతటి వాడినైనా దహించివేయగల అగ్నిశిఖ. కళ్లు కలవగా మనసును స్పందింపజేసేది ప్రేమ కాదండీ. మనం కల్పించుకునే తీయని కోరిక. దానినే సంస్కారయుతంగా ప్రేమ అంటారు కవులు. నీలాంటి సామాన్యులు అయితే, సెక్స్ ... అని నిర్వచనం ఇస్తారు...

తన వంక అదోలా చూస్తున్న రవి భుజం తడుతూ, మూర్తిని చూసి మందహాసం చేశాడు రాజా.

పెరుగుతున్న చీకటిలో కిటికీకి తల వాల్చుకుని కళ్లు మూసుకుంది జానకి.

'భలే వారండీ మీరు. పవిత్రమైన ప్రేమా, తుచ్ఛమైన శరీర వాంఛలూ, ఒకటే నంటారే మీరు! అబ్బే...బొత్తిగా అనుభవం లేకుండా మాట్లాడుతున్నారు...!'

మూర్తి మాటలకు నవ్వుకుంటూ మరొక సిగరెట్ వెలిగించాడు రాజా.

'చూడండి .రాజా టాపిక్ వచ్చింది కనుక అడుగుతున్నాను. మీ రన్నట్టు మనుష్యుల్లో ప్రేమ అనే పదార్థమే లేకపోతే, మన చరిత్రల్నీ, చరిత్రకారుల్నీ, వారు మన కందించిన ప్రేమగాథలనీ, ప్రేమ మూర్తులనీ, వారు చేసిన త్యాగాలని, గుర్తించి గౌరవించే అవసరమే మీకు కలగ దనుకుంటాను...'

'అవును కలగదు!'

కాలి మసి అవుతున్న సిగరెట్‌ను, వినోదంగా చూస్తూ అన్నాడు రాజా.

'డోంట్‌బి సెల్ఫిష్ మిష్టర్ రాజా... సారీ కొద్దిపాటి ప్రయాణంలోనే ఇంత చనువు తీసుకుంటున్నాను.'

'నెవర్‌మైండ్!' పొగను విలాసంగా వొదులుతూ మూర్తివేపు చూస్తున్నాడు

'థాంక్యూ...మీరు శరత్ నావెల్స్ ఎప్పుడైనా చదివారా?'

'మీ కెందుకొచ్చింది అనుమానం. ధారాళంగా చదివాను అందులో దేవదాసు...!'

'నాకు నిద్ర వస్తోంది రాజా...!' ఇబ్బందిగా కదిలాడు రవి.

'అరే మీ ఫ్రెండ్‌కి ప్రేమ గాథలు వినటానికే భయంలా వుందే...!' పరిహాసంగా నవ్వాడు మూర్తి.

'అంటే ... అన్నీ కాదు... ముఖ్యంగా ఆ దేవదాసు పాత్రంటె మా వాడికి...!' మృదువుగా రవి వీపు నిమురుతూ మందహాసం చేశాడు రాజా.

'పాత్రలను తల్చుకుంటేనే ఇంత భయపడే వాడివి...ఇంక జీవితంలో ఎలా పైకొస్తావురా ఎలా బ్రతుకుతా వసలు?'

ప్రేమతో గుచ్చి గుచ్చి చూస్తున్న రాజా చూపులకు రవి హృదయం అర్థం కాని బాధతో తల్లడిల్లి పోయింది.

'మా వాడంతేనండీ. చాలా సెన్సిటివ్.

---

కూరలూ గుణాలూ:

# బెండకాయ

ఇది అంత తేలికగా జీర్ణమయ్యే కూర కాదు. ఉష్ణతత్వం గల శరీరులకు యిది చలవ చేస్తుంది. ప్రేవులు అరియుండుటను పోగొడుతుంది.

మిక్కిలి లేతకాయలు ఒకటిగాని, రెండుగాని ఉదయంవేళ కనీసం పదిహేనుదినాలు పుచ్చుకున్నట్లయితే, ఇంద్రియనష్టం ఉన్నట్లయితే అది తగ్గుతుంది.

ఈకూర ఎక్కువగా తిన్నట్లయితే కడుపు నొప్పెడుతుంది. వాతశరీరుల [illegible] చేస్తుంది.

దీని దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. జీలకర్ర 2. పుల్లటి మజ్జిగ 3. నీళ్ళతోగాని, పుల్లని మజ్జిగతోగాని ఉడకపెట్టి వార్చి పొగపడటం.

సేకరణ:— ఆకొండి నారాయణమూర్తి

ఘుటించబోతాకి లోకంలో తిరా (కాటు
లాడా అని అనుమానం వస్తూ వుంటుంది
నా కప్పుడప్పుడు.'

తేలిగ్గా నవ్వాడు మూర్తి.

'దానిదేముందండీ ఎటువంటి వాదా
వాదాలన్నయినా తేలిగ్గా మార్చి వేయగల
మహాత్తు వుంది మీలో. మీరు తోడుగా
వుంటే...!'

'అవును వుండగలిగితే బాగానే
వుంటుంది...'

సిగరెట్ కొసనుండి రాలిన మసిని
వకానంగా మూస్తూ వుండిపోయాడు
రాజా.

'పోనీ ఈ టాపిక్‌ని ఇంతటితో
ఆపేద్దాం. మిత్రుండ్ కంతగా ఇష్టం
లేనప్పుడు ఎందుకతన్ని బాధ పెట్ట
టం—'

'నో నో...యుమస్ట్ కంటిన్యూ...!'

'ప్లీజ్...రాజా...'

ఎటువంటి వారినైనా కదిలించి వేయ
గల భావం రవి కళ్లలో స్పష్టంగా రాజా
కొక్కడికే కన్పించింది.

మొహం ప్రక్కకి తిప్పుకుని అదోలా
నవ్వాడు రాజా.

'అరె నువ్వెక్కడ దొరికావురా. తర్కం
నుంచి రసపట్టులో వుంటే వెధవ గొడవా

# పరాజితులు

మ స్వార్థం. (బతికున్న నాలుగురోజులూ...
నిద్రలోనే గడిచిపోతే ... ఇటువంటి
అమూల్య క్షణాలు, విలువైన వాదాలు...
మళ్ళీ రమ్మంటేమటుకు వస్తాయా నిద్ర
దేముంది...యుకెన్ స్లీప్ ఆఫ్టర్‌వర్డ్స్...!'

ఇబ్బందిగా కదిలిన జానకిని బరువుగా
చూసి తల వాల్చాడు రవి.

శూన్యంలోకి చూస్తున్న జానకిని
ఒక్కక్షణం చూసి చిరునవ్వుతో మూర్తిని
చూశాడు రాజా.


'ప్రొసీడ్...మిస్టర్ మూర్తి...!'

'ఇందాక 'అందులో దేవదాసు'
అంటూ ఆపేశారే...ఆ పాత్ర మీకంతగా
నచ్చిందా?'

'ఏమో నాకు తెలియదు' బరువుగా
తన తొడమీద పడిన రవిచేతిని మృదువుగా
నిమురుతూ వుండిపోయాడు.

విచిత్రంగా చూశాడు మూర్తి. అతే
ఎటువంటి అభిప్రాయం లేకుండానే చదివా
రన్నమాట—పోనీ—దేవదాసు పాత్ర మీద
మీ అభిప్రాయం ఏమిటి?'

'ఏం శరత్ మీ అభిమాన రచయితా?'
మరొక సిగరెట్‌ను వెలిగించి వెలుగు
తున్న కొసను తదేకంగా చూస్తూ




అన్నాడు రాజా.

'అఫ్‌కోర్స్...నా శరత్‌గురించి కాదు
నే నడిగేది...అతను సృష్టించిన దేవదాసు
పాత్ర...!'

'అది శరత్ అపూర్వసృష్టి', నిర్ల
క్ష్యంగా నిదానంగా చూశాడు రాజా.

'కావచ్చు కానీ అదే నిజమైన పాత్ర.
అనుకుని ఆ పాత్ర మీద మీ అభిప్రాయం
చెప్పండి.'

'నెవ్వర్...అటువంటి బలహీనమైన
పాత్రలంటే నా కసహ్యం. కనీసం నా
అభిప్రాయం చెబుదామన్నా...నా మనసంగీ
కరించటం లేదు...' వకానంగా కూర్చున్న
ముగ్గుర్నీ ఒక్కసారి చూసి...వెనుకకు
వాలి గట్టిగా పీల్చిన పొగను విలాసంగా
వదిలి ఒక్కక్షణం అలాగే వుండిపోయాడు.

'—అయినా అడిగారు కనుక చెబు
తున్నాను...అంత గాఢంగా పార్వతే కావా
లనుకున్న దేవదాసు, సంఘానికీ, తల్లి
దండ్రులకీ భయపడి పిరికివాడిలా
ముందర ఎందుకు పారిపోవాలి? పార్వతి
లేనిదే జీవించలేనన్నభావం అతని కప్పుడు
రాలేదా?...చేతులు కాలాక ఆకులు పట్టు
కుని ఏం లాభం?—తన జీవిత భాగస్వామిని
ఎన్నుకునే విషయంలోనే స్వతంత్రించలేక
పోయాడు...అతి ముఖ్యవిషయంలోనే పిరికి
తనం చూపించిన దేవదాసుతో ఆ పార్వతి
పెళ్లాడినా సుఖపడివుండేది కాదేమో...!'

రెండు మోకాళ్ళమధ్యా తల దూర్చి
కూర్చున్న జానకివైపు చూస్తున్న
రవి...అదోలా తనని చూసిన రాజా కళ్ళ
లోని భావాలను చదవలేక, చదివే శక్తి
లేక...చూపులు తిప్పుకున్నాడు భారంగా.

'నన్నడిగితే దేవదాసు పాత్రకన్నా
పార్వతి పాత్రే ఎంతో ఉన్నతమైన
దంటాను. తండ్రి మాటను నిలబెట్ట
గలిగింది...మరొకతనిని పెళ్లిచేసుకుని...
ఆ సంసారాన్ని సరిదిద్దగలిగింది.'

'ఏం జానకీ. పడుకుంటావా?' జానకి
దీర్ఘ నిట్టూర్పుతో ప్రక్కకి జరిగి
చోటిచ్చాడు మూర్తి.

'అబ్బే లేదండీ...!'

మృదువుగా నిరాకరించి మొహం
ప్రక్కకి తిప్పుకుంది.

'ఏమండీ మీ శ్రీమతికూడ, మావాడి
లాగే నాకు సెన్సిటివ్ అనుకుంటాను!'

రవి కళ్ళలోకి అదోలా చూస్తూ మూర్తిని చూసి నవ్వాడు రాజా.

'చాలా. దేవదాస్ పిక్చరుకు వెళ్ళి వారం రోజులు అన్నహారాలు లేకుండా ఏడుస్తూ పడుకుంది.'

'ఓ...షలై స్టాప్ దిస్ మేటర్!'

'నో నో మనకా ఇప్పట్లో నిద్ర పట్టేటట్టు లేదు. ఊరికే కూర్చునిమటుకేం చేస్తాం...!' చిరునవ్వుతో రాజా సమర్థనను స్వీకరించిన మూర్తి మందహాసం చేశాడు.

'ఐతే మీకు పార్వతి పాత్ర నచ్చిందన్నమాట. చూడండి మిష్టర్ రాజా. ఈ రోజుల్లోనే పెద్దవాళ్ళ మాటలను ఎదిరించలేక, పెంచుకున్న ప్రేమకూ, ప్రేమించినవారికీ దూరమై మానసికంగా దగ్గరైనవాళ్ళూ, అవుతున్నవాళ్ళూ, అనేకమంది వున్నారు. ఇప్పుడే ప్రేమ వివాహాలు సాధ్యపడటంలేదు. అందులో ఒక సామాన్య యువతిని ప్రేమించిన జమీందారుబిడ్డ దేవదాసు. ఆవేశమే కానీ ఆలోచన లేని అతను తొందరపడ్డా, అతని మనస్తత్వం పూర్తిగా తెలిసిన పార్వతి, అలా తొందరపడి వుండవల్సింది కాదు.'

'మీరెన్నయినా చెప్పండి. దేవదాసుది చాల బలహీనమైన పాత్ర. ఐ డోంట్ లైక్.'

'ఏరా నా వాదన నీకూ నచ్చలేదా!' ఏమనాలో తోచని రవి తల వాల్చాడు.

ఎందుకో చిన్నగా నవ్వుకున్నాడు రాజా.

రైలు దూసుకు ముందుకు పోతుంటే, 'నన్నవి దీపాల కాంతి. జానకి మొహం మీద వెలిగి తిరిగి చీకటిని పులిమింది.

'అలా కాదు. ఆ పాత్ర మీ కంతగ ఎందుకు నచ్చలేదో యు మస్ట్ ఆర్గ్యూ. దెన్వోన్లీ ఐయివిల్ కాటిస్ ఫై. ఇందాక అన్నారే. ప్రేమ, సెక్స్, ఒకటేనని, అదే నిజమైతే పార్వతికి దూరమైన దేవదాసు, చంద్రముఖితో ఎందుకు సుఖపడలేకపోయాడు?'

ఎటో చూస్తూ వుండిపోయాడు రాజా.

'ఏమో...!'

'మీరెన్నివిధాలుగా చెప్పినా ఆ పాత్రలో ప్రత్యేకతేమీ నాకు కన్పించటం లేదు. మీ దృష్టిలో అది మరపురాని మహాసృష్టి కావచ్చు. అతని ప్రతీ ఇంపిడెంటూ [illegible] కాదనను...కానీ...మీ మనసుకూ నా మనసుకూ భేదమనేది వుంది చూశారూ ...అదే మన మతముల్ని రెండు రకాలుగా ఆలోచించేటట్టు చేస్తోంది.

నేనే దేవదాసు కండిషన్లో వుంటే అంత నీచస్థితికి వచ్చినా రాను.

...ఒకవేళ వచ్చినా...అంత దిక్కుమాలిన చావు...' ఆరిపోయిన సిగరెట్‌ను విసిరివేసి కర్చీఫ్‌తో కందిన మొహాన్ని తుడుచుకుని అదోలా నవ్వాడు.

'ఎందుకండీ మనం బ్రతుకుతున్నదీ లైఫ్ ఈజ్ వోన్లీఫర్ లివింగ్. యు షుడ్ యాక్సెప్ట్ది లైఫ్ యాజిట్ కమ్స్ దెన్వోన్లీ యువిల్‌బి మోర్ హాపీ...దిటీజ్ వాటయ్ ఫీల్...!'

పెద్ద వెలుగులోకి రైలు ముందుకు పరుకుతుంటే అంతవరకూ బిగుసుకు కూర్చున్న రవి వీపు మృదువుగా తట్టాడు.

'వరంగల్ వచ్చేసిందనుకుంటా...మరి మనం...!'

అర్థంకానట్టు రాజాని చూసిన రవి అర్థం చేసుకున్నట్టు తల పంకించాడు. భారంగా!'

'అదేమిటండీ హైద్రాబాద్ దాకా వస్తామన్నారుగ!'

వాళ్ళు దిగిపోతున్నారన్న బాధ వ్యాపించింది మూర్తి కళ్ళలో.

ఎప్పుడో ఒకప్పుడు ఎక్కడో అక్కడ మనుష్యులు దూరమవటం సహజమేనని తెల్సినా ఆ సహజతని అంగీకరించటానికి ఆ వియోగాన్ని భరించటానికి భయపడతాడు మానవుడు, ఆ అనుబంధం కేవలం రైలు ప్రయాణంలో కలిగినదే ఐతే—

ఆ బాధ—అనుభూతులు కొద్ది రోజులే వుంటాయి.


కానీ—

అది నూరేళ్ళ జీవితానికి—ఎన్నో ఏళ్ళ అనుబంధానికీ, భయంకర మృత్యువు కల్పించే కఠోర శాశ్వత వియోగమే అయితే...

'అవును ముందర హైద్రాబాద్ దాకా వద్దామనే అనుకున్నాము. కానీ...!' హడావుడిగా రవి బెడ్డింగ్ బిగిస్తుంటే సహాయం చేస్తున్న రాజా ఇంకేమనాలో తెలియక ఆగిపోయాడు.

ఎర్రగా కందిన జానకి మొహం లైట్ వెలుగులో ఇప్పుడు స్పష్టంగా కన్పిస్తోంది. 'మా కంపెనీ మీకు బోరు కొట్టలేదు కదా...!' ట్రైన్ వరంగల్ స్టేషన్లో ఒక్క కుదుపుర ఆగుతుంటే తనూ లేచి నిలబడ్డాడు మూర్తి.

'నాకెలాగల్ మీరూ మీ శ్రీమతే లేకపోతే ఈ ప్రయాణం ఇంత జయప్రదంగా



లండన్‌లో ఒక 'ఫ్లవర్ షో' సందర్భంగా నటి, జిల్ ఐర్లండ్.

[illegible] కాక... [illegible] పెట్టుకుంటాను ... నీలు వంటి సంబంధం లేకపోయినా, అంతకు ముందు మీరెవరో తెలియకపోయినా...ఎంతో ఆత్మీయంగా...కల్సిపోయాము...విడిచి వెళ్ళలేను రాజా...!'

[illegible] ఆవేశంతో రాజా కంఠం వొణికింది.

ఏదో జ్ఞాపకాలు రవి కళ్ళల్లో నీళ్ళు నిండాయి.

'వుంటాను మూర్తిగారూ...' బలంగా కరస్పర్శ చేశాడు రాజా.

'జానకీ దేవిగారూ...!' రెండు చేతులూ జోడించి నిలబడ్డ రాజాని చూసి, తడబడుతూ రెండు చేతులు జోడించింది...

'రవీ కూలీని పంపిస్తానుండు...' గబగబా ముందుకు వెళ్ళబోతున్న రాజాని ఆపాడు రవి.

'నువ్వెందుకురా ... నేను పిలుస్తానుండు...!'

## [illegible]

'హార్న్... ఆరే నాటినుంచి నాకెప్పుడే వృద్ధాప్యం వచ్చిందనుకున్నావా? యూస్‌లెస్ ఫెలో...' రవి పిలుపు వినిపించుకోకుండా రైలు దిగి ముందుకు నడిచాడు హడావుడిగా.

'చాల విచిత్రమైన మనిషి. ఒకసారి చూస్తే మళ్లీ మనం మర్చిపోలేం. జీవితాన్ని అంతలా తేలిగ్గా చూడగలవాళ్ళు చాల అరుదుగా వుంటారు రవిగారూ. మీరూ, నేనూ, ఆయన దగ్గర నేర్చుకోవాల్సింది చాల వుందనుకుంటాను.' మనస్ఫూర్తిగా అంటున్న మూర్తిని బాధగా చూశాడు రవి.

'మీరు చాల పొరబడుతున్నారు మూర్తిగారూ...వాడిని గురించి నిజం మీకు తెలిస్తే...' బాధతో రవి గొంతు పూడుకుపోయింది.

'ఏమిటది?...' ఆతృత నాపుకోలేక [illegible] లేక తల వాల్చాడు రవి.

వొణికే హృదయంతో కిటికీ ఊచను బలంగా పట్టుకుంది జానకి.

'మేము చదువుకునే రోజుల్లో వాడొక అమ్మాయిని ప్రాణాధికంగా ప్రేమించాడు. ఆమె సర్వస్వంగా ఆరాధించాడు—కానీ—అనివార్య పరిస్థితులు వారిని విడదీశాయి...ఆమె మరొకరి ఇల్లాలైంది... ఆ బాధతో ... ఆ దిగులుతో...వాడు తన జీవితాన్నే...నాశనం...చేసుకున్నాడు...

తాగుడుతో కొని తెచ్చుకున్న జబ్బులతో—భయంకరమైన లంగ్ కేన్సర్‌తో తను బ్రతికేది కొద్ది రోజులేనని తెల్సుకుని ఆఖరిసారిగా... ఆ ... అమ్మాయిని చూడాలని...!'

ఇంక చెప్పలేక ... బెడ్డింగ్‌తో... ముందుకు భారంగా ... అతి భారంగా నడుస్తూ వెళుతున్న రవిని స్థాణువుగా చూస్తూ వుండిపోయాడు మూర్తి.

రవి రాకను చూస్తూ దూరంగా, దీనంగా నిలబడిపోయిన రాజా కళ్ళు నీళ్ళతో నిండాయి.

నీళ్ళు నిండిన కళ్ళతో, సర్వమూ కోల్పోయి, తననే, పిచ్చిగా చూస్తున్న మరొక 'జత కళ్లను.'

ఆఖరుసారిగా కల్సుకున్నాయి—


ఎన్నో జన్మల మూగవేదన, విడిచి జీవించలేని బేలతనం, జీవించి జీవితాన్ని పొందలేనన్న నగ్నసత్యం ఆ కళ్లలో మూగగా తొంగిచూశాయి.

తన కోసమే మృత్యువు నెదిరించి, తన కోసమే ప్రాణాలను నింపుకుని,—ఇప్పటి వరకూ—సజీవంగా కన్పిస్తున్న రాజా రూపం—

—మసక మసగ్గా కన్పిస్తుంటే—

ఆర్తనాదం చేస్తూ రైలు ముందుకు సాగుతుంటే—


—నిస్సత్తువతో వాలిపోయింది జానకి— ●




లవ్ లెటర్
7. బొమ్మల కథ సీరియల్
ఎస్. బి. శంకర్ కుమార్
అవునూ దీని మీద మిస్టర్. బాబు అనుంది- నీకా నాకా!
ఒరేయ్! మర్యాదగా నా సుజాత రాసిన ఆ ఉత్తరం నాకిస్తావా తన్నమన్నావా!
ఆగరోయ్ ఆగు! లోపల ఏం రాసిందో చించి చూడనీ!
రాంబాబు చేతిలో పడకుండా ఆ ఉత్తరాన్ని సోంబాబు జాగ్రత్తగా చించాడు!
* * * *
!
?
ఒరేయ్! ఇందులో ఏదీ కనబడ్డం లేదురా! వట్టి తెల్లకాయితంలా ఉంది!
???
నిజమే రాం! ఏదీ నన్ను చూడనియ్!
(ఇంకా ఉంది)

గొలుసు నవల

# అపరాజిత



నలుగురు రచయిత్రుల సంయుక్త రచన

నాలుగవ భాగం

నాయని కృష్ణకుమారి

### జరిగిన కథ

మధు మాధవిని ప్రేమించాడు. మాధవిని రాజారావు పెళ్ళి చేసుకోవా లనుకుంటు న్నాడని తెలుసుకుని మధు కృంగి పోయాడు. రాధకి మధుకీ గల సంబంధాన్ని తెలుసుకుని మాధవి ఆశ్చర్య చకితురాలవుతుంది. రాధ రాసిన ఉత్తరంలో ఆమె మనస్తత్వం పూర్తిగా అర్థమై పోయింది. రాధ గర్భవతి. తల్లి కాబోతున్నానన్న భయం ఆమెకి లేదు. ఉద్యోగాన్వేషణలో హైదరాబాదు చేరుకున్నది. టీచరుగా ఉద్యోగం సంపాదించు కున్నది. మాధవి రాజారావుని కలుసుకోవడం తటస్థించింది. రాధ కథనంతా ఏకరువు పెట్టింది. రాజారావు మాధవిని తనతో వచ్చెయ్య మన్నాడు.

## 19

రాధ శరణాలయం నర్సింగ్‌హోం లోనే పిల్లవాణ్ణి కన్నది. కాని ఆ వేళ్టికి పది రోజులు. 'చిన్న చిన్నకాళ్ళు తన డొక్కల్లోకి పారిస్తూ, గుప్పిళ్ళు మూసిన చేతుల్ని తలకు రెండు వైపులా ఉంచుకుని పరమేశ్వరుని చిద్విలాసంలా నొసలు విరుస్తున్న ఈ పాప ఎంత అద్భుతమైన వరం! ఇటువంటి వరాన్ని ఈ దౌర్భాగ్యపు సంఘం ఈసడిస్తుందా? నీ కిక్కడ స్థానం లేదు పొమ్మని కసిగా వెంట తరిమి వేధిస్తుందా? ఈ అన్యాయాన్ని ప్రాణాలొడ్డి ప్రతిఘటించడమే తన జీవితాదర్శం' — అనుకుంది రాధ. తాను హైదరాబాదు వచ్చి ఉద్యోగంలో కుదురుకున్న నాటినుండీ ఎదుర్కొంటున్న ఒడుదుడుకులు తనకు జ్ఞాపకం లేక పోలేదు. ఇక ముందు మరీ పెద్ద పెద్ద అలజడుల్ని ఎదుర్కోవలసి వస్తుందేమో కూడా! అయినా తనకేం భయం? కడుపులో చల్ల కదలకుండా జీవించాలనీ, అన్ని సుఖాలూ, అమర్చిన విస్తరిలా సమకూరాలనీ కోరుకునే వారికే యీ భయాలు. నిత్య సంఘర్షణను కావాలని ఆహ్వానించే తనలాంటి వాళ్ళకు యే భయాలూ లేవు.

ఇంతవరకూ మధు జాడ తెలియలేదు. అతను లేకపోయినా బ్రతకగలనన్న దీమా ఉటుంచి, అతను లేకపోవడం వల్ల మానసికంగా ఎంత లోటును అనుభవిస్తోంది తను! నిత్య సాన్నిహిత్యం లేకపోయిం తర్వాత ప్రేమ, ప్రేమ అనుకుని ఆ ప్రేమలో వుండే మాధుర్యాన్ని తానేం బాపుకున్నట్లు? ఇటువంటి ఆలోచనలు చెలరేగినపుడే తన మనస్సు తీరని అసంతృప్తితో మండిపోయేది. ఉపశాంతికోసంగా తన కథనే నవలగా మార్చి, రాధలోని రచయిత్రి బయటి ప్రపంచానికి అందించే ప్రయత్నం చేసింది ప్రతి వారం పాఠకుల లేఖలు ఆసక్తితో చదివేది. పాఠకులు నవల లోని తన పాత్రమీద అంతు లేని సానుభూతిని కుమ్మరించడం తనకు తృప్తి కలిగిస్తుండేది! కాని యిక్కడ? నిజ జీవితంలో తన్ని చుట్టూ వున్న మనుష్యులకు తనమీద కించిత్తు కూడా సానుభూతి లేదని తనకు తెలుసు. మధు తన్ను స్వీకరిస్తే తప్ప, ఎదుటివారి దృష్టిలో తన స్థితి బాగు పడదు. కాని అతను జీవితంలో తనకు తోడు నడుస్తాడన్న దుర్భ్రమ లేసి తాను పెట్టుకో దలచుకో లేదు. ముందే నిర్ణయించుకున్నట్లు ఎవరి బ్రతుకులు వారివే.

కాని ఒక్క విషయం శూలంలా తన గుండెల్లో మెలితిప్పడం రాధ గుర్తించక పోలేదు. తన్ను నవమాసాలు మోసి కని పెంచిన తల్లి దగ్గర అబద్ధపు బ్రతుకు బ్రతుకుతోంది. కాళ్ళూ చేతులూ పడి పోయి మంచానికంటుకుపోయిన తండ్రిని చూడడానికైనా తాను ముందంజ వేయ లేకపోయింది. తాను, ఏ సంఘాన్ని ధైర్యంగ ఎదుర్కొని దాని వ్యవస్థను తారుమారు చెయ్యాలనుకుందో, చివరకు ఆ సంఘానికే బెదిరిపోతున్నట్లు ప్రవర్తించడం రాధకు నచ్చలేదు. అందుకు ఒక విధంగా మాధవీ, సత్యవతమ్మగారూ కారకులేమో కూడా! 'మాధవిని అమ్మకు చెప్పమని చెప్పేస్తాను. కొంచెం ఒంట్లో నలవు చిక్కాక నా బిడ్డతో పుట్టింటికి వెళ్ళి, ఇన్నాళ్ళుగా దాచిన ఈ రహస్యాన్ని విప్పేస్తాను.' అనుకుంది. తనకు పది రోజులు సెలవు మంజూరయింది. సత్యవతమ్మగారితో చెప్పి తొందరలో అమ్మను చూడడానికి వెళ్ళాలన్న నిశ్చయం ఆమెకు శాంతి నిచ్చింది.

సాయంత్రం, ఇంటికి సత్యవతమ్మగారే వచ్చారు. 'ఏమ్మా! ఎలా ఉంది ఒంట్లో!

మీ మాధవి దగ్గర్నుంచి ఉత్తరాలు వస్తున్నాయా?'

'వస్తున్నాయండీ! నాన్నగారికి బొత్తిగా బాగా లేదట! నేనింకా ఎక్స్‌కర్షన్ ట్రిప్‌లో ఉన్నాననీ, అందుకే చూడడానికి రాలేదనీ మా అమ్మకు చెప్తోందట మాధవి. నేనీ అబద్ధాన్ని ఎందుకు భరించాలండీ? పాపను తీసుకుని వెళ్దామను కుంటున్నాను—' అన్నది.

'అలాగే వెళ్లు! ఈ రహస్యం అయిన వాళ్లకు తెలియకుండా చివరదాకా దాచడం సినిమాల్లో సాధ్యమవుతుంది కాని నిత్య జీవితంలో కాదు. కాని ఉద్రేక పడకుండా సమయోచితంగా మెసలమని నీకు నేను చెప్పక్కర్లేదను కుంటాను. నీ జీవితంలో ఉన్న అనిశ్చితత్వం పోయి నువ్వు సుఖపడా లన్నదే నా కోరిక' అన్నారావిడ.

ఆవేళ రాత్రి మాధవికి ఉత్తరం వ్రాసింది రాధ —'స్నానం అయిం తర్వాత పాపతో బయలుదేరి వస్తున్నాను. అమ్మను ఎటువంటి ఆవేశమూ లేకుండా నన్ను స్వీకరించే విధంగా నీకు చేతయితే చెయ్యి—' అన్నదే అందులో సారాంశం.

ఆ ఉత్తరం చదువుకుని మాధవి కెటూ పాలు పోలేదు. రోగిని చూడ్డానికని ఇంట్లో అడపా దడపా బంధువులు వచ్చి వెళ్తూనే ఉన్నారు. మళ్లీ వస్తానని రామారావు ఊరికి వెళ్లాడు. అటు పెద్ద నాన్న స్థితితోటే, ఇటు బంధువులను చూచుకునే శ్రమతోటే అలసిపోతున్న పెద్దమ్మకు మళ్లీ మానసిక శ్రమను ఎక్కడ కలిగించగలదు తను! అయినా తప్పదు ఇప్పటికే చాలా ఆలస్యం అయి పోయింది. రాధ విషయం కొంత అను మానంగానే ఉంది పెద్దమ్మకు.

'ఎంత ఎక్స్‌కర్షన్ అయితే మాత్రం స్కూలు వాళ్లకుకూడా అడ్రసు తెలియ కుండా ఎలా తిరుగుతారంటావ్ మాధవీ? బహుశా దానికే ఇక్కడికి రావడం ఇష్టం లేక మభ్యపెడుతున్నదేమో!' అని రెండు మూడుసార్లన్నది. ఏదైనా తనకు తప్పేదే ముంది? ఆవేళ భోజనాలయిం తర్వాత శివశాస్త్రికి మందూ అదీ ఇచ్చి పెద్దమ్మ దగ్గరకు చేరింది. మెల్లగా ఆమాట ఈమాటా చెప్తూ రాధసంగతి బయట పెట్టింది. పరమేశ్వరి స్థాణువులా కథ చివరికంటా విన్నది. రాధ వాక్యమాట



అన్నది. పిచ్చి మొత్తుకొని గొడవ పెడుతుందేమో అనుకున్న మాధవిభయాన్ని నిరాధారం చేసింది. కాని,

'నేను ఈ చేతుల్తో పెంచిన పిల్లల్లోనే వింత వ్యత్యాసం చూడు మాధవీ!—రాధ ఇటువంటిపనే ఏదో చేస్తుందనే భయం నాకు లీలగా ఉండేది. అతి విలువైన చీరలు ఇంటికి తెస్తున్నప్పుడూ తండ్రికి అడపాదడపా డబ్బు సర్దుతున్నప్పుడూ ప్రతిసారీ స్నేహితురాళ్లతో సినిమాకు వెళ్తున్నానంటూ ఇంటికి ఆలస్యంగా వస్తున్నప్పుడూ, ఇటువంటి భయంతో కదిలిపోయేదాన్ని. కాని నే నేదన్నా అంటే నామాట ఈయింట్లో చెల్లుతుందన్న నమ్మకం లేకుండాపో జీవితం వెళ్ల మార్చినదాన్ని. నేనాపిల్లకేం చెప్పగలనని! ఏమైనా అది నాకడుపున చెడబుట్టింది మాధవీ!' అని మాత్రం అన్నది పరమేశ్వరి.

'ఊరుకో పెద్దమ్మా! దాన్నంతలా శపించకు. మారుతున్న కాలాన్ని మనసులో పెట్టుకుని మారుతున్న స్త్రీ మనసును కూడా దృష్టిలో ఉంచుకుని ఆలోచిస్తే రాధ చేసింది పెద్ద దోషమేమీ కాదని నువ్వే ఒప్పుకుంటావ్ పెద్దమ్మా! తను ప్రేమించిన వాడిని పొందడం కోసం మరో అడుగు సాహసంగా ముందుకు వేసింది రాధ. వేసిన అడుగుకు సిగ్గుపడకుండా, ఆ ధైర్యంతోటే మరీ ముందుకు సాగింది. లోకం దృష్టిలో ఏమో కాని, దాని దృష్టిలో ఆ మధు దానికి భర్తే కదా! దాని సంతానానికి తండ్రే కదా! వివాహమనే తతంగం జరిగిన దానికీ, జరగని దానికీ ఫలితంలో పెద్ద తేడా లేదు పెద్దమ్మా. కేవలం దృష్టిలో తేడా మాత్రమే.—తాతముత్తాతలు సంపాదించిన ఆస్తిపాస్తులుంటే దాని వారసత్వం విషయంలో పేచీలు రావచ్చునేమోగాని, లేకపోతే ఏముంది?'—

'అందుకంటం లేదమ్మా నేను!—దాని స్వార్థ ప్రవృత్తిని మనసులో పెట్టుకుని మాత్రమే అంటున్నాను. మరణశయ్య మీద నీ అక్కకిచ్చిన మాటకోసం ప్రేమించిన వాడు దూరమై పోతున్నా చూస్తూ ఊరుకున్న నీ మనస్సూ, నువ్వు ప్రేమించిన మనిషిని ఏలాగో ఒకలాగ తనవైపు తిప్పుకోవాలని పాకులాడిన దాని మనస్సూ తైపారు వేసుకోకుండా ఉండలేక పోతున్నాను. ఏమైనా స్వార్థం బహు చెడ్డది. చిన్ననాటి నుంచీ రాధ స్వార్థ గుణాన్నే ఎక్కువ చూపించేది. చివరకు అదే దాని జీవితాన్ని ఒక వింత మలుపు తిప్పి నలుగురి కంటే ప్రత్యేకంగా దూరంగా నిలబెట్టింది. అయినా అది జీవితంలో నెగ్గుకు వస్తుంది మాధవీ! ఎటొచ్చీ ఓడిపోయింది నీవే!'— మిక్కిలి ఆర్ద్రంగా బాధగా ధ్వనిస్తున్న పరమేశ్వరి గొంతు మాధవి కళ్లల్లో నీటి పొరలు కమ్మడానికి కారణమైంది. పరమేశ్వరి మాధవిని దగ్గరగా పొదువుకుని తలను చేత్తో నిమురుతూ,

'నీ జీవితాన్ని పాషాణంగా మార్చడానికే నిన్ని యింటికి తెచ్చినట్లున్నాను తల్లీ! నీ పెదతల్లి కుటుంబం కోసం నువ్వే త్యాగాలూ చెయ్యకుండా చూచుకోవలసిన బాధ్యత నాదే అయినా, దాన్ని నేను సరిగా నిర్వహించలేక పోయాను. కుటుంబ శ్రేయస్సనే ఈ బలిపీఠం మీద నీ నూరేళ్ల బ్రతుకూ ఖండితమై పోయింది. ఇప్పుడిక ఏం చేస్తే నువ్వు సుఖపడతావో నాకు తెలియడం లేదు' అన్నది.


అమృతమయమైన మాతృహస్త స్పర్శ, ఆవిడ బాధామయ వాక్కు, మాధవిలో కలవెళ పడుతున్న దుఃఖ సముద్రాన్ని పొంగులెత్తించింది. గట్టిగా వెక్కుతూ పెదతల్లి రొమ్ముల మీద తల ఆనించి అలానే సొమ్మసిల్లినట్లు ఉండిపోయింది మాధవి—

* * *

తర్వాత నాలుగు రోజులకు తెల్లవారి మందు తాగించడానికి లేవబోతే శివశాస్త్రి లేవలేదు. ఎవరు పిలిచినా, ఎంత ప్రలోభ పెట్టినా, తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడాయన. అలా జరగక తప్పదని సంశయిస్తున్నదే అయినా, ఆ మరణం పరమేశ్వరిని బాగా కదిల్చి వేసింది. తిడుతూనో, కసురుతూనో దాదాపు ఏభైయేళ్ల నుండీ కలిసి బతుకుతున్న మనిషి ఇక ఎప్పుడూ కనపడదన్న [illegible] దీసింది. మరణవార్త విని, కూతుర్ని తీసుకుని రెక్కలు కట్టుకు వాలాడు రాజారావు. రాధ తన తండ్రిని బ్రతికుండగా చూడలేకపోయిన నేరానికి కుళ్లి కుళ్లి యేడ్చింది. పరమేశ్వరి నిర్లిప్తంగా చూస్తూ ఉండిపోయిందే తప్ప తానై ఏ విషయంలోనూ కలగజేసుకో లేదు. రాజా రావే ఇంటికి పెద్ద కొడుకు మల్లే ప్రవర్తించి జరగవలసిన కార్యభారాన్నంతటినీ భుజాల మీదికెత్తుకున్నాడు.

దశాహ కర్మ కూడా గడిచిపోయింది. రావలసిన బంధువులంతా వచ్చి వెళ్లిపోయారు. అందరికీ రాధ చేతుల్లో ఉన్న పసిపాప పెద్ద ప్రశ్నార్థకమే అయింది. ఎవరి ఊహాగానాల్లో వారుండిపోయారు. గట్టిగా తర్జనభర్జనలు చెయ్యడానికీ అభిప్రాయాలు వెలిబుచ్చడానికీ అది సరియైన సమయం కానందువల్ల రాధ బతికి పోయింది. రాజారావు రాధను కుశల ప్రశ్నలు మాత్రం వేసి ముక్తసరిగా ఉండిపోయాడు. పరమేశ్వరి తన సొంత బిడ్డను కర్మాంతరానికి వచ్చిన బంధువుల్లో ఒకరన్నట్లుగానే చూచింది తప్ప ఎటువంటి ఆత్మీయతా కనపర్చలేదు. రాధకి వాతావరణమంతా కృత్రిమంగా ఊపిరి తీసుకోడానికి బరువుగా ఉంది. ఇందరిలో ఒక్క మాధవే తన్ను ఆప్యాయంగా చూచుకొంటోంది. వీళ్లంతా తన్ను వెలివేసినట్లు ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు? తాను పుట్టి పెరిగి అల్లరి చిల్లరిగా గంతులు పెట్టి ఆనందాన్ని పండించిన ఈ యిల్లే తన్ను నిలవనీయకుండా కసిగా తరిమి వేస్తున్నదెందుకని? మనుషులు నిజంగా విచిత్ర జంతువులు. అంతా సవ్యంగా ఉన్నప్పుడు ఆప్యాయతలు వలకబోస్తూ తాము తప్పనుకున్నది కనపడ్డప్పుడు, ఆ మనిషినే ఆకులో పురుగులా విదిల్చి వేయగలుగుతున్నారు. ఒడ్డునుండగా చల్లగా హాయిగా కాళ్లను తాకుతూ గిలిగింతలు పెట్టే తరంగాలు, లోతుకు దిగగానే కిందకీడ్చి ప్రాణాల్ని బలిదీసుకుంటున్నట్టే!—సంఘం నిజంగానే భయంకర

# దిగ్విజయానికి సమకట్టినవారిలో మీరొకరా?



కార్యసిద్ధులైన అదృష్టవంతులకు జీవితం
ప్రమోదపూర్వకమైన సమస్య. దీనికి ప్రోత్సాహకశక్తి కార్యదీక్ష,
సంస్కారము అభ్యుదయేచ్ఛ దోహదం కల్పిస్తాయి.
మీ జీవితాశయం ఇదేనా?
ఫిలిప్స్ మీకు కావలసిన సైకిలు!
ఇది మీ సంతోషాతిశయాన్ని ప్రతిబింబిస్తుంది. మీ ధైర్యాన్ని
చాటుతుంది. మీ ప్రగతికి కృతనిశ్చయాన్ని ప్రకటిస్తుంది.
నాగరీకమైన మెషీను. విశిష్టమైన ఉక్కు.
కచ్చితమైన యింజనీరింగు నైపుణ్యము. అతి సునాయాసంగా
తొక్కవచ్చు. దిట్టమైనది.

## ప్రగతిని పొందండి
# ఫిలిప్స్
## సైకిల్‌తో

భారతదేశములో తయారుచేయువారు: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53.
ప్రొప్రైటర్లు, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు-అనుమతి పొందినవారు.
* రిజిస్టర్ ట్రేడ్‌మార్కు ఆఫ్ ఇ. ఎ. ఫిలిప్స్ కంపెనీ లిమిటెడ్, యు.కె.

TIC-PH-5383

[illegible]ంది. కళ్ళల్లో సముద్రం [illegible] రాధ వెన్ను పాములో మొదటిసారి, భయం జరజరా పాకినట్లయింది. ఇంతలో తన బేలతనానికి తానే నవ్వుకుని ధైర్యం తెచ్చుకుంది. తర్వాత నాలుగు రోజులైనా ఉండకుండా హైదరాబాదుకు ప్రయాణం కట్టింది. పరమేశ్వరి వారించలేదు. తన తల్లి, ఇకముందు ఎక్కడ ఉండి ఎలా జీవితం గడపదలుచుకున్నదో అడగడానికైనా సాహసం చాలలేదు రాధకు. పరమేశ్వరి ముఖం కావురు గమ్మిన అగ్నికుండంలా ఉండి భయపెడుతుండేది. పైకి కనపడకపోయినా ఆవిడ లోపల రాజుకుంటున్న నిప్పు ముట్టుకుంటే మాడ్చేస్తుందన్న భయం! — 'అయినా మాధవి ఉండగా అమ్మకేం కొదవ'— అనుకుంది రాధ. మాధవి స్ఫురణ తగలగానే చిత్రంగా ఈర్ష్య సన్నగా కదలాడుతుంది గుండెల్లో 'తాను అనుభవించనిదీ, నేను అనుభవిస్తున్నదీ సుఖం ఏముంది? పై పెచ్చు తనకు స్వార్థపరురాలనే ముద్ర మిగిలింది. తోటివాళ్ల సానుభూతి లేకుండా పోయింది. మాధవికి సంఘం అండ ఉంది. తనకేం మిగిలిందని!'— ఈ జరుగుతున్న చరిత్ర, తన జీవితం సుఖమయ భవిష్యత్తును చేరుకోడానికి

# అపరాజిత

ఎంతవరకూ తోడ్పడుతుందో నిర్ధారించుకోలేక అయోమయంలో పడిపోయింది రాధ.

* * *

మందరశర్మ మధుకు ఉద్యోగం ఇచ్చాడు. తల్లికీ తండ్రికి చెప్పి వచ్చి వరంగల్‌లో కనుక్కుంటే రాధ లేదనీ హైదరాబాద్‌లో ఉద్యోగమేదో చేస్తోందనీ తెలిసింది. శివశాస్త్రి చనిపోయిన వార్తా, మాధవీ పరమేశ్వరీ ఇద్దరే ఉంటున్న వార్తా సేకరించాడు. శకుంతల వాళ్ల దగ్గరే పెరుగుతోంది. నిజానికి వాళ్ల వాటాలో ఉండి వాళ్లతో సాన్నిహిత్యం పెంచుకున్న దోషానికి, తను వెళ్లి పరమేశ్వరిని పలకరించ వలసిందే. కాని ఆ భావనే మధు గుండెల్లో చెప్పడానికి ఇదీ అని నిర్ణయించలేని భయాన్ని కలిగించింది. మాధవి తాననుకున్నట్లుగా బావ ఇంటికి వెళ్లిపోలేదు. తనకోసం నిరీక్షిస్తున్నదా! తన మీద పెంచుకున్న ఆశల్ని తెంచుకోకుండా ఇంకా మమకారంతో ఎదురు చూస్తోందా? అదే నిజమైతే తానే మందభాగ్యుడు. ఏ మొహం పెట్టుకుని మాధవిని చూడగలడు తను! ఒకవేళ ఆ నిస్వార్థజీవి ఎదురుగుండా నిలబడితే తన మనస్సెలా మారుతుందో తనకేం తెలుసు! ఇక ఈ [illegible]లో ఆవిడ్ని చూడడం సంభవం కాకూడదు —అని నిశ్చయించుకున్నాడు మధు. ఎవరికంటా పడకుండా తిన్నగా హైదరాబాద్ వెళ్లి ఉద్యోగంలో చేరిపోయాడు.

రాధను కలుసుకోడానికి అతని మనసంతగా ఆతురత పడడంలేదు. ఎలా ఒరగాలో అలా జరుగుతుంది. రాధకు తానే కావలసివస్తే తమ యిద్దరి కలయిక విధి చేతనే కల్పించబడుతుంది. రాధే తన్ను వెతుక్కుంటూ రావచ్చు లేదా తనకే రాధ తటస్థపడవచ్చు. వియోగాగ్నిలో కుమిలిపోతూ ప్రియురాలికోసం వేచి ఉన్న ప్రియుడి అవస్థలో ఉన్నాడా తను! ఇంతకూ ఎవరు తన ప్రియురాలు? మాధవిని తను చేరలేడు, రాధను హృదయమంతా నింపుకుని కోరనూ లేడు. కాని రాధే తన భార్య. విధి నియమం అంత కఠినంగా ఉన్నట్లు తోచి శాపోపహతుడిలా నీరసపడిపోయాడు మధు

ప్రెస్‌లో పని చాలా ఎక్కువగా ఉంది. పని కూడా తనకు కొత్త కావడంవల్ల నానా హైరానా పడిపోతుండేవాడు మధు.

ఆవేళ ప్రఖ్యాత రచయిత్రి రాధికారాణి సీరియల్ కథలో ఒక భాగం కంపోజ్ చెయ్యవలసి ఉంది. ముందు స్క్రిప్ట్ ఓసారి చూచి, స్పేసింగ్ సర్దుకుని, కంపోజ్ చెయ్యవలసిందని శర్మ పని అప్పజెప్పి వెళ్లాడు. స్క్రిప్టు చదవడం మొదలుపెట్టాడు మధు. అంతకు ముందు చాలా కథ జరిగిపోయింది. జరిగిన కథ కని వ్రాసిపెట్టిన సూచిక చదివాడు. ఇద్దరు నాయికల మధ్య ఒక్క నాయకుడు ఇరుక్కుని సతమతమౌతున్న కథలాగుంది. మధు పెదాలమీద అప్రయత్నంగా చిరునవ్వు తోచింది ఆడవాళ్లు కథలు రాస్తే అంతే. ఒక నాయకుడికి ఒకతే హీరోయిన్ ఉండడం వాళ్లకు తృప్తిగా ఉండదు కాబోలు! సినిమాల్లో చూచే కష్టాల్నీ, కన్నీళ్లనూ, అందమైన హీరోలనూ మనసులో పెట్టుకుని కథలు నడుపుతారు; ఏ ప్రొడ్యూసరైనా తమ కథ సినిమా తియ్యకపోతాడా అన్న ఆశ కాబోలు!

(ఇంకా వుంది)



[illegible]రామ త్యాగరాయ కళాశాలలో జరిగిన ఒక సభ సందర్భంలో తీసిన చిత్రం అమెరికన్ సహా [illegible] [illegible]కి చెందిన మిస్ [illegible] సమ్మర్లింగ్, పద్మిని, తమిళనటుడు [illegible] [illegible]


ఏనోట విన్నా....
నక్సలైట్
నక్సలైట్లు గాంధీ విగ్రహాన్ని విరగొట్టేశారు!
పోన్లే! గాంధీ శతజయంతి అయిపోయిందిగా!
వేసవి కాలం...టెర్లిన్ బట్టలు వేసుకోలేక పోతున్నాట్ట! కాటన్ బట్టలకి .. ఓ వంద పంపించమని రాశాడు అల్లుడు!
వాడు. అల్లుడు కాదు! మన పాలిట.. నక్సలైట్!!
ఆ ఉత్తరంలో ఏముందండీ?
నక్సలైట్
అడిగిన డబ్బులు ఇవ్వకపోతే అబ్బాయి నక్సలైట్లలో చేరిపోతాట్ట
ఇప్పుడు చెప్పు! తాళాలెక్కడ?

# వారఫలం

## 10-7-1970 శుక్రవారం మొదలు 16-7-1970 గురువారం వరకు

**మేషం:** వృత్తిలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం ఆఖరులో మీరు ప్రయోజనంలేని శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

**వృషభం:** వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

**మిథునం:** సామాన్యమైన పనులకు కూడా యెంతోకృషి చేయవలసి వస్తుంది. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది సాహసముతోకూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. కొన్ని వ్యవహారాల్లో వారం ఆఖరులో మీ అంచనాలు తప్పిపోగలవు.

స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

**కర్కాటకం:** వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

**సింహం:** అన్నివ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలుబాగాఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

**కన్య:** వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాలలో పాల్గొంటారు.

**తుల:** అధికవ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

**వృశ్చికం:** వృత్తిలో ఆదాయం బాగాఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సాహిత్య కళారంగాలలో ఖ్యాతి లభిస్తుంది.

**ధనుస్సు:** వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో ఎంత శ్రమపడినా, ఫలితం ఉండదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**మకరం:** వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాలలో మీ కృషి రాణిస్తుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

**కుంభం:** కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.


స్త్రీలకు—అధికవ్యయం జరుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

**మీనం:** ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు తిరిగి బాగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్

# సవ్యమైన పెంపకానికి రక్తి బోర్న్‌విటా శక్తి!




ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము, మరి దీనిని తయారుచేసేవారు—క్యాడ్‌బరీస్




శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

Bensons/D39/TEL


నేరము శిక్షయు
న్యాయపతి. రాజగోపాలం

జనార్ధనరావు మున్సిఫ్ మెజిస్ట్రేట్. ముక్కుసూటిగా పోతాడని ప్రతీతి. బాగా ఆర్థిక స్తోమత కలవాడు. స్వంత కారు గల కొద్దిమంది ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేటులలో అతడొకడు.

ఉదయాన్నే లేచి ఎనిమిది గంటల వరకు ఇంటివద్ద తీర్పులు వ్రాసుకోవడం అతడికి అలవాటు. ఆ ఉదయం ఎప్పటి మాదిరే తనగదిలో కూర్చొని అతడు వ్రాసుకొంటున్నాడు. వీధి గుమ్మంవద్ద ఏదో ఘర్షణ ప్రారంభమయింది. చికాకుగా కలం టేబిలుపైన పెట్టాడు.

'వెంకట్రావ్' అంటూ బంట్రోతుని పిల్చాడు.

వెంకట్రావు వచ్చాడు.

'నేను జడ్జిమెంట్లు వ్రాసుకొంటున్నప్పుడు ఇల్లు నిశ్శబ్దంగా ఉండాలని నీకు ఎన్నిసార్లు చెప్పాను?'

'చిత్తం'

'మరి ఆ గొడవేమిటి?

'ఒక ఆడమనిషి వచ్చిందిసార్. తమతో ఏదో మనవిచేసుకొంటా నంటోంది. అయ్యగారు పనిలోఉన్నారు, వీలులేదు అన్నాను. ఇంటివద్ద ఎవర్నీ చూడరనికూడా చెప్పాను. దానితో నెత్తినోరు కొట్టుకొంటూ ఏడ్వడం ప్రారంభించింది.'

'లాభంలేదని చెప్పు. గోల చెయ్యకుండా వెంటనే వెళ్లమను.'

'చిత్తం, అలా చెప్పానండి. ఆమె తిరిగి వెళ్లిపోతున్నది కూడా. కాని అంత వరకు అంతా చూస్తున్న పాపగారు ఆమెను వెనక్కి పిల్చారు. మా నాన్నగారితో చెప్పి నీతో మాట్లాడేటట్టు చేస్తాను. అంతవరకు నువ్వు ఇక్కడే—'

అతడిమాట పూర్తికాకుండానే తండ్రి వద్దకు వచ్చింది పాప. ఆమెను చూడగానే జనార్దనరావు ముఖంలో మందహాసం తొలకరించింది. ఆప్యాయంగా ఆమెను దగ్గరకు తీసుకొని 'ఏం పాపా' అన్నాడు.

'పాపం ఎవరో బీదమనిషి వచ్చింది నాన్నగారు. ఎంతో కష్టంలో ఉన్నదట. మీతో ఏదో చెప్పాలని వచ్చిందిట. ఈ వెంకట్రావు ఇప్పుడు వీలులేదు పొమ్మన్నాడు. పాపం ఏడుస్తూ వెళ్లిపోతోంది. నేను ఆమెను వెనక్కి పిలిచి 'నువ్వు వెళ్లకు ఇక్కడ కూర్చో. నేను మానాన్నగారితో చెప్పి నీతో మాట్లాడేటట్టు చేస్తాను' అని చెప్పివచ్చాను. ఆమెతో ఒక్కసారి మాట్లాడండి నాన్నగారు' అన్నది పాప.

'ఇప్పుడు వీలులేదమ్మా నాకు చాలా ముఖ్యమయిన పని ఉన్నది.'

'ఒక్కసారి మాట్లాడండి నాన్నగారు. కష్టంలో ఉన్నవాళ్లకి సహాయం చెయ్యాలని మీరేకదా చెప్పారు.'

'అవునమ్మా కాని ఆమె నిజంగా కష్టంలో ఉన్నదోలేదో అంత సులువుగా చెప్పలేం. నువ్వు చిన్నదానివి. ఇప్పటి నుండి అవన్నీ నీకు తెలియవు. పోయి ఆడుకో.'

'నాకు ఎంతో జాలివేస్తోంది నాన్నగారు ఆమెనుచూస్తే. మీకుకూడా జాలి వేస్తుంది. ఆమెతో ఒక్కసారి మాట్లాడండి నాన్నగారు' పాప తనమాట వదల్లేదు.

జనార్ధనరావు కళ్లద్దాలు తీసి టేబిలు పైన పెట్టాడు. కుర్చీలోనుండి లేచాడు. 'సరేనమ్మా, మాట్లాడతాలే నువ్వు వెళ్లి ఆడుకో' అంటూ వెంకట్రావుతో 'ఆమెను తీసుకురా' అన్నాడు.

పాప సంతోషంతో వెళ్లిపోయింది.

ఆగంతుకురాలిని ప్రవేశ పెట్టాడు వెంకట్రావు. ఆమె వస్తూనే 'రక్షించండి బాబు. మమ్మల్ని రక్షించండి' అంటూ జనార్ధనరావు పాదాలపైనబడి ఏడ్వ ప్రారంభించింది.

జనార్ధనరావు పక్కకు తప్పుకొన్నాడు. 'లే నీకు వచ్చిన ఆపద ఏమిటి? నేను చెయ్యవలసిన సహాయం ఏమిటి?' అన్నాడు.

ఆమె లేచింది. కష్టంమీద దుఃఖం దిగమింగింది.

'నాకొడుకు నేరస్తుడు కాదు. వాడు ఏపాపం ఎరుగడు' అన్నది.

'నీ కొడుకెవరు? పేరు?'

'రాము.'

'జైలులో పెట్టారా?'

అవునన్నట్టు ఆమె తల ఊపింది.

'ఎన్నాళ్లయింది?'

'నిన్ననే. వాడు ఏనేరమూ చెయ్యవలసినవాడు కాదు.'

'నిన్న జెయిలులో పెడితే ఆకేసు నావద్దకు విచారణకు రావడానికి కొంత కాలం పట్టుతుంది. ఆ సబ్‌ఇన్‌స్పెక్టరు వద్దకే వెళ్లి మొరబెట్టుకో.'

'వారివద్దకు వెళ్లే వచ్చానండి. ఎంత బ్రతిమాలినా లాభంలేక పోయింది. చాలా కట్టుదిట్టమైన కేసని తాము ఏమీచెయ్యలేమని చెప్పారు. ఆ కేసు తమవద్దకు విచారణకు వస్తుందని, తమరేదైనా సహాయం చెయ్యగలరని విని తమవద్దకు వచ్చాను.'

'ఇంతకీ నీ కొడుకు చేసిన నేరం?'

'మా రాము ఏనేరమూ చెయ్యలేదు. వాడిపైన ఎవరో పగపట్టారు. జైలులో పెట్టించారు. నా కొడుకు దురుసువాడంటే ఒప్పుకొంటాను. చెడుగుణాలు ఇంకేమైనా ఉన్నాయంటే కొంతవరకు నమ్ముతానేమో. కాని వాడు దొంగతనం మాత్రం చెయ్యడు.'

'దొంగతనం చేశాడని జైలులో పెట్టారా?'

'అవును బాబు. నాగభూషణం గారింట్లో దొంగతనం చేశాడని పోలీసులు తీసుకు పోయారు.'

'నాగభూషణం గారంటే—?'

'వారే—పెద్ద మిల్లు యజమాని.'

'నీ కొడుకు వారి మిల్లులో పని చేస్తున్నాడా ?'

'చిత్తం, పెద్దకూలిగా పని చేస్తున్నాడు.'

'అసలు ఏమిటి జరిగిందో పూర్తిగా చెప్పు' అన్నాడు జనార్ధనరావు, వినాలని కొంత ఆసక్తి కలగడంతో.

'నిన్న ఉదయం రాము మామూలుగా మిల్లుకి వెళ్లాడు. వాడు వెళ్లాకఎప్పట్లా నేను బజారుకి వెళ్లాను. తిరిగి వచ్చేటప్పటికి తొమ్మిదిన్నర, పది గంటలయింది. ఇక వంట చేద్దామనుకొంటున్నాను. ఇంతలో రాముని తీసుకొని కొందరు పోలీసులు మా ఇంటికి వచ్చారు. వాళ్లవెంట నలుగురు, అయిదుగురు, మిల్లులో పనిచేశేవాళ్లు కూడా ఉన్నారు.

'ఎక్కడ దాచావ్? చెప్పు' అన్నాడు ఒక పోలీసు.

'ఇది దౌర్జన్యం. నాకేమీ తెలియదంటూంటే ఎక్కడ దాచానంటావేమిటి?' అన్నాడు రాము గట్టిగా.

'పొగరుమోతుతనంగా మాట్లాడా

కంటే ఎముకలు విరుగుతాయి జాగ్రత్త.' అన్నాడు ఇంకొక పోలీసు.

నాకేమీ తెలియడం లేదు. నిశ్చేష్టురాలినై చూస్తున్నాను.

'దొంగతనం చేసినవాడు ఎక్కడ దాచాడో చెప్తాడా! ఇల్లు సోదా చెయ్యండి' అన్నారు సబ్ఇన్‌స్పెక్టరుగారు.

వెంటనే ఇద్దరు పోలీసులు మా ఇల్లు వెతకడం ప్రారంభించారు. పదినిముషాలపాటు వెతికారు. రాము ఆ ఉదయమే మాసినబట్టలు మార్చి తెల్లబట్టలు వేసుకొని మిల్లుకి వెళ్ళాడు. మాసిన చొక్కా స్టాండుకి వేళ్ళాడుతోంది. ఒక పోలీసు దానిని తీశాడు. దానిజేబులో— దాని జేబులో—'

'దానిజేబులో ఏమిటి దొరికింది?' అన్నాడు జనార్ధనరావు.

'ఒక బంగారుహారం. దానితో మా రాము అదిరిపడ్డాడు. 'ఇది అన్యాయం. ఇది మోసం. ఆ జేబులోకి అది ఎలా వచ్చిందో నాకు తెలియదు. ఆ షర్టు నేను విప్పినప్పటికి దాని జేబులో సలభై పైసలు మాత్రం ఉండేవి. వాటిని మా అమ్మ తీసి ఇస్తే ఈ జేబులో వేసుకొని పనిలోకి వెళ్ళాను. అంతకంటే నాకు ఏమీ తెలియదు' అన్నాడు, ముచ్చెమటలు పోసిపోతూ. నాకు స్పృహతప్పిపోయినంతవరకు వచ్చింది.

# నేరము-సౌఖ్యము

'ఆ సంగతి కోర్టులో చెప్పుకో. ప్రస్తుతం మాతో రా' అన్నారు సబ్ఇన్‌స్పెక్టరుగారు. వెంట వచ్చినవాళ్ళలో కొందర్ని సాక్షులుగా వేసుకొన్నారు. రాముని తీసుకుపోయారు' అని ముగించింది ఆమె కళ్ళు తుడుచుకొంటూ.

'అయితే మీ రాము జేబులో హారం దొరికినా అతడుమాత్రం దొంగ కాడంటావ్' అన్నాడు జనార్ధనరావు చిరునవ్వుతో.

'దానిని మా రాము దొంగతనం చెయ్యలేదండి అయ్యగారు. వాడిమీద కసికట్టి ఎవరో చేసినపని ఇది.'

'మీ రాము అంటే కిట్టనివాళ్ళెవరేనా ఉన్నారా?'

'వాడు ఎంతో మంచివాడు. తోడి పనివాళ్ళ గౌరవం సంపాదించుకొన్నాడు. అయితే ఈ మధ్య ఒక విషయం విన్నాను. కూలీలకు నాగభూషణం మరీ అన్యాయం చేస్తున్నాడని మా రాము ఆయనను ఒకసారి ఎదిరించి అడిగాడు. ఏడిమాటలు అతడు లక్ష్యం చెయ్యలేదు. దానితో సమ్మె జరపాలని వాడు అందరినీ ప్రోత్సాహించడం ప్రారంభించాడట. బహుశ అది విని నాగభూషణంగారికి కోపంవచ్చి—'

'అతడే ఈ పని చేయించాడంటావ్.'

'నిజానిజాలు భగవంతుడికే తెలియాలి.'

'పోనీ, ఎవరో ఆ వస్తువు తెచ్చి మీ అబ్బాయి జేబులో వేసారని నీ ఉద్దేశం. ఎలా వేశారంటావ్? ఎప్పుడు వేశారు?'

'అదే నాకూ తెలియడం లేదు. కాని ఉదయం నేను బజారుకు వెళ్ళినప్పుడు ఇంటికి తాళంవేసి వెళ్ళినట్టు బాగా జ్ఞాపకం. ప్రతిరోజూ అలాగే చేస్తూంటాను. కాని నిన్న ఇంటికి తిరిగి వచ్చి తాళంచెవి పెట్టబోయేసరికి తాళం విడీ ఉండడం గమనించాను.'

'అంటే నువ్వు ఇంట్లోలేని సమయం చూచి, మారుతాళంతో ఎవరో మీ ఇంట్లో ప్రవేశించి, మీవాడు వదిలి పెట్టిన షర్టు జేబులో ఆ నగ పడవేసి, తిరిగి తాళం వెయ్యడం మర్చిపోయి వెళ్ళిపోయి ఉంటాడంటావు. అంతేనా?'

'తిరిగి వెళ్ళిపోయే గడబిడలో తాళం వెయ్యడం మర్చిపోవచ్చును. మారుతాళం చేతులతోనూ, ఇనపపుల్లలతోనూ తాళాలు తియ్యడం సులువని, కాని తిరిగి వెయ్యడం కష్టమనీ అంటారు. ఈ రెండింటిలోనూ ఏదో జరిగిందని నా నమ్మకం.'

'అది నీ నమ్మకం కావచ్చును. కాని అటువంటివి జరగడం అరుదు—కనుక అటువంటివి జరిగాయని నమ్మడం కష్టం.—సరే ఆ క్రిందటిరోజు సాయంత్రం మిల్లునుండి వచ్చాక మీ రాము మళ్ళా ఎక్కడికైనా వెళ్ళాడా?'


'ఆ సాయంత్రం మిల్లునుండి ఆలస్యంగా వచ్చాడు. పనివాళ్ళంతా మీటింగు పెట్టుకొన్నారని చెప్పాడు. భోజనం చేశాక రాత్రి ఆట సినిమాకు వెళ్ళాడు.'

'అతడితో ఇంకెవరైనా వెళ్ళారా?'

'ఏమో—లేదనుకొంటాను.'

'మీ అబ్బాయి విప్పిన షర్టు జేబులో ఆ హారాన్ని ఇంకెవరో వచ్చి పడవేశారంటున్నావే. అది మీవాడి పని అనే ఎందుకు అనుకోకూడదు?'

'రాము అటువంటి పని ఎన్నడూ చెయ్యడండి బాబూ. దేవుడి సాక్షిగా, మీ పాదాల సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నాను. కని, పెంచి, పెద్దవాడిని చేసిన దానిని, నా కొడుకు సంగతి నాకు తెలియదా? ఇంతకీ ఆ మాసిన చొక్కా



జేబులో నలభై ప్రైనలు తీసి ఇచ్చినదానిని నేనే. అప్పటికి ఆ జేబులో అంతకుమించి ఇంకేమీ లేవు.'

'ఇంకేమీ లేవా? బాగా గుర్తుకు తెచ్చుకో.'

'నాకు బాగా గుర్తున్నదండి. ఏమీలేవు.'

'సినిమా టిక్కెట్టుముక్క కూడా?'

'లేదు.' అతడు అడిగిన ప్రశ్నలో అర్థం గ్రహించి ఆమె ముఖం వెల వెల బోయింది.

'సాక్ష్యం ఇంత ప్రతికూలంగా ఉనిపి స్తూంటే నీ కొడుకు దొంగతనం చెయ్య లేదని ఎలా నమ్మమంటావ్?' అన్నాడు జనార్ధనరావు చిరాకుగా.

'మేము దొంగలం కామండి. నేను పెద్ద ఇంటినుండి వచ్చిన దానినే. బ్రతికి చెడినవాళ్లం. చదువు సరిగ్గా జరగక, ఇంకొక బ్రతుకుతెరువులేక వాడు ఈ కూలి పని చెయ్యవలసి వస్తోంది.'

'అంటే? అతడికి తండ్రి లేడా?'

ఆమె ఒక్కక్షణం సందేహించింది. 'లేడు' అన్నది హీనస్వరంతో.

'మరణించాడా?'

'లేదు' అన్నది వెంటనే.

'మరి?'

ఆమె మళ్లా సందేహించింది. 'మమ్మల్ని వదిలివేశాడు' అన్నది చివరికి.

జనార్ధనరావుకి అనుమానం కలిగింది. 'అసలు అతడు నిన్ను వివాహం చేసుకొన్న భర్తేనా? నిజం చెప్పు' అన్నాడు.

'—లేదండి. నన్ను పెళ్లి చేసుకొంటా నని నమ్మించి, నా వాళ్లనుండి విడదీశాడు. అంతే. చివరికి మోసగించి నన్ను అధో గతిపాలు చేశాడు.'

'అలా చెప్పు. ఇప్పుడు మీ కుటుంబ సాంప్రదాయం పూర్తిగా బోధపడింది. నువ్వు చెడినదానివి నీ కొడుకు దొంగ. ఏ ముఖంతో నా వద్దకు వచ్చావ్ వెంటనే ఇక్కడనుండి వెళ్ళు' అన్నాడు అతడు కోపంతో.

'బాబూ మమ్మల్ని రక్షించండి. నేను చెడిపోయినదానినే కావచ్చును కాని నా కొడుకు నిర్దోషి. మీరు రక్షించకపోతే మేము ఏమై పోవాలి?' అన్నది ఆమె ఏడుస్తూ.

'వెంకట్రావ్, ఈమెను తక్షణం ఇక్కడనుండి బయటకు పంపించు' అన్నాడు జనార్ధనరావు, ఆమె మాటలు వినిపించుకోకుండా.

* * *


కొన్నిరోజులు గడిచాక రాము కేసు జనార్ధనరావు వద్దకు విచారణకు వచ్చింది. ప్రాసిక్యూషన్ తరఫున కేసు చాలా పకడ్ బందీగా ఉన్నది. నాగభూషణం గారింట్లో రాము ప్రవేశించడం చూచినట్టు కొందరు సాక్ష్యం చెప్పారు. ఇంట్లో రాము ఎలా ప్రవేశించ గలిగాడో బంగారుహారం ఎక్కడ ఉండేదో, అది ఎలా చేజిక్కించుకొన్నాడో, ఏ. పి. పి. గారు ఎంతో సమర్థతతో కళ్ళకు కట్టినట్టు నిరూపించారు. రాము ఇల్లు తమ సోదాచేసినట్లు, అతడు ఆ ఉదయం విప్పిన షర్టుజేబులో హారం దొరికినట్టు పోలీసులు చెప్పారు. పోలీసులు చెప్పినదానిని వెంట వెళ్ళి సాక్షుల్ని బలపరిచారు.

రాము డిఫెన్సుకు మిల్లు కూలీలంతా చందా వేసుకొని, యువకుడూ, ఉత్సాహ వంతుడూ అయిన ఒక న్యాయవాదిని నియమించారు. యువక న్యాయవాది తనకు అవకాశం ఉన్నంతమేర ప్రాసిక్యూషన్ వాదాన్ని ఖండించాడు. నాగభూషణంగారింట్లో రాము ప్రవేశించడం చూచినట్టు చెప్పిన సాక్షుల్ని సునిశితంగా ప్రశ్నించి, చివరకు రాము ఆ ఇంట్లో ప్రవేశించడం చూడలేదుగాని ఆ వైపు వెళ్లడం చూశామని చెప్పించాడు. సినీ మాకు కూడా అదే మార్గమని వాళ్ళు ఒప్పుకొన్నారు. బంగారుహారం ఫలానా చోట ఉన్నట్టు రాముకి తెలిసే అవకాశం లేదని, అతడు వాదించాడు. ఇదంతా కేవలం నాగభూషణం ఆడించిన నాటక మని, నమ్మను ప్రోత్సాహిస్తున్న రాముపై ఇది ప్రతీకార చర్య అని కోర్టును నమ్మించడానికి ప్రయత్నించాడు. రాము తల్లినికూడా బోను ఎక్కించాడు.

మూడు వాయిదాలతో విచారణ ముగి సింది. ముద్దాయి తరఫున వాదన బలహీ నంగా ఉన్నదని, శిక్షపడడం తప్పదని అందరికీ అభిప్రాయం ధృడపడింది. చివరి వాయిదా మర్నాడే తీర్పు చెప్తారని అందరూ అనుకొన్నారు. కాని జనార్ధనరావు మూడురోజుల సెలవుపై హైదరాబాదు వెళ్లడంవల్ల జడ్జి మెంటు నాలుగురోజులు వాయిదా పడింది.

* * *

హైకోర్టు న్యాయమూర్తి రామ బ్రహ్మంగారు న్యాయవాదిగా ఉంటు న్నప్పుడు, జనార్ధనరావు కొన్ని సంవత్స రాలు ఆయనకు జూనియరుగా పని చేశాడు. రామబ్రహ్మంగారికి జనార్ధన



కావడంలో చాలా అభిమానం. ఇప్పుడు జస్టిస్ రామబ్రహ్మంగారి కొమార్తెకు వివాహం. జనార్దనరావుని తప్పక రమ్మంటూ ఆయన ఉత్తరం వ్రాశారు. టెలిఫోనులో చెప్పారు కూడా. అందుకని జనార్దనరావు మూడురోజుల శలవు తీసుకొని హైదరాబాదు వెళ్లాడు.

పెళ్లికి జనార్దనరావు హాజరయినందుకు రామబ్రహ్మంగారు చాలా సంతోషించారు. కుటుంబాన్ని తీసుకు రాలేదేం అని ప్రశ్నించారు.

'ఎల్లుండి మాపాప పుట్టినరోజు. ఆ రోజుకు కొంత ప్రోగ్రాం వేసుకొన్నాం. ఇద్దరం వచ్చేస్తే ఏర్పాట్లు ఆగిపోతాయని మా ఆవిణ్ణి వదిలి రావలసి వచ్చింది' అన్నాడు జనార్దనరావు.

వివాహం చాలా వైభవంగా జరిగింది. మినిస్టర్లతోసహా చాలామంది విచ్చేశారు. పక్కన కూర్చొని ఆ వచ్చినవారు ఎవరెవరో రామబ్రహ్మంగారి తమ్ముడు జనార్దనరావుకి చెపుతున్నాడు.

ఆ వచ్చిన జరీకండువా ఎవరో బాగా పరిచయమైన ముఖంలా ఉన్నదే. వెంకట్రామయ్య కాదు కద! 'అతను వెంకట్రామయ్య కదూ' అని జనార్దనరావు ప్రశ్నించాడు.

'అతను ఆయన మీకు తెలుసా?'

'చాలాకాలం క్రిందట ఎరుగుదును. అయినా ఇంతమంది పెద్ద మనుష్యుల

# నేరము-సాక్ష్యము

మధ్యకు ఇతడెలా రాగలిగాడు? ఇప్పుడు హైదరాబాదులోనే ఉంటున్నాడా?'

'వెంకట్రామయ్య ఇక్కడ చాలా పెద్ద కంట్రాక్టరు. కోటికి పడగ ఎత్తబోతున్నాడు. హైదరాబాదులో ముఖ్యమైన పెద్ద మనుష్యులలో ఇతడొకడు.'

జనార్దనరావుకి ఆశ్చర్యం కలిగింది. ఇదివరకు రౌడీ అని పేరుబడి, కొంత కాలం కారాగారశిక్ష ననుభవించిన వెంకట్రామయ్య ఇప్పుడు 'టాప్' మనుష్యులతో కరచాలనం చేస్తూ వాళ్లతో తిరుగుతున్నాడు. కాలం ఎంత ఊహించలేని మార్పులు తెస్తుంది!

క్రమంగా వెంకట్రామయ్య జనార్దనరావు కూర్చున్నవైపు వస్తున్నాడు. అతడి కళ్లు జనార్దనరావు పైన పడినై. వెంటనే వాటిలో ఒక్కసారిగా కోపం ప్రజ్వరిల్లింది. ముఖం నల్లబడింది. కాని లేని మందహాసం తెచ్చిపెట్టుకొంటూ జనార్దనరావుని పలకరించాడు.

'క్షేమమా? మస్టర్గారు మెజిస్ట్రేటు అయినారట కదూ. అయినా సర్వీసులోకి రాకుండా ప్రాక్టీసే చేసుకొంటే ఇంకా బాగుండేదేమో. ఇప్పుడు ఏవూళ్లో ఉంటున్నారు? ఎందమంది పిల్లలు? కొడుకుని కూడా కంటారులెండి. మీకేం వయస్సు మళ్లింది గనకనా. ఎప్పుడు వచ్చారు?

'విందులో వచ్చారు? కారు కొన్నారేమిటి! చాలా సంతోషం. కాంపౌండులో ఉన్న ఎ. పి. వి. నెంబరు ప్లేటు పచ్చకారుమీదేనేమిటి. ఎ.పి.వి.నెంబరు ప్లేటుగల కార్లు ఇక్కడకు రావడం అరుదులెండి. ఎవరు చెప్మా అనుకొన్నాను. రెండురోజులు ఉంటారా? పెళ్లి పూర్తికాగానే వెళ్లిపోతారా? అదేమిటి?


కుశల ప్రశ్నలు వేస్తున్నాడేకాని తన పైన వెంకట్రామయ్యకు కోపం తగ్గలేదని జనార్దనరావు పట్టే తెలుసుకొన్నాడు. తను న్యాయవాదిగా ఉంటున్న రోజుల్లో, ఒక కేసులో జనార్దనరావు వెంకట్రామయ్యకు విరుద్ధంగా పని చేశాడు. ఆ కేసు పట్టినద్దని, తనకు ప్రతికూలంగా పనిచేసిన వారు తేలికగా బయటపడలేరని జనార్దనరావుకి ముందుగా హెచ్చరికచేస్తూ వెంకట్రామయ్య కబురు పంపాడు. కాని యవ్వనంలో ఉన్న జనార్దనరావు ఆతడి బెదిరింపుకి భయపడలేదు. పైగా మరింత దీక్షతో పనిచేసి వెంకట్రామయ్యకి శిక్ష పడేటట్టు చేశాడు.


అయితే వెంకట్రామయ్య బెదిరించిన హాని ఏదీ జనార్దనరావుకి జరగలేదు. అసలు ఆ శిక్ష పడిన తరువాత వెంకట్రామయ్య ఏమైనదీ ఆతడికి ఇంతవరకు తెలియనే తెలియదు.

పెళ్లి పీటలమీద కార్యక్రమం రాత్రి ఒంటి గంటన్నరకి పూర్తి అయింది. సభాసదులంతా లేచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. జనార్దనరావు కూడా లేచి రామబ్రహ్మంగారిదగ్గరకు వెళ్లాడు. 'ఇక నేను కూడా వెళ్తాను. నాకు శలవు ఇప్పించండి' అన్నాడు.

'ఈ అర్ధరాత్రి ఎక్కడికి వెళ్తావ్? మేడమీదకు వెళ్లి హాయిగా విశ్రాంతి తీసుకో. రేపంతా మాతో గడిపి ఆ తర్వాత ఎప్పుడో వెళ్లు' అన్నారు రామబ్రహ్మంగారు.

'లేదండి. ఎల్లుండికే మా పాప పుట్టిన రోజు. నేను వెళ్లకపోతే అది చిన్నబుచ్చుకొంటుంది. మీలో సాధ్యమైనంత ఎక్కువ కాలం గడపాలనికదా ఒక రోజు ముందుగా వచ్చాను. ఇప్పుడు నన్ను వెళ్లనివ్వండి' అన్నాడు జనార్దనరావు.



రామబ్రహ్మంగారు ఇంకేమీ అటంకం చెప్పలేకపోయారు.

* * *

చల్లగా గాలి వీస్తూంటే ఉల్లాసంతో కారు నడుపుకొంటూ పోతున్నాడు జనార్ధనరావు. పాపకు, తమ ముద్దుల పాపకు రేపు పుట్టినరోజు. పది సంవత్సరాలు నిండుతాయి. గతించిన రోజులు ఒక్కసారిగా గుర్తుకు వస్తున్నాయి అతడికి. గత పది, పన్నెండు సంవత్సరాల క్రితానికి, ఇప్పటికి అతడి జీవితంలో ఎంత మార్పు! తను న్యాయవాదిగా ఉండే రోజులలోనే అతడికి వివాహం జరిగింది. ఆ రోజులలో అతడిని విలాసపురుషుడు అనేవారు. కొందరు పూలరంగడనేవారు. వివాహం జరిగిన తరువాత కొంతకాలంవరకు కూడా అతడు తన విలాసాలను సాగిస్తూనే వచ్చాడు. కాని అతడి భార్య తెలివైనది. చాకచక్యంతో అతడిని సరియైన మార్గంలోనికి మార్చింది. జుడీషియల్ సర్వీసుకు ఎప్లై చేయించింది. జనార్ధనరావు మేజిస్ట్రేటు అయ్యాడు.

మేజిస్ట్రేటు అయినప్పటినుండి జనార్ధనరావు పూర్తిగా మారిపోయాడు. ఇది బాధ్యతగల ఉద్యోగం. నలుగురు తన నడవడిని ఎల్లప్పుడు గమనిస్తూనే ఉంటారు. ఎటువంటి నిందలకు అవకాశం ఇవ్వడానికి వీలులేదు. ఎంత తెలివి చేటలతో ఈ ఉద్యోగానికి తన భార్య ప్రోత్సహించిందో అతడు అప్పుడు పూర్తిగా తెలుసుకోగలిగాడు. జనార్ధనరావంటే నిప్పులాంటి మనిషి అని ఇప్పుడు పేరు తెచ్చుకొన్నాడు.

ఆడవాళ్ళకి, మగవాళ్ళకి ఇదే తేడా అనుకొన్నాడు, జనార్ధనరావు గారు ప్రైవు చేస్తూ. ఎన్నాళ్ళు విలాసంగా తిరిగినా, ఎంతమంది స్త్రీల జీవితాలు నాశనం చేసినా, పురుషుడు తిరిగి సంఘంలో స్థానం సంపాదించుకో గలడు. తిరిగి పెద్దమనిషిగా చెలామణి కాగలడు. కాని తెలిసో, తెలియకో స్త్రీ తప్పు దారిని వెళ్తే ఆమె బ్రతుకు అధోగతిపాలు కావలసిందే. ఇక ఆమెకు సంఘంలో స్థానం లేదు. అతడికి అకస్మాత్తుగా రాము తల్లి జ్ఞాపకం వచ్చింది. ఆనాడు, తనతో మొరపెట్టుకోవడానికి ఆమె వచ్చినప్పుడు, మళ్ళ



# రకూన్

**- రంగుల రాజ్యం :-**

డా|| కాశీనాథరావు

జర్మనీవాళ్ళు దీన్ని చిత్రంగా పిలుస్తారు, "ఉతికే ఎలుగు" అని. చూడడానికి ఎలుగుబంటి పోలికలు ఉన్నా పిల్లి అంతే ఉంటుంది. ఎలుగులాగే దీని పాదాలు పూర్తిగా నేలని ఆన్తాయి. ఇది నీటిలో ఉండే జంతువు కాదు. అయినా ఆహారం దొరికినపుడు ఎంత దూరాన ఉన్నా నీళ్ల దగ్గరకు తీసికెళ్ళి, దాన్ని కడిగి—అంటే ఉతికి—కానీ తినదు. నీటిలోనుంచి తీసిన చేపనైనా సరే మళ్ళీ సారి దాన్ని నీటిలో ముంచి కాని తినదు. ఉపతలానా రెండు "చేతుల్తో" పట్టుకొని నీటిలో మళ్ళీ మళ్ళీ ముంచి తన ఆహారాన్ని కడుగుతుంది. దీని ఆహారం చేపలు, నత్తలు, కప్పలు, తొండలు, పురుగులు ఇంకా వీలైతే పక్షులు. ఇవికాక పొలాల్లోని పచ్చని మొక్కజొన్న కంకులు కూడా తినేస్తుంది.

రకూన్ చాలా నాశనకారి. అందుకే వ్యవసాయదారుడికి దీనిమీద విపరీతమైన ఆక్రోశం. తిన్న జొన్న పెట్టెని తినేయడమే కాకుండా, మిగతా వాటిని నాశనం చేస్తుంది అనేది ఒకటి రెండయినా, పెత్తనన్ని కోళ్ళను చంపేస్తుంది. అందుకే దీనిని తరిమి కుక్కల్తో వేటాడి చంపుతారు. రక్షణకి ఒక చెట్టెక్కి దాక్కొంటుంది. అప్పుడు దీన్ని కొట్టేస్తారు. కుక్కలు దీన్ని చంపేస్తాయి. దీని మాంసం కూడా రుచిగా ఉంటుందిట.

పెంపకానికి రెకూన్లు—కూన్లు అని ముద్దుగా అంటారు—బాగుంటాయి. కాని వీటికి అవసర వస్తువని, అనవసర వస్తువని ఉండదు. వీలయితే ఇంట్లో ఉన్న ప్రతి వస్తువును పరిశీలించికాని వదలదు. గ్లాసి వంటుగది, సామాను గది తలుపు వెయ్యడం మర్చిపోతే సామాన్లకి ప్రతిదాన్ని పరీక్ష చేసి కంగాళీచేసి వదులుతుంది. ఇలాటి వాటికి దీన్ని పెంచుకొనేవాళ్ళు సిద్ధంగా ఉండాలి. దీని ఆటలు సరదాగా ఉంటాయి. ముఖ్యంగా నీళ్ళంటే. నీళ్లల్లో ఆట వస్తువును వదిలి తీసి, చిన్న పిల్లలా ఆడుకొంటుంది.

"పండా" అనే పేరు విని ఉంటారు. జవహర్లాల్ నెహ్రూగారికి ఇవి పెంపుడు జంతువులుగా ఉండేవి. ఇవి రెకూన్‌లకు సంబంధించినవే. చైనా టిబెట్టు ప్రాంతాల్లో ఉంటాయి. వీటిలో ఒక జాతి 5, 6 అడుగులు పొడవు. మరొక జాతి పిల్లుల్లాగా చిన్న జాతి. వెదురుపిల మొలకలు ఇష్టంగా తింటాయి. నేలమీద కొంచెం కష్టంగా నడుస్తాయి. లేత వెదుళ్ళమీద ఇవి ఆధారపడతాయి. మాంసాహారానికి కూడా అభ్యంతరం చెప్పవు. పిల్లిలాగ గోళ్ళు కొద్దిగా ముడుచుకొంటుంది. ఈ శక్తి రకూన్లకు, ఎలుగుకూ లేదు. ఎలుగుబంటిలాగా 'గుర్రు'శబ్దం చేస్తుంది. కోపం వచ్చిన పిల్లిలాగా బుసలు కొడుతుంది.

# నేరము-సాక్ష్యము

భ్రష్టురాలు అని తను నిందించాడు. పాపం ఆమె ఏమనుకొన్నదేమో. ఆమె చెప్పింది అబద్ధం కాదేమో. నిజంగా ఆమెను ఏ పురుషుడైనా అన్యాయం చేశాడేమో.

చీకటిని ఛేదించుకొంటూ కారు ఉత్సాహంగా ముందుకు సాగిపోతున్నది. ఇక కొద్ది సేపట్లో తెలంగాణా ప్రాంతంలో నుండి 'ఆంధ్రా'లో ప్రవేశిస్తాం అనుకొన్నాడు జనార్దనరావు, ఆలోచనలు మార్చుకొంటూ. ఏది తెలంగాణా, ఏది 'ఆంధ్రా'? రెండింటిలోనూ రోడ్డు ఒక్క మాదిరిగానే ఉన్నది. చెట్లు, కొండలు, మనుష్యులు, పశువులు — ఎందులోనూ తేడా కన్పించదు. సృష్టిలో తేడా లేనప్పుడు ఈ ప్రాంతీయ విభేదాలు కల్పించుకోవడం కేవలం అవివేకం అనుకొన్నాడు.

రోడ్డుకు అడ్డంగా, తెల్లగా, దూరాన్ని ఏదో కన్పించడంతో అతడి ఆలోచనకు అంతరాయం కలిగింది. మరి కొంత ముందుకు పోయాక అది గేటు అని తెలుసుకొన్నాడు. ఇక్కడ రైలుగేటు లేనట్లు అతడికి జ్ఞాపకం. కారు వేగాన్ని తగ్గిస్తూ హారన్ కొట్టాడు. చీకట్లో నుండి ముగ్గురో, నలుగురో వెలుగులోకి వచ్చారు. గేటు మాత్రం తెరవలేదు. జనార్దనరావు తప్పనిసరిగా కారు ఆపాడు.

'ఎవరయ్యా మీరు?'

'ప్రొహిబిషన్ చెక్‌పోస్టు.'

'అలాగా—త్వరగా కానివ్వండి'

ఒక పెట్టీ ఆఫీసరు, ఒక గార్డు, కారంతా సోదా చేశారు.

'ఇక గేటు తెరవండి' అన్నాడు జనార్దనరావు.

'డిక్కీ కూడా చూడాలిసార్.'

'ఓహో, మాలాటివాళ్ళ కార్లనే మీరు అతి జాగ్రత్తగా చూస్తారనుకొంటాను. కేసులకొద్దీ బ్రాందీలు, విస్కీలు దొంగతనంగా రవాణా చేసే లారీలకు మాత్రం మీ గేటు ఎల్లప్పుడూ తీసే ఉంటుంది' అన్నాడు జనార్దనరావు హేళనగా.

'సార్, ఎందుకా అనవసరపు మాటలు? మా డ్యూటీ మేము చెయ్యక తప్పదు. డిక్కీ తెరవండి' అన్నాడు పెట్టీ ఆఫీసరు.

'ఇలా కబుర్లు చెప్పేవాళ్ళే బ్రాందీ సీసాలు బాగా రవాణా చేస్తారు' అన్నాడు ఒక గార్డు, దూరం నుండి చిన్న గొంతుకతో.

రుసరుస లాడుతూ జనార్దనరావు కారుదిగాడు. డిక్కీవద్దకువెళ్ళాడు. తాళం చెవిపెట్టి తిప్పాడు. కాని అది తిరగడం లేదు.

'అసలు తాళం వెయ్యలేదేమో. హేండిల్ తిప్పి చూడండి' అని పెట్టీ ఆఫీసరు సలహా ఇచ్చాడు.

'నేను తాళం వేసానయ్యా' అన్నాడు జనార్దనరావు. కాని అతడి సలహాప్రకారం హేండిల్ తిప్పి చూచాడు.

పెట్టీ ఆఫీసరు చెప్పిందే నిజమయింది. హేండిల్ తిరిగింది.

నేను స్వయంగా తాళం వేశానే. ఎలా విడిపోయింది? అని కొద్దిగా ఆశ్చర్యపోయాడు జనార్దనరావు. 'తలుపు తెరచి త్వరగా తనిఖీ చేసుకోండి' అన్నాడు పెట్టీకి.

ఒకగార్డు డిక్కీ తలుపు తెరిచాడు. పెట్టీ ఆఫీసరు టార్చిలైటు వేసి లోనికి చూచాడు.

ఇది మీకు తెలుసా !

**పొట్టు**

పప్పులు చేసినప్పుడు పొట్టు పారేయకూడదు. దీనితో పాటే పోషకపదార్థాలలో ముఖ్యమైన జెర్మ్ పోతుంది.

పప్పులు - మొలకెత్తించి, పులియపెట్టి వాడితే—వాటి ఆహారపు విలువ పెరుగుతుంది.

ఉడికించి, రుబ్బి, వేయించి పప్పులని సులభంగా జీర్ణం అయేలా చేయవచ్చు.

పప్పులు పురుగు పట్టకుండా ఉండాలంటే దోరగా వేయించి స్టోరు చేయాలి,

—కె. రా.

'రెండూ, రెండు నాలుగు, రెండు ఆరు బ్రాందీ సీసాలు' అన్నాడు చిన్న ఈల వేస్తూ.

'ఏమంటున్నావ్?' అన్నాడు జనార్దనరావు అదిరిపడి. డిక్కీలోకి చూచాడు. ముందు భాగంలో తన సూటుకేసు ఉన్నది. దానివెనక, ఒక పెట్టెలో ఆరుసీసాలు కన్పించాయి.

'ఇవి—ఇవి—' అంటూ తడబడుతున్నాడు జనార్దనరావు.

'మీరు స్టేషనులోకి రావాలి' అన్నాడు పెట్టీ ఆఫీసరు.

జనార్దనరావు యాంత్రికంగా వాళ్ళ వెంట స్టేషనులోకి వెళ్ళాడు. అతడి తలలో సుడిగుండాలు తిరుగుతున్నాయి. తన కారులో ఎవరు పెట్టారు ఈ సీసాలు? ఎప్పుడు పెట్టారు? ఎందుకు పెట్టారు? మనస్సు నిలదొక్కుకొని జరిగినదంతా ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొన్నాడు. రామబ్రహ్మంగారి బంగ్లాలో తన సూటుకేసు డిక్కీలో వేసినప్పుడు తను లోనికి చూచాడు. అప్పటికి అందులో ఈ సీసాలు డెఫినెట్‌గా లేవు. వెంటనే తనే స్వయంగా తాళంవేశాడు. ఆ తర్వాత ఇంతలో వెంకట్రామయ్య, మరి కొందరు పరిచితులు తనవద్దకు వచ్చారు కాఫీ తీసుకొని వెళ్ళమన్నారు. తను వద్దన్నా వెంకట్రామయ్య బలవంతం చేశాడు. అందరూ తిరిగి హాల్లోకి వెళ్ళారు కాఫీ తాగి వాళ్ళతో ఒక అరగంట ఏవేవో మాట్లాడి తను మళ్ళా బయల్దేరాడు. ఆ అరగంటలోనే ఇదంతా జరిగి ఉండాలి. ఇప్పుడు జనార్దనరావుకు పూర్తిగా అర్థమయింది ఇది వెంకట్రామయ్య చేయించిన పని. ఆ అరగంట వ్యవధికోసం తనను బలవంతంచేసి కాఫీమిషతో హాల్లోకి తీసుకు వెళ్ళాడు. తనపరువు ప్రతిష్ఠలు మంట కలపడానికి ఈవిధంగా చేశాడు. పాతపగ ఈవిధం తీర్చుకొన్నాడు.

'మిస్టర్—నువ్వు పెట్టీ ఆఫీసరనుకొంటాను. ఈ సీసాలు నేను తెచ్చినవికావు. ఇది నాపైన ద్వేషంతో ఎవరో చేసినపని. మీ ఎస్. ఐ. ని పిలువు.' అన్నాడు జనార్దనరావు.

ఒక గార్డుచాత సబ్‌ఇన్‌స్పెక్టరుకి కబురు చేశాడు పెట్టీఆఫీసరు.

కొంత సేపటికి సబ్‌ఇన్స్‌పెక్టరు వచ్చాడు. తను ఎవరో జనార్ధనరావు అతడికి చెప్పాడు. నిర్ధారణకు తన డ్రైవింగు లైసెన్సు చూపించాడు. తను ఎక్కడికి వెళ్ళాడో, ఎందుకు వెళ్ళాడో చెప్పాడు. బ్రాందీ సీసాలు తన కారులోకి ఎలా వచ్చి వుంటాయో, అది ఎవరు చేసిన పనిగా తను భావిస్తున్నాడో, అలా భావించడానికి గల కారణాలు కూడా వివరంగా తెలియచేశాడు.

సబ్‌ఇన్స్‌పెక్టరుకి ఏమిటి చెయ్యాలో తెలియలేదు. మేజిస్ట్రేటయినా, నేరం చేసినప్పుడు శిక్ష అనుభవించక తప్పదు. అతడి హోదా చూసి విడిచిపెట్టే ప్రశ్నే లేదు. కాని ఇతడు ఏదో చాలా గొడవ చెప్పాడు. బ్రాందీసీసాలు తను తీసుకొని రాలేదని, ఎవరో తనపైన నేరం మోపడానికి చేసిన పని అని అంటున్నాడు. ఇది ఎంతవరకు నమ్మడం?

ఇంతలో అతడికి ఒక ఆలోచన వచ్చింది. 'మా ఆఫీసరుగారు ఈ ఉదయం ఇక్కడికి వస్తారని ప్రోగ్రాము వచ్చింది. వారు వచ్చేవరకు మీరు ఆగండి. వారి సలహా లేనిదే నేనేమీ చెయ్యలేను. ఈలోగా మీరు కాలకృత్యాలు తీర్చుకోవాలంటే ఇక్కడ కావలసిన వసతులు ఉన్నై' అన్నాడు.

కాలకృత్యాలు తీర్చుకొని స్టేషను అరబడే ఆ రేకుల షెడ్డులో తిరిగి కూర్చొన్నాడు జనార్ధనరావు. తూర్పు బాగా తెల్లవారింది. ఆ సరికి తను ఎంత దూరం వెళ్లేవాడో. ఈ గొడవకి పర్యవసానం ఎలా తేలుతుందో. అసలు తను ఎప్పటికైనా ఇల్లు చేరగలడా? దీనితో తన భవిష్యత్తు కూడా దెబ్బతింటుందేమో అని దిగులుగా ఆలోచిస్తున్నాడు. మనిషి పూర్తిగా బెదిరిపోయాడు.

కొంతసేపటికి డి. పి. వో. వచ్చాడు. సబ్ ఇనస్పెక్టరు జనార్ధనరావు కేసంతా అతడికి సవివరంగా తెలియచేశాడు. జనార్ధనరావు కూడా మొదటి నుండి తన కథ పూర్తిగా అతడితో చెప్పాడు. డి. పి. వో వేసిన కొన్ని ప్రశ్నలకి సమాధానాలు చెప్పాడు.

సబ్‌ఇన్స్‌పెక్టర్ని, పెట్రోల్ ఆఫీసర్ని దూరంగా తీసుకొని వెళ్ళి ఆ అధికారి వాళ్లతో కొంతసేపు మాట్లాడాడు. తిరిగి ముగ్గురు జనార్ధనరావు వద్దకు వచ్చారు.

'మీరు చెప్పింది యదార్థమని, మీరు నిర్దోషి అని నేను ఒక నిర్ణయానికి వచ్చాను. వీరి ఇద్దరి అభిప్రాయం కూడా అదే. ఈ సీసాలు ఏమిటి చెయ్యడం అని కూడా ఆలోచించాం. వీటిని బద్దలు కొట్టి భూమిలో పాతిపెట్టడం ఒకటే మార్గం కనిపిస్తోంది. అలా చెయ్యడం పద్ధతికి విరుద్ధమనుకోండి. కాని ఒక నిర్దోషిని కాపాడడానికి ఆ మాత్రం చిన్న తప్పు చెయ్యడం ఫరవాలేదనుకొంటాను' అన్నాడు ప్రొహిబిషన్ ఆఫీసరు.

అతడి ఆజ్ఞప్రకారం ఇద్దరు గార్డులు సీసాలని చితగ్గొట్టి భూస్థాపితం చేశారు.

'మీ మేలు ఈ జన్మలో మరచిపోలేను. నేను హడలిపోయానంటే నమ్మండి. నేను నేరం చేసినట్టు ప్రత్యక్షంగా సాక్ష్యం కనబడుతోంది. నేను నిరపరాధినని ఎలా రుజువు చేసుకోగలను? అని చాలా దిగులుపడ్డాను. మీకు సర్వదా కృతజ్ఞుణ్ణి' అన్నాడు జనార్ధనరావు లేస్తూ.

'దానికేముందండి. ఒకవ్యక్తి నేరం చేసినట్టు కనబడుతుంది. కాని అది అతడు చేసింది కాకపోవచ్చును. కేవలం అది అతడిపైన మోపబడినది కావచ్చును. అటువంటప్పుడు దానికి తగిన సాక్ష్యం కూడా ఏర్పాటు జరుగుతుంది. కాని సాక్ష్యాన్ని—మీరు మేజిస్ట్రేటుగా ఉంటున్నారు. ఇదంతా మీకు నేను చెప్పడమేమిటి?' అన్నాడు డి. పి. ఓ. నవ్వుతూ.

'మీరు చెప్తున్నది వినాలని నాకు చాలా ఆసక్తి కలుగుతోంది. పూర్తిగా చెప్పండి.'

—'కాని ఆ సాక్ష్యాన్ని మనం జాగ్రత్తగా పరిశీలిస్తే, నిజం మనకు ఏమూలనుండో మినుకు మినుకుమంటూ కనిపిస్తుంది. దానిని మనం నిర్లక్ష్యంగా విడిచిపెట్టకూడదు. తగిన ప్రాధాన్యం ఇవ్వాలి. అలా ఇచ్చిననాడు ఎవరు దోషులో ఎవరు నిర్దోషులో తెలుసుకోగలం. మీకారు ఆపినప్పటినుండి జరిగినదంతా మా పెట్రోల్ ఆఫీసరుచేత చెప్పించి విన్నాను. మీరు నిరపరాధులని తెలుసుకోవడానికి కొన్ని ఆధారాలు కన్పించాయి. ఇంతే నేను చెప్పబోయింది. పాపం ఇప్పటికే మీకు చాలా ఆలస్యమయింది. ఇక మీరు వెళ్లండి' అంటూ జనార్ధనరావుని కారువరకు దిగబెట్టాడు డి. పి. వో.

జనార్ధనరావు తిరిగి కారు స్టార్టు చేశాడు. దారిపొడుగునా దీర్ఘంగా ఆలోచిస్తునే ఉన్నాడు. ఆలోచన పూర్తి అయ్యేసరికి తనవూరు చేరుకొన్నాడు.

మర్నాడు జనంతో కిటకిట లాడుతున్న కోర్టులో నిందితుడు రాము నేరం చేసినట్లు పూర్తిగా సందేహనివృత్తి కాలేదని, అతడిని విడిచిపెట్టాలని తీర్పు ఇచ్చాడు జనార్ధనరావు. ●

(ఇది ప్రొహిబిషన్ ఉన్నప్పుడు రాసిన కథ)






### జరిగిన కథ

స్వామికి స్కూల్లో టీచరు ఉద్యోగంతోపాటు రఘుపతిగారింట్లో ఆశ్రయంకూడా దొరకటంతో అదృష్టవంతుడిని అనుకున్నాడు. అయితే రఘుపతి గారమ్మాయి పావనికి ప్రైవేటు చెప్పాల్సి వచ్చే టప్పటికి అతడికి వచ్చి వెలక్కాయ గొంతున పడ్డట్లయింది. పావని గడుగ్గాయి. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ వుండే ఆ అమ్మాయి స్వామికి కాస్త ఇబ్బందిగానే తయారయ్యింది. పావనికి సంబంధాలు వస్తున్నాయి పోతున్నాయి. ఒకటీ కుదరడ లేదు. స్వామి వేషభాషల్ని మార్చేసింది పావని అతనిప్పుడు మంచి సంపాదనపరు డయ్యాడు. తలవని తలంపుగా వూరి రాజకీయాలో అతను ఇరుక్కోవలసి వచ్చింది.

## 14

ఊరికంతటికీ మూకఉమ్మడిగా పిచ్చెక్కినట్లనిపించింది. ఎన్ని పార్టీలున్నా ఎంతటి కక్షలున్నా బలాబలాలు అంతవరకూ తేల్చుకోవలసిన పరిస్థితి రాలేదు అంతకు ముందెన్నడూ. 'సాక్ష్యానికి రాను' అని ఖచ్చితంగా చెప్పాడు స్వామి. కాని వెళ్లక తప్పిందికాదు. 'దొరగారు మండిపోతున్నారు. రాకపోతే మిమ్మల్ని అరెస్టు చేసి తీసుకు వెళ్లవలసి వస్తుంది. మంచిగారండి' అంటూ ఒక వంగనామాల సబిన్స్‌పెక్టరు వచ్చి ఎంతో మంచిగా హితవు చెప్పాడు.

'నాకేం తెలియదండి. నేను నూజివీడు తిర్నాల కొట్లాట జరిగినప్పుడు నే నిక్కడసలు లేనండీ' అన్నాడు తల వంచుకుని.

విష్ణుచక్రం తిప్పినట్లు యజ్ఞోపవీతాన్ని గిరగిరా త్రిప్పారు రఘుపతిగారు 'కొంప ముంచిన' అల్లుడిమీద కోపం కొద్దీ.

పళ్లు పటపట కొరికాడు కోనేటిరావు.

అరెస్టులు మాత్రం జరగలేదు 'మీరు స్వయంగావచ్చి విచారించ పోతే మా తలలు నేల రాలిపోతాయి మహాప్రభో!' అంటూ మొర పెట్టుకొని తనను పిలిపించి రఘుపతిగారిమీద పదిమంది ముందూ గుడ్లురిమాడు డి. యస్. పి. దొరగారు.

ఆ రాత్రి సీతమ్మగారిమీద కూడా విరుచుకు పడ్డారు రఘుపతిగారు.

'వాడు వెర్రిబాగులవాడు అన్నగారూ! వాడి బ్రతుకు వాణ్ణి బ్రతక నివ్వండి' అంటూ రోదిస్తున్న సీతమ్మగారిని చూసి మండుటెండల్లో ఎండు తాటాకులా మండిపోయారు రఘుపతిగారు.

'వాడుటమ్మా వెర్రి బాగులవాడు. చాలుచాల్లే ఊరుకో. ఆమాటకొస్తే మేమూ అసలు వెర్రి ముండాకొడుకులం. నన్నూ కోనేటిరావునూ జెయిలుకు పంపించాలని కదూ వాడిలా నమ్మించి మా కొంపలు తీసింది? ఏమిటి నేను అతగాడికి చేసిన అపకారమంట. కన్నకూతుర్ని కాళ్లుకడిగి చేతబెట్టాను. యింట్లో పెట్టుకున్నాను. వేలకు వేలు లాభమొచ్చే బిజినెస్‌లో భాగమిప్పించాను. అంతేనా! అంత చేసినందుకు—ఆహా బాగా బుద్ధి చెప్పాడమ్మా. కుక్కకుంటుంది యింత కంటె విశ్వాసం!'

'లెక్కల ప్రకారం మీరింకా పది వేలు ఇవ్వాలట. వెంటనే పంపించమన్నారండీ కోనేటిరావుగారు' అంటూ కబురు తీసుకొచ్చాడు ఒంటెద్దు బండి వెంకన్న.

నెత్తిన పిడుగుపడినట్లయింది స్వామికి.

తనదగ్గర బిజినెస్ తాలూకు డబ్బు రెండువేల పైచిలుకు మాత్రమే వుంది. ఈ సంగతి విని సీతమ్మగారు భయంతో వణికిపోయింది. ఆవిడకు అది గుండెపోటుగా పరిణమించింది. ఉన్న రెండువేల పైచిలుకూ యిచ్చి పంపాడు. 'మిగిలింది ఎంకపోతే మాట దక్కదంటూ మళ్లీ కబురుపెట్టాడు కోనేటిరావు. సీతమ్మగారి గుండె పగిలింది

అర్ధరాత్రికి చెమటలు పట్టి గాలి ఆడని పరిస్థితి వచ్చింది. డాక్టరుగారు ఎంత పెద్ద చదువు చదువుకుందీ ఎంత సమర్థుడయిందీ స్వామికి తెలుసు. చేయిఆరగాలే లేదు. బిజినెస్‌లో లాభం వచ్చిందన్నాడు నాలుగు రోజులక్రితం. ఎంతవచ్చిందో, అందులో తనవాటా ఎంతో, ఆవాటా తాలూకు న్యాయంగా రావలసిన డబ్బు తనకు ముట్టే మార్గమేమిటో — స్వామికి తెలియదు. అంతకు మించి తనమీద — నిష్కారణంగా కోనేటిరావు మోపుతున్న నిందకు తాను

సమాధానం చెప్పలేడు.

'అడుక్కుతింటాడు చూడు. అటువంటి దౌర్భాగ్యుణ్ణి నమ్మి—నీ గొంతు కోశావే తల్లీ—వాజమ్మ—అదృష్టం వస్తే మోకాలు అడ్డుపెట్టే వాజమ్మ—పోనీ పోతే—నువ్వే మగబిడ్డ వనుకుంటా. పట్టెడన్నం పెట్టుకోలేక పోతానా?' రఘుపతిగారి సాధింపులకు సమాధానం చెప్పే శక్తి స్వామికి లేకపోయింది.

'అయ్యా, నేను వాజమ్మనే మీ అమ్మాయికి తగినవాణ్ణి కాదు. అదీ నిజమే. కాని మీరీ విషయం పెళ్లి కాకముందు ఆలోచించాల్సింది,' అన్నాడు స్వామి చివరకు.

'అదే బాబూ నే చేసిన పొరపాటూ. ఈ మాత్రం జ్ఞానోదయం ఆనాడు కలిగి వుంటే అమ్మాయి బ్రతుకిలా నాశనమయ్యేది కాదు.'

'ఎందుకు నాన్నా యిప్పుడా మాటలు. మన ఖర్మ యిలా కాలింది'

'కాలింది గనకనే కడుపుకోత భరించలేక యేడుస్తున్నా'

ఆ పరిస్థితుల్లో మామగారి దగ్గర డబ్బు వుందని తెలిసీ అడగలేకపోయాడు స్వామి నూజీడు మిషన్ హాస్పిటల్‌కు సీతమ్మగారిని—అంతటిరాత్రి తీసుకుపోయే మార్గం ఒకటే వుంది.

ఆ కుగ్రామంలో కారున్నది ఒక్క కోనేటిరావుకు. అనేక కారణాలమీద దానిని బావమరిది భీమారావు పేరుమీద పెట్టాడు కోనేటిరావు. కక్షలు బుసలు కొట్టి, తలలు పగిలే పరిస్థితి రావడంతో 'ఆకారు నాదే అసలు' అంటూ మొరాయించుకు కూర్చున్నాడు భీమారావు. యింత రభస జరిగిం తర్వాత భీమారావును ఆ సహాయం ఎలా అడగగలడు? అడగకూడదనుకున్నాడు. కాని సీతమ్మగారి పరిస్థితి దిగజారినకొద్దీ అతని మనస్సు అయోమయమై పోయింది. ఎవరు నిద్రపోతున్నారో తెలియదు. అలికిడి లేని పరిస్థితి.

'స్వాములూ' నీరసంగా పిలిచింది సీతమ్మగారు.

'అమ్మా'

'దగ్గరకురా'

'సీతమ్మగారి కళ్లల్లో నీళ్లు పొంగి కారి దిండ మీద పడుతున్నాయి.

'ఏమిటమ్మా బాధ?'

'నీదగ్గర ఒక్కవిషయం దాచానురా'

'పోనీలేమ్మా'

'కాదు నాయనా! అసలు విషయం నీకు చెప్పకుండాపోతే నా ఆత్మకు శాంతి లేదు.'

'రేపు చెపుదుగానమ్మా—నీ పరిస్థితి...'

'నాకు తెలుసు, అందుకే—నాకు రేపు అనేది లేదు తండ్రీ. యింతకాలం ఆ మహారాజు పోయినా నీ కోసమే బ్రతికున్నా. నా బాధ.త ప్రకారం శక్తి వున్నంత



తరకూ—'

'పడుకోమ్మా నీకాయాసంగా వుంది'

'నేను—నాకు తెలుసురా. ఆ మహారాజు గుండె ఆగినప్పుడే నాగుండె ఆగవలసింది. కాని నీకోసం యింతకాలం—బాబూ—తండ్రీ—మూలుగుతూనే వోపిక లేకపోయినా—మోసం చేయకుండా నన్ను నిలబెట్టింది యింకా ఎంతకాలం? అయిపోయింది—'

'అమ్మా'

'ఏడవకు తండ్రీ నీ అమ్మ ఏవరో నీకు చెప్పాలి'

'భయంగ ఉందమ్మా. నువ్వలా'

బయటకు పరిగెత్తాడు స్వామి.

'పావనీ! పావనీ!!'

'ఏమిటి?'

'అమ్మ పరిస్థితి బావుండ లేదు పావనీ'

'ఏవరి పరిస్థితి బావుంది గనక'

'డబ్బుందా నీ దగ్గర?'

'డబ్బా! మీరిచ్చారా దాచమని?'

తూలుతున్నట్లయి ముందు గదిలోకి నడిచాడు.

టేబిల్‌మీద తళుక్కుమంటూ మెరిసింది గడియారం. చకచక పరిగెత్తుతున్నట్లు వీధిలోకి సాగి, తలుపులు బాదిబిల్లరకొట్టు వీరాస్వామి దగ్గరకు వెళ్లాడు. గడియారం పెట్టుకొని వంద రూపాయలిమ్మన్నాడు. యాభై కంటె తుక్కువ లేదన్నాడు వీరాస్వామి. అది చేతబట్టుకొని భీమారావు యింటికి పరిగెత్తాడు. పరిస్థితి చెప్పాడు. వెంటనే హాస్పిటల్‌కు తీసుకు పోకపోతే తల్లి బ్రతకదనీ — జీపుకారు కావాలనీ చెప్పాడు. రఘుపతిగారి తరవుత సాక్ష్యం చెప్పక—తమకు సహాయం చేసిన స్వామిమీద భీమారావుకున్న కోపం అప్పటికే చాలా వరకూ చల్లారిపోయింది. 'అమ్మని బ్రతికించండి' అన్నాడు చంటి పాపలా చీదుకుంటూ.

'అంతకంటేనా మాష్టరూ! తీసుకెళ్లు' అన్నాడు భీమారావు. మరికొంత డబ్బుంటే మంచిదని హెడ్‌మాష్టరి దగ్గరకు వెళ్లాడు జీపులో.

'ఏమిటయ్యా ఇంత అర్ధరాత్రి వచ్చావ్?' అన్నారు మాష్టారు కళ్లు తుడుచుంటూ.

'అమ్మకు వంట్లో బాగుండలా. వో వంద రూపాయలుంటే అప్పిస్తారా మాష్టరూ.'

'ఏమిటీ? అదేమిటయ్యా? లక్షలమీద వ్యాపారం చేస్తున్న వాడివి. నీకు వందా యాభై అప్పు ఇవ్వగలవాళ్ళమా మేము? అయినా అంత అవసరం మేమొచ్చిందయ్యా?'

'మా అమ్మగారికి ఆకస్మికంగా గుండె జబ్బు వచ్చిందండీ.'

'గుండె జబ్బే? నిజంగానే ?' చేత్తో గుండెలు అదుముకున్నారు హెడ్‌మాష్టరు.

'మాజీపీడు తీసుకువెళ్లాలనండీ—'

'వ్చ్! వ్చ్!! గుండె జబ్బంటే బాబూ నాకు తెలియకడుగుతానూ ఇదేనా మొదటి సారి రావడం?'

'కావండీ'

'మొదటిసారే గదా? బ్రతికించావు పో. హడలిపోయా. మరొకసారివస్తే బ్రతకడం కష్టమనుకో. ఈ సారి కేం భయంలా. నే చెబుతున్నానుగా. నా మాట విను. మా అమ్మగారు కూడా పోయింది ఈ దిక్కుమాలిన గుండె జబ్బుతోనేకావడంతో—దాని సిగ తరగ—దాని ఆయువు పట్టులన్నీ కంఠోపాఠమైపోయాయనుకో. అంతగా భయపడకు. ఇదేమిటి ? చిత్రంగా వుంది స్మా! నాకు గుండె దడ వస్తోంది—కొంపతీసి.'

'కాస్త సాయం రండి మాష్టారూ?'

'నాకు అసలే భయమయ్యా. మా అమ్మ పోయినప్పుడు — యిట్లాగే ఏం జరిగిం...సరే పద...అక్కడిదాకా వస్తా.'

అలికిడికి అంతకుముందే అందరూ లేచారు. లేవడానికి అసలు నిద్రపోయిందెవరు? భీమారావు దగ్గరున్న జీపుకారు యింటికి నడుపుకురావడం చూసి పురుగు తాకినట్లు త్రుళ్లిపడ్డాడు రఘుపతిగారు.

'ఈయనగారు వెర్రి నాగమ్మంటుంది ఆ మహాతల్లి. అలా వున్నాడు గనీ—శ్రీరామచంద్రప్రభో......'

ఏవరి ప్రపంచంలో వాళ్లు వ్యాఖ్యానాలు చేసుకుంటున్నారు. హెడ్‌మాష్టరి సాయంతో జీపు సీట్లు తీసి—పరుపువేసి దిండ్లుపెట్టి, తల్లిని అందులో పడుకోబెట్టాడు ఎలాగో. జీపు ఎక్కబోతూ ఒక క్షణం తటపటాయించి, లోపలికి వెళ్లాడు.

'పావనీ! నువ్వు వస్తావా?'


'ఎందుకు?'

'అమ్మకు సాయంగా ఉంటావు. ఆవిడ పరిస్థితి నీకు తెలియదూ ఎలా వుందో.'

'మా నాన్న పరిస్థితి ఎలా వుందో మీరు ఆలోచించారా? అందరం కట్టకట్టుకుపోతే ఆయన్ని చూసేదెవరు?'

'అమ్మ బ్రతుకుతుందని నమ్మకంలేదు.'

'ఎవరు ముందో ఎవరు వెనకో ఎవరు చూడొచ్చారు?'



'రావాలన్నా మాటు?'

'తర్వాత వస్తాను.'

'తర్వాత నువ్వు రావలసినపని లేదు'

'అంటే మీ అభిప్రాయం?'

'అంటే ఏమిటో నీకూ తెలుసు. ఆలోచించుకో'

'బెదిరిస్తున్నారా?'

'బెదిరించ గలవాడినో కాదో నీకూ తెలుసు. జరగబోయేది చెబుతున్నాను. మళ్లీ ఈ యింట్లో నేను అడుగు పెట్టను'

'విడాకులిస్తారా?'

'నువ్వు యెలా అనుకున్నా అభ్యంతరం లేదు'

'అలాగే కానీండి. తుమ్మితే ఊడి పోయే ముక్కు ఎంతకాలం వుంటుంది?'

స్వామి నివ్వెరపోయాడు. ముఖం పాలి పోయింది. నోట మాట రాలేదు.

'ఎందుకలా చూస్తారు? బలవంతంగా లాక్కెడతారా కొట్టి?'

గిరుక్కున వెనకకు తిరిగాడు స్వామి.

ఒంటెద్దు బండి వెంకన్న సాయం వచ్చాడు నాలుగు రూపాయలిస్తానంటే. 'డబ్బు కోసం కాదు బాబూ! మనిషికి మనిషి సాయం. మీ రసలే బెదిరిపో యున్నారు. పదండి' అంటూనే తలగుడ్డ చుట్టుకుంటూ కారెక్కాడు !

జీపు దాటి పోయింది యింటిని ఊరినీ.

మొదలు నరికిన మంచి గంధపు చెట్టులా కూలింది పావని మంచం మీద.

* * *

ఏనాడూ ఆలోచించనంత తీవ్రంగా ఆనాడు స్వామినిగురించి ఆలోచించింది పావని.

పడుకున్నది చివాలున లేచికూర్చుంది.

పాపంలా కురుస్తున్నది చీకటి.

చీకటి చిట్లచీలి—ఆమె మనస్సును చీరి అంతులేని, అర్థంకాని అస్పష్టమైన ఉద్వేగంలో ముంచెత్తింది.

మెళకువ వస్తుందనే భయంతో రాని నిద్ర. తానుచేయరాని నేరం చేసిందేమో? తీవ్రంగా మాట్లాడటం స్వామికి అల వాటులేదు. తర్వాత నువ్వు రావాలసినపని లేదు అంటున్నప్పుడు ఆమాట కంటె కోటిరెట్లు తీవ్రత స్వామికళ్లల్లో కని పించింది. చిలికి చిలికి ఊగాలివాన ఎటు

వంటిదావం తాలుస్తుందోనని భయం వేసింది. మళ్లీ అనుకుంది. తాను మాత్రం ఏం తప్పు చేసింది? తండ్రి జైలుకు పోవలసిన పరిస్థితి కల్పించాడే? ఎటువంటి కృతఘ్నత అది. చాలీ చాలని జీతంతో పిల్లలకు పాఠాలు చెప్పుకుంటూ బ్రతకవలసిన మనిషిని లక్షాధికారి చేయాలనుకున్నాడే? తన తండ్రిముఖం చూసిగదా కోనేటిరావు వ్యాపారంలో వాటా యిచ్చింది? అలాగే ఎప్పుడు నిద్ర పోయిందో తెలియదు.

ఉదయం మెళుకువ రావడంతోనే, ముందుగదిలోనుంచి మాటలు వినిపించాయి ఒకటి తండ్రిగొంతు రెండవది కోనేటి రావు గొంతు.

'బోడివెధవ! పోనీవయ్యా! అసలు ఏం చూసుకొనీ అంట అంత పొగరు? తిరిగి తిరిగి వాడేవచ్చి కాళ్లమీదపడి లెంప లేసుకునేదాకా, అ స లు అమ్మాయినే పంపించను. ఆహాఁ ముమ్మాటికీ.'

'దోవలోకి వస్తాడంటారా రఘుపతి గారూ మరీ మొండిఘటంలా వున్నాడు?'

'రాకపోతే పోనీవయ్యా ఏం అమ్మా యికి పట్టెడు అన్నమే పెట్టుకోలేక పోతానా?'

'పట్టెడన్నం పెట్టుకోలేనవే పెళ్లి చేశారా అయితే?' అంది భర్త ధోరణి వింటున్న శారదమ్మగారు గడపదగ్గరే నిలబడి.

'నీకెందుకే గొడవలు లోపలికి పోవే'

'మీ గొడవలు వింటానికి రాలేదు. మీ పిచ్చిపట్టుదలల్తో దాని కాపరానికి చిచ్చు పెట్టకండి మహాప్రభో అంటున్నాను.'


'నీ బోడి సలహా ఎవరిక్కావాలే సిబ్బి. ముందు వంటింట్లోకి తగలడు పో'

భర్తచేత తినగలిగినన్ని చీవాట్లు తిన్నతర్వాతగాని యింట్లోకి వెళ్లలేదు శారదమ్మగారు. 'చూడు పావనమ్మా మీ అత్తగారికి అంత ప్రాణంమీద కొచ్చి నప్పుడు నువ్విలా మొరాయించడం మంచి పనికాదు తల్లీ. నేనూ వస్తా పద. ఆనక జరగరానిది జరిగిందంటే అతని మనస్సు విరిగిపోవచ్చు' అని హితవు చెబుతున్న శారదమ్మగారిమీద, పట్టరాని ఆవేశంతో విరుచుకుపడ్డారు రఘుపతిగారు.

'నామాట ఎప్పుడు చెల్లింది గనక ఈ కొంపలో?' అంటూ నిస్సహాయంగా తనను తాను తిట్టుకుంటూ వంటింట్లో నట్టింట పమిటచెంగు పరచుకుని ఏడుస్తూ పడుకుంది శారదమ్మగారు. 'ఈ గొడవలతోనే తగలబడి పోతుందే ఈకొంప' అనుకుంటూ.

అంతపనీ జరిగింది సంజచీకట్లో మూడవరోజు.

కోనేటిరావు యింటిదగ్గర నుంచి తిరిగి వస్తున్న రఘుపతిగారి తలమీద చెరువు గట్టుదాటి గడ్డివాముల ప్రక్కగా నడిచి వస్తున్న సమయంలో బలంగా తాటాకు



కర్రలు విరిగేలువేగంగా ప్రాణాయణ తల పగిలి, తెలివితప్పి పడిపోయిన రఘుపతి గారిని ఎవరో యింటికిచేర్చారు. 'వెంటనే పట్నం తీసుకువెళ్ళకపోతే బ్రతకడం కష్టం' అన్నారు పదిమంది బెదిరిన మనస్సుతో కోనేటిరావు యింటికి పరిగెత్తింది పావని. చెప్పి ఏడ్చింది.

'దరిద్రులు. పిరికివెధవలు. దొంగదెబ్బ తీశారు. ఇప్పుడే నూజివీడు తీసుకువెళ్తాం. భయంలేదు. ఏడవకు.' అంటూ పావని భుజంమీద చేతులువేసి వీపు నిమిరాడు కోనేటిరావు.

'త్వరగా రావాలి' అంది పావని.

ఆరాత్రి రఘుపతిగారిని నూజివీడు తీసుకు వెళ్ళటానికి మార్గం కనిపించలేదు. చివరకు బాంకి గుమాస్తా పారుగూరు రెండుమైళ్ళు సైకిలు వేసుకెళ్ళి పంచాయితీ రోడ్డుకు కంకర తోలుతున్న ఒకలారీని తీసుకొచ్చాడు. మంచంవేసి, పరుపులు పరిచి రఘుపతిగారి శరీరాన్ని అందులోకి చేర్చారు. ఏడ్చిఏడ్చి తెలివి తప్పినట్లు పడిపోయింది ప్రక్కనే శారదమ్మగారు. తలవంచుకుని కళ్ళు తుడుచుకుంటున్న పావని భుజం మెత్తగా నిండుగా చేయివేసి నొక్కుతూ అనునయిస్తున్న కోనేటిరావు గరుకు స్పర్శ— పావనికి అణుమాత్రంకూడా ఊరట కలిగించలేదు. మాటలకు మాత్రమేకాదు; మనిషి చూపులకూ, స్పర్శకూ కూడా మనసులోని ఆలోచనలనూ అభిప్రాయాలను చెప్పేశక్తివుంది. 'ఈదిక్కుమాలిన ప్రపంచంలో సానుభూతులు ఎన్నిరకాలు?' అనుకుంది. రఘుపతిగారికి తెలివి లేదు. తెలివిలో ఉన్న శారదమ్మగారు, జరుగుతున్న ఈ అంతర్నాటక రహస్యం గ్రహించగలస్థితిలో లేదు. లారీ దాని దోవన అది ఎగిరెగిరి పడుతూ పరిగెత్తుకు పోతున్నది. కారు ఎగిరిపడిన ఏ అవకాశాన్ని కోనేటిరావు దుర్వినియోగం చేసుకోవడంలేదు. ఆ పరిస్థితిలో అతని ప్రవర్తనకు సమాధానం ఏవిధంగా చెప్పాలో అర్థంకాక బుసకొట్టినట్టు పెద్ద నిట్టూర్పు విడిచింది పావని.

'ఏం భయంలేదు' అంటూ దగ్గరకు తీసుకుంటున్నట్లు జబ్బమీద చేయివేసి దగ్గరకు లాగుతున్న కోనేటిరావు వ్యవహారం శృతిమించిందని గ్రహించింది పావని.

'చెయ్యి తియ్యి ముందు' అంటూ అరిచింది. అంతవరకూ అదిమి దాచుకున్న ఉద్రేకం ఒక్కసారిగా పొంగింది గుండెల్లో.

ఆకేకకు శారదమ్మగారు అదిరిపడినట్లయింది "ఏమిటే?"అంటూ కంగారుపడింది. పావని కేకపెట్టిందని తెలుసు. కాని ఎందుకుపెట్టిందో మాత్రం అర్థం కాలేదు.

'ఏంలేదమ్మా కంకరరాయి క్రింద చెయ్యి నలిగింది' అంటూ సర్ది చెప్పింది.

ఆరాత్రి లారీ హాస్పిటలుకు చేరేసరికి అర్ధరాత్రి అయింది. మెదడు చిట్లిందట. ఆపరేషను చేయాలన్నారు. శారదమ్మగారూ, పావనీ శోకాలు పెడుతున్నారు. నర్సులొచ్చి మందలించారు. చివరకు పెద్దడాక్టరొచ్చి 'పిల్లిద్దరినీ ఎక్కడికన్నా తీసుకెళ్ళండి. వాళ్ళు యిక్కడుండి చేయగలిగిందేం లేదు' అంటూ హెచ్చరించాడు. హాస్పిటలు దగ్గరలోనే ఒక హోటల్లో గది తీసుకుని, బలవంతంగా యిద్దరినీ అక్కడకు తీసుకు వెళ్ళాడు కోనేటిరావు.

అప్పటికే కోనేటిరావుకు తెలిసింది రెండురోజులక్రితమే సీతమ్మగారు పోయిందని. హోటల్లోకి వెళ్ళింతర్వాత ఆవార్త బయటపెట్టాడు.


కొయ్యబారిపోయింది శారదమ్మగారు.


'ఆయన ఎక్కడున్నారు?' అంది పావని కాసేపటికి.

'ఏమో. అతని విషయం ఎవరూ చెప్పటంలేదు.'

'నేను ఏడవకుండా కూర్చుంటా ఆయనదగ్గరుండనివ్వమను' అంటూ క్షణక్షణానికి బయటకు వెళ్ళటానికి ప్రయత్నిస్తున్నది శారదమ్మగారు. 'అలా రానివ్వరంట' అంటూ అతి బలవంతం మీద ఆపుచేయగలుగుతున్నాడు కోనేటిరావు.

స్వామి ఏమైనట్లు?— ఆలోచించినకొద్దీ పావని మనస్సు చిందర వందరై చిక్కుపడపోతున్నది. తాను పొరపాటు చేయలేదుగదా? చేయరాని పనిదం చేయడం జరిగిందా? ఎందుకో మనస్సు కీడును శంకిస్తున్నది. అతని మనస్సు విరిగిపోయి— ? తలుచుకొన్న కొద్దీ భర్తమీద వల్లమాలిన జాలి పుట్టుకొచ్చింది. దర్పాశలులేని అతి సాదాజీవితంలో తృప్తిపడగల మనిషి. 'వచ్చింది చాలు పావనీ!— అమ్మా—నువ్వూ—నేనూ—పచ్చడి మెతుకులు తిన్నా సుఖంగా బ్రతకగలం. రోజులు





మీ శరీరానికి 23 "ఆహారాలు" ముఖ్యము
పాలలో 9 ఉన్నాయి
కాంప్లాన్‌లో మొత్తం 23 ఉన్నాయి
Complan
కాంప్లాన్ — అసలు సంపూర్ణ ఆహారము
ఆహార లోపములనుండి మిమ్ములను కాపాడుతుంది.

[illegible] కాని తే...' అంతకుమించిన ఆశలూ అభిప్రాయాలులేని అల్పసంతోషి. తన అదృష్టాన్ని పరీక్షించాలని తానే ఆరాట పడింది. దారిద్ర్యాన్ని అనుభవిస్తూ— నిస్సారమైన బ్రతుకువద్దంటూ మొరాయించి కేకలుపెట్టింది తన మనస్సు.

నిద్రరాక కిటికీలోంచి బయటకు చూసింది. బయట వరండాలో పడక కుర్చీలో సిగరెట్టు కాలుస్తూ, కాలాడించుకుంటూ పడుకున్నవ్యక్తి కోనేటి రావని గుర్తుపట్టింది. ఏడ్చి ఏడ్చి తల్లి సొమ్మసిలిపడుకుంది. అది నిద్రకాదేమో. నిస్తేజమై నీరసించిన శరీరంలో చోటు చేసుకున్న ఒకరకమైన మత్తు. మృత్యు గర్భంలోంచి పుట్టిన ఒక శక్తిలేశం.

'టీ తాగుతావా పావనీ' అన్నాటి కోనేటి రావు.

'వద్దండీ.'

అతని పిలుపులో—చూపులో తొణికిన ఆత్మీయతలో—అంతర్లీనంగా పడగలెత్తిన లాలసను దాచుకోలేక పోయాడు. 'కొంచెం త్రాగు. తల నొప్పి వస్తుంది' అంటూ నడిచి వెళ్ళాడు బయటకు.

ఎక్కడ స్వామి? ఎక్కడ కోనేటిరావు? కరవబోతున్న కాలనాగును కూడా ద్వేషించ లేని మనస్సెక్కడ? నిస్సహాయంగా భయంగా గుండెలకు హత్తుకుని ఆదమరచి నిద్ర పోతున్న పసిగుడ్డును గూడా హతమార్చి—ఆమె సౌభాగ్యాన్ని కూడా

# మమత

హరించడానికి యత్నించే మనస్సెక్కడ? రక్తాన్ని పంకిలం చేయాలనుకుంటున్న ఆ కీటకాన్ని నలిపి కాలరాసే శక్తి తనకు లేకపోయిందే? పునాది కదిలి కంపిస్తున్న తమ దాంపత్య సౌధానికి గొడ్డలిపెట్టు పెట్టాలని నిరీక్షిస్తూ — తనకు సేవలు చేస్తున్న మనిషివట్ల — ఎంతటి కృతజ్ఞత చూపెట్టగలదు తను?


'మీ ఆయన్ను గురించి ఆలోచిస్తున్నావా? ఏం భయపడకు. ఎక్కడికి పోతాడు? తిరిగి తిరిగి అతనే వస్తాడు— నేనున్నాను' అంటూ లాలనగా టీ కప్పు అందించ బోయాడు. బలవంతపెట్టాడు. తనని చూస్తున్న కొద్దీ అతని మనస్సు తరుక్కుపోతున్నదట! అన్నీ అనుభవించ వలసిన వయస్సులో యిలా జరుగుతుందనుకోలేదట తను!!!

ఏం మనిషి?

ఏం మనస్సు?

మాట్లాడే శక్తి భగవంతుడు మనిషికెందు కిచ్చాడు? స్వరూపం లేని మనస్సుకు రూపమిచ్చి చూపించడానికా? కప్పిపుచ్చి మరొక వేషం చూపించి మోస పుచ్చటానికా?

'తర్వాత నువ్వు రావసిన అవసరం లేదు' అంటూ ఆనాడు ఒల్లని వెంట బెట్టుకు వెళ్ళిపోయాడు స్వామి. 'పోనీ' అనుకుంది. నిజంగా వెళ్ళిపోయాడేమో?




కంపించింది భయంతో. ఆ ప్రమాదం ఎదుట పడనప్పుడు—బాధల గురించి—దురదృష్టాల గురించి అమిత సాహసం ప్రదర్శిస్తూ — నిబ్బరమైన కబుర్లలో తమ తెగింపును చూపించాలని వెంపర్లాడే జబ్బు—మనిషి నరాల్లో వుంది. 'ఏమైనా సరే' అన్న తెగింపు — ఆ దురదృష్టం నిజంగా బయటపడినప్పు డుండదు.

టీ త్రాగింది పావని.

'నిద్ర రావడం లేదా?' అన్నాడు కోనేటిరావు.

'వస్తూంది'—కళ్ళు మూసుకు పడుకుంది. శరీరంలో రక్తం ప్రవహిస్తున్నట్లనిపించలేదు. గుండె నరాల్లోకి చిమ్ముతున్నది కేవలం భయం. ఆ భయం ఆమెలోని అభిజాత్యాన్ని — పౌరుషాన్ని కాల్చి హరించింది. దురదృష్టం నిప్పులాంటిది. కఠినమైన లోహం తలవంచి కరిగిపోతుంది. లోహంలోని మాలిన్యం ఆ మహాగ్నిలో కాలి — కాలుష్య రాహిత్యాన్ని సాధించవచ్చు. అలిసిపోయిన మనస్సూ—శరీరం—చైతన్యం కోల్పోయి మునుకు పోయాయి దుప్పటి ముసుగులో. పీడ కల. అస్పష్టమైన రూపాలు కదులాడుతూ ఏడుస్తూ. పెద్ద పెట్రోలు మంట తనను చుట్టింది ఆశలా. తనను రక్షించటానికి నడుం కట్టి లోపలికి దూకిన స్వామి — ఎత్తుకుని బయటకు లాగాడు. కాలిపోయింది అతని ముఖం. రాలిపోయాయి అతని గ్రుడ్లు. చూపు పోయింది. తన కళ్ళు అతని వయ్యాయి. తన కోసం బ్రతుకంతా చీకటి చేసుకున్న భర్తను నడిపించు కుంటూ కొండ మెట్లెక్కుతున్నది తను. కనిపించక—మంచుపొరల చాటున నిలిచిన శిఖరాన్ని చేరాలని ప్రయత్నం. కాలు జారింది. తనను పట్టుకున్న స్వామి వళ్ళు తూలింది. అగాధంలో రాలిపోతున్నారిద్దరూ. కేక పెడుతూ లేచింది మనస్సు. లే లేక భయంకరంగా—గుండెల్లో గుచ్చుకున్న వాడి బాణపు దెబ్బకు విలవిల లాడిన పక్షిలా గిలగిల లాడింది శరీరం. తన్నింది. కొరికింది. తిట్టింది. కేకలు పెట్టింది. మంచం మీద నుంచి క్రిందకు దూకి, గేటు దాటి బయటకు పరిగెత్తింది వెర్రిలా.

(ఇంకా ఉంది)




"దేవునికి దైన్యమేమిటి? ఇలా చెప్పడం విచిత్రంగా ఉన్నదే!' అని చాలామంది అనుకోవచ్చు. దేవుడయినా సరే—ఆయా అవతారాలు ఎత్తినప్పుడు ఆయా ప్రకృతులకు లోబడి ఉండవలసినదే! స్వభావాన్ని తప్పించుకోవడం సాధ్యం కాదు. ఈ విషయాన్నే కవులు తమ తమ ఊహలకు అందేటట్లు చిత్ర విచిత్రంగా వర్ణిస్తారు.


ఏవయినా నిర్మాణాలు శతాబ్దాల తరబడి చెక్కు చెదరకుండా—స్థిరంగా ఉండాలంటే శిలలతోనే నిర్మిస్తారు. అందువల్లనే దేవాలయాలు శిలలచే నిర్మించబడుతూ ఉంటాయి. దేవాలయాలలోని విగ్రహాలుకూడా శిలలతో గాని, లోహంతో గాని నిర్మింపబడతాయి. మన దేశంలో ఉన్న అన్ని దేవాలయాల్లోనూ విగ్రహాలు పైవిధంగానే ఉన్నాయి కాని ఒక్క పురుషోత్తమక్షేత్రంలో—అంటే—శ్రీజగన్నాథంలోమాత్రం స్వాముల విగ్రహాలు దారు నిర్మితాలయి ఉన్నాయి. కర్రతో తయారైన విగ్రహాలు చాలా కాలం వుండవు. కనుకనే అవి పన్నెండేళ్ల కొక్కసారి కొత్తగ తయారవుతూ ఉంటాయి పన్నెండేళ్ళకొక్కసారి సముద్రంలో కొట్టుకొనివచ్చిన దుంగలతో ఆ విగ్రహాలు తయారు చెయ్యబడతాయి కొయ్యతో తయారైన జగన్నాథ స్వామి విగ్రహాన్ని చూచి ఒక ప్రాచీన మహాకవి ఇలా వర్ణించాడు.

'ఏకా భార్యా ప్రకృతి రచలా
చంచలా చ ద్వితీయా,
పుత్రో అనంగ: త్రిభువన జయీ
మన్మథ: పుష్పబాణ:,
శేష:శయ్యా శయనముదధి:
వాహన: పన్నగారి:,
స్మారం స్మారం స్వగృహ చరితం
దారుభూతో మురారి:'

"విష్ణు దేవునికి భూదేవి, శ్రీదేవి యిద్దరు భార్యలుగదా! వారిలో ఒకతె పంచభూతాల్లో ఒకటి—కదలిక లేనిది. మరొక ఆమె చంచలమైనది. భార్య కదలకుండా ఒక్కచోటనే మొద్దులాగ కూర్చున్నా కష్టమే; ఎప్పుడూ తిరుగుతూ ఉన్నదయినా కష్టమే. ఇక కుమారుని సంగతి చూద్దామా—కొడుకైన మన్మథుడు సుకుమారాలైన పూవుటమ్ములతో ముల్లోకాలను జయించేవాడయినా—కళ్లారా చూచుకొందామంటే—శరీరమే లేదు! పాన్పుచూస్తే—చుట్టలు చుట్టుకున్న శేషుడు. అదివున్న స్థలమా సముద్రం! వాహనమో, చక్కగా కూర్చోడానికైనా వీలుకాని గరుత్మంతుడు. ఈ విధంగా వుండే తన కుటుంబపరిస్థితిని తలచుకుని తలచుకుని (విచారంతో) ఆయన కొయ్యబారిపోయాడు. అంతేకాదు—కొయ్యగా మారిపోయాడు." అని దీని అభిప్రాయం.

భగవంతుడికి సామాన్యమైన సంసారికివుండే చిక్కులను కల్పించి, అతని దారుభూత స్వరూపాన్ని కవి చమత్కారంగా సమర్థించాడు.

భగవంతుడికే యిలాంటి పరిస్థితులు వుంటే—మానవమాత్రుల సంగతి లెక్కేమిటి? ఎట్టి పరిస్థితులలోనైనా—దైన్యానికి తావు లేకుండా ధైర్యం అవలంబించవలసి వుంటుందని అందరమూ తెలుసుకోవాలి. ●



# దాటిపోని పరిధి

పురాణపండ రంగనాథ్



నాలుగేళ్లయి డిగ్రీ పుచ్చుకున్న బసవరాజుకు ఉద్యోగం రాకపోవడం అతని తప్పు కాదు. అతను చేసిన తప్పల్లా ఒక్కటే: ఆశయాలకు తగిన ఉద్యోగం వస్తేకాని చేరకూడదనుకోవడం. ఇదమిత్థమైన ఆశయాలు చుట్టూ అల్లుకోవడం, ఇది అతని లోపలి తప్పు. ఇక బయటి తప్పు — ఉద్యోగ నియామకాలకు డబ్బు అవసరమవడం.

'విధి అనుకూలించలేదు. పాపం ముత్యం లాంటి కుర్రాడికి ఉద్యోగం రాకపోవడ మేమిటి?' అన్నారు కొందరు. 'ప్రయత్నిస్తే రాకపోదు. ఎందుకో? రావడం లేదు. అంతా మేస్పటే'- అని మూతులు విరిచారు కొందరు.

'పోగితే సరి! ఉద్యోగం, సద్యోగం అక్కరలేదు'-ఆయన తెచ్చి పారేస్తున్నాడు' —అని కొందరు బుగ్గలు నొక్కుకున్నారు. అతడినే యెత్తిపొడిచారు.

ఎవరేమనుకున్నా బసవరాజు పట్టించుకో కుండా తిరుగుతున్నాడు 'యి వ్యానిటీ డెవలప్' చేసిం దోమ డి.డి.టి. పౌడరు మీదే దిగంబర నాట్యం చేసేటట్లు.

అన్నిరకాల ఉద్యోగాలకు సిద్ధపడగల మనస్తత్వం అతనికి లేదు. తను కోరిన ఉద్యోగం వస్తేకాని చేరనంటాడు. ఆ ఉద్యోగాలు అతన్ని వరించాలనుకొని విడాకులిస్తున్నాయి. వరకట్నాన్ని నిరసించే యువతరం తప్పక నెలకు నెల కట్నాలు పుచ్చుకుంటున్నట్లు, అలాగే ఉద్యోగాలకు ఫలానా అర్హతలుండాలనే నిర్ణయాలున్నా 'రెకమెండేషన్' లేనిదే ఆ ఉద్యోగాల నియామకం జరగదు. అందుచేత సదరు ఉద్యోగాలకు బసవరాజు సరిపడినా, ఉద్యోగ కన్యను వరించే ఆర్థికసోమతు, బసవరాజుకు లేకపోవడంవల్ల అతను అసమర్థుడవుతున్నాడు.

'ఎందరో యెందుకూ పనికిరానివాళ్లు ఉద్యోగాలు సంపాదిస్తున్నారు, ఏమిటో నా బ్రతుకే యిలా అయింది' — నాలుగు రోజుల కొకసారి యేదో ఒక సందర్భంలో తల్లి దగ్గరో, తండ్రి దగ్గరో బసవరాజు

వాపోతూనే వుంటాడు.

'ప్రస్థానం అలా యిరవకు వస్తుంది. కాలం కలిసివస్తే యేదీ ఆగదు ధైర్యంగా ఉండాలి' - తల్లీ తండ్రీ బసవరాజును బుజ్జగించి, ధైర్యం చెపుతూనే వున్నారు.

'మావయ్య ప్రయత్నిస్తాడేమో మద్రాసు వెళతాను'—ఒకనాడన్నాడు బసవరాజు.

'మన రాష్ట్రంలో రాలేదుకాని —తమిళ నాడులో యేం వస్తుందిరా! పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు' — అన్నాడు తండ్రి

అదీ నిజమే— తమిళనాడులో 'జాబ్' రావాలంటే ఆ రాష్ట్రంలో చదివినవాడై వుండాలి. అందులో ఈ మధ్య అక్కడ ఆంధ్రులకంత ప్రాధాన్యం యిస్తున్నట్లు లేదు కొన్ని కాలేజీలలో తెలుగే తీసేస్తామనుకుంటున్నారట భాషా ప్రయుక్త రాష్ట్రాలు నెత్తికి కొరివవుతాయనుకుంటే అసలు యేర్పాటు చేయకపోదురేమో!

మద్రాసులో ఉద్యోగం చేస్తున్న బసవరాజు మేనమామ విజయవాడ బదిలీ అయి వచ్చిన మూడు నెలలకు వుత్తరం వచ్చింది.

'మద్రాసు రావడమైతే దూరమని వంక పెట్టావు. పదిబారల్లో ఉన్నాం, ఒక్కసారి రాకపోతే యెలా? అంతకంతకు మన మధ్య రాకపోకలు తగ్గిపోతున్నాయి. ఇక యిలా అవకూడదు, అందుచేత బసవరాజును పంపండి.'

మేనమామ రాసిన వుత్తరం బసవరాజును ప్రేరేపించింది. కాని పరిస్థితులు అనుకూలించక విజయవాడ వెళ్లలేదు. పదిరోజులతర్వాత మరొక ఉత్తరం వచ్చింది.

'డిగ్రీపట్టుకొని ఆ పల్లెటూర్లో కూర్చుంటే యేంలాభంలేదు. అంచేత వెంటనే పంపండి. ఇక్కడేమైనా ప్రయత్నిస్తాను.'

ఈసారి మేనమామ రాసిన ఉత్తరం బసవరాజులో పట్టుదల పెంచింది. విజయవాడ వెళ్లాలనే తపన బయలుదేరింది. దానితోడు బసవరాజు పంపిన చిత్రం ఒకటి ప్రసిద్ధవారపత్రిక ప్రచురించింది. సదరు పత్రికవారు పంపి పారితోషికంతో విజయవాడ వెళ్లాడు. మావయ్యతో విజయవాడలో గడపడం సరదాగా వుంటుందనుకున్న బసవరాజు ఆశ నిరాశ అయింది. సదరు మావయ్య ఆఫీసు పని మీద హైదరాబాదువెళ్లి రెండురోజులైంది. ఇంకోవారానికి కాని రాడు.

చిన్నతనంలో మావయ్యదగ్గర చనువా వుంది. ఇప్పుడు అత్తయ్య దగ్గర కొంచెం సిగ్గుపడుతున్నాడు. స్నేహంగా బసవరాజు మొహమాటస్తుడు అయినా మేనత్త ఆప్యాయంగానే చూసింది. పిల్లలు బావ వచ్చాడని చంకలెగరవేశారు అసలు పట్నవాసపు పిల్లలకు చుట్టాలొస్తే గొప్పగా వుంటుంది.

గుట్టుగా సంసారాలు చేసుకొనే మధ్య తరగతి సంసారాలవాళ్లు పట్టణాల్లో పిల్లల కోర్కెలు తీర్చడం చాలా కష్టం. చుట్టాలొచ్చినప్పుడు వాళ్లతోపోవచ్చుననే ఒక ఊహ వాళ్లకుంటుంది. అలాగే బసవరాజుతో మేనమావ పిల్లలు విజయవాడ తిరగసాగారు వాళ్లతో కొంచెం యిబ్బందిగా వున్నా బసవరాజు మొహంమాటంచేత యేం అనలేకపోతున్నాడు. రోజూ సాయంత్రం పార్కు కెళ్తున్నాడు. కూడా పిల్లల్ని తీసుకుపోతున్నాడు. వాళ్లు అవీ యివీ కావాలంటే కొనిస్తున్నాడు. జేబులో డబ్బులు నాలుగూ అయిపోయాయి. మావయ్య కాంపు పొడిగించినట్లు లెటరు వ్రాశాడు. బసవరాజు గుండెల్లో బండ రాయి పడింది. అయినా చిరునవ్వుతోనే మసులుతున్నాడు. అన్నప్పుడూ చిరునవ్వు మంచిది కాదని అప్పుడనిపించింది అతనికి.

'ఈ ప్రయివేటు ఉద్యోగాలింతే నాయనా! అందుకని నీవు గవర్నమెంటు ఉద్యోగంలోనే చేరు. పదింటికి వెళ్లి, సాయంత్రం నాలుగు కాకుండా యింటికి వచ్చే అవకాశముండే 'జాబ్'లోనే చేరు—చూశావా మీ మావయ్య ఉద్యోగం' వోనాడు మేనత్త భోజనాలదగ్గర బసవరాజు కుపదేశించింది.

మేనత్త యిచ్చిన ఉచిత సలహాకు లోపల నవ్వుకున్నాడు ఉద్యోగాలే కష్టంగా వున్న యీ రోజుల్లో సుఖమైన గవర్నమెంటు ఉద్యోగమంటే మాటలో పనా? అదీ గాక ఒకరికి అమ్ముడుపోయాక కష్టమేమిటి? సుఖమేమిటి? వాటిని మరిచిపోయే ఉద్యోగంలోకి రావాలి.

విజయవాడలో వున్న నాలుగు రోజులు జాలీగా గడపాలనుకున్నాడు, కాని యిదేం ఖర్మమో లోటు బడ్జెట్. మావయ్యుంటే యింత బాధుండకపోను.

డబ్బు విలువ బాగా తెలిసింది బసవరాజుకు, ఇంటిదగ్గర వున్నప్పుడు సుష్టుగా భోజనం చేసి, రూపాయో, అర్ధో తల్లి దగ్గర తీసుకోవడం తిరగడం—అందులో పల్లెటూర్లో పెద్ద ఖర్చేం కాదు, మరి విజయవాడలోనో...

ఇది విజయవాడ కాదు — ఆంధ్రాలో చిన్న అమెరికా, రూపాయి కాగితాలు ఉల్లిపాయి పొరల్లా యెగిరిపోతున్నాయి.

ఏమీ తోచక ఆనాళ సాయంత్రం పిల్లలు యింకా స్కూలునుంచి రాకుండానే షికారు బయలుదేరాడు. గతుకుల యేలూరు రోడ్డు మీద నడిచి, సెంటర్‌లోకి మళ్లాడు, రోడ్డెలావుందో తెలియకుండా జనం. రంగు రంగుల అలంకారాలతో వయారుబు నడిచిపోతున్నారు. ఎవరి పనుల్లో వారు హడావిడిగా వున్నారు. ఆ గడ బిడనుండి తప్పుకొని నరాసరి పార్కులోకొచ్చి కూర్చున్నాడు అది పేరుకు పార్కే కాని పార్కుకుండాల్సిన కనీసపు లక్షణాలు లేవు, ఉన్నదల్లా ఒక్కటేచుట్టూ గోడ. లోపల సంస్కారం లేకుండా పెరిగిన గడ్డి మరి విజయవాడ పార్కులలా వుండాలేమో! లేకపోతే విజయవాడకు ప్రత్యేకత లేదు.

పల్చ పల్చగా జనం పార్కు పచ్చికలో కూర్చుంటున్నారు. ఈ వారం రోజుల్లోనూ బసవరాజుకు ఆ పార్కు బాగా పరిచయమైంది. మామూలుగా తను కూర్చుంటున్న చోటులోకొచ్చి కూర్చున్నాడు బసవరాజు. పిల్లలు ఆటలాడు తున్నారు, రోజా వచ్చే ప్లీడర్‌గారూ, సాహెబ్ వచ్చి రాజకీయాల్లో కీచులాట ప్రారంభించారు, ఎదురుగావున్న 'లక్ష్మీజనరల్‌స్టోర్స్' మేడ మీద ఖరీదైన కోకలు అటు యిటు తిరుగుతున్నాయి. ఆ కోకల తాలూకు ఆడవాళ్ల చేతుల్లో 'వ్యానిటీ బాగ్'లు అందని అదృష్టంలా ఊగిసలాడు తున్నాయి. అవన్నీ రోజూ బసవరాజు చూస్తున్నవే. రోజుకొక కొత్త ఆనందం ఆపాదించుకుంటున్నాడంతే. ఇంతలో అతని ప్రక్కనే నల్లగా, పొడుగ్గావున్న యువకుడు వచ్చి కూర్చున్నాడు. తన వైపే చూస్తున్న బసవరాజును అతనూ చూశాడు. చిరునవ్వు నవ్వాడో లేదో కాని నవ్వినట్లని

## దాటలేని పద్ధతి

పించింది.

పదేళ్ల కుర్రాడు బసవరాజు దగ్గర కొచ్చాడు. మాసిన కాకీ నిక్కరు, బాగా మాసిన గళ్ల చొక్కా వేసుకున్నాడు. శరీరం బలంగానే వుంది. జుట్టు మాత్రం చిందర వందరగా రేగిపోయింది.

'అగ్గిపెట్టె యివ్వండి సార్!'—ఆ కుర్రాడు బీడీ నోట్లో పెట్టుకుంటూ అడిగాడు. 'ఉందా' అని కాదు 'యివ్వండి' అంటున్న ఆ కుర్రాడి ధైర్యానికి, తెగింపుకు ఆశ్చర్యం వేసింది. కాలేజీలో చదివిన నాలుగేళ్లలోనూ యెప్పుడూ అగ్గిపెట్టె జేబులో పెట్టుకోవాల్సిన అవసరం లేకపోయింది బసవరాజుకు.

'లేదు —

'హాష్! అగ్గిపెట్టె లేదా? సూటూ బూటూ వేశారు'—హేళనగా అని ఆ కుర్రాడు ప్రక్కనున్న నల్ల యువకుని వైపు వెళ్లాడు. బసవరాజు తన బట్టలు చూసుకొన్నాడు. కాటన్ పాంట్, కాటన్ షర్టు, హవాయి స్లిప్పర్స్—యివి తన దుస్తులు. అవి ఆ కుర్రాడికి సూటూ బూటూ నన్నమాట! ఇలా ఆలోచిస్తున్న బసవరాజుదగ్గరగా నల్ల యువకుడు జరిగాడు.

'ఇంత కుర్రాడున్నాడు — చూడండి యిప్పుడే యిలా కాలుస్తుంటే యేమయి పోతాడంటారు—మనం ఆ వయస్సులో యిలా కాల్చామంటారా?'—నల్ల యువకుడు దూరంగా నిలబడి బీడీ కాల్చుకుంటున్న పదేళ్ల కుర్రాడినీ, బసవరాజునూ మార్చి మార్చి చూస్తూ అన్నాడు.

వారం రోజులనుండీ యీ మహానగరములో, యీ పార్కులో యింతవరకూ తన నెవరూ పలకరించలేదు.

ఈ కాలం కుర్రకారు గురించి అలాంటి భావాలు బసవరాజుకు ఉన్నాయి. అదే ఆ యువకుడు వెలిబుచ్చాడు. కుర్రకారు పాడైపోయారన్నట్లు తలూపాడు బసవరాజు.

'బొత్తిగా భయం, భక్తీ లేవు సార్! బళ్లోకి వెళ్లమని యింట్లో పంపిస్తారు, వీళ్లిలా పార్కులూ, హోటళ్లూ సినిమాహాళ్లూ తిరుగుతుంటారు. ఈమధ్య ఈ సైజు కుర్రాళ్లు బ్రాకెట్‌కూడా ఆడుతున్నారు, ఇలాంటి పిల్లల భవిష్యత్తు యేమిటి?'—ఆ యువకుడు గుక్క తిప్పుకోకుండా చెప్తున్నాడు.

'ఇలాంటి పిల్లల చేతుల్లో ఈ దేశం భవిష్యత్తెలా ఉంటుందంటారు?'—బసవరాజు ప్రశ్నించాడు.

'ఏమిటో మీ పిచ్చి కాని యిప్పుడు పాలిస్తున్నవాళ్లు కుర్రాళ్లటండీ! ఇంతకన్నా యేం పాడు కావాలి. కుక్క చింపిన పుల్లాకు మనదేశం. యిక ముందు మనం చింపుకొనే కంచమే అవుతుంది ఈ దేశం. ఉదాహరణకు తెలంగాణా గొడవ యేమిటి చెప్పండి.'

'నిజమే—ఇది కాల ప్రవాహం. ఆ—మీరేం చేస్తుంటారు?'—ఇంకా మాట పొడిగిస్తే రాజకీయంలోకి పోతాడేమోనని బసవరాజు ప్రసంగాన్ని మళ్లించాడు.

'యమ్. బి. టి. లో క్లార్కుగా పని చేస్తున్నాను, మరి మీరు?'

'తిని తిరుగుతుంటాను. డిగ్రీ అనే జోలి చేతిలో పెట్టుకొని యెక్కే ఆఫీసు, దిగే ఆఫీసు. ఉద్యోగ భిక్ష పెట్టేవారే లేరు. భిక్షాటనానికి రికమెండేషన్ కావాలి మరి.'

బసవరాజు యీ మాటలు హాస్యంగా అన్నాడన్న మాటేగాని అవి అతను లోపల పడుతున్న బాధకు నిదర్శనాలు.

ఏడుపును, బాధను హాస్యంగా మార్చి వెలిబుచ్చడం ఈ శతాబ్దపు 'ఫాషన్ల'లో ఒకటి. ఆ యువకుడు నవ్వాడు. తనకు యిద్దరు తమ్ముళ్లనీ, ఒక చెల్లెలనీ, విజయవాడకు దగ్గర పల్లెటూరనీ చెప్పాడా యువకుడు.

కాకినాడలో చదువుకున్నాననీ, కాకినాడ సమీపంలోని గ్రామం నివాసమనీ బసవరాజు చెప్పాడు. ఫలానా ఫలానా కులం అనే పేరు మాత్రం యిద్దరూ లోపల అనుకున్నారు. నేటి యువతరాన్ని తనలో అనుకొనే అంశాలే యెక్కువ. నాటకాలలో చాలా మంది నటులకు చాలా తక్కువ సందర్భాల్లోనే స్వగతాలుంటాయి. అందుకు భిన్నం నేటి యువతరం. ఇదొక నాగరికతా భాగం.

'ఉద్యోగం చేస్తున్నారు కదా! పెళ్ళి చేసుకోలేదా?'

చిలవలు పలవలుగా సాగిపోతున్న ప్రసంగానికి మూలం నిర్మించే ఆలోచనలో బసవరాజు ఉడిగాడు.

'ఈ కాలం అమ్మాయిలమీద నాకు నమ్మకం లేదండి. ఇంతోటి నూట యాభయి రూపాయల జీతంతో గడవడం కూడా కష్టం'—

సామాన్య మధ్యతరగతి యువతరం ఈనాడనుభవిస్తున్న వేదనే అతనూ పడుతున్నాడు.

కోరికలు రేపే వయస్సు, సరిపడని జీతాలతో సతమతమవుతూ నేటి యువతరం పెళ్ళి మీద భయం పెంచుకుంటోందేమో ననిపిస్తుంది.

'అవునండీ! అమ్మాయిలు కూడా నాగరికత అంటూ దుబారాతనాన్ని అలవాటు చేసుకుంటున్నారు. సభ్యతా, సంస్కారం అనే పేర్లే కాని ఆచరణలో అవి కనబడవు. అసలు మన మేమిటనే ధ్యాస స్త్రీ పురుషులలో తగ్గి 'వ్యానిటీ'లో కొట్టుకు పోతున్నారు. అందుకే యీ దుర్దశ'— బసవరాజు నిగ్రహంగా, నిదానంగా అన్నాడు. అతను చెప్తున్నంతసేపూ ఆ యువకుడు ఆశ్చర్యంగా విన్నాడు. బసవరాజు వాగ్ధాటి అలాంటిది.

'అసలు 'కారక్టర్'మీద నమ్మకం లేదు' ఆ యువకుడు పెదవి విరిచాడు.

'అలా 'జనరలయిజ్' చేయకండి. మంచీ చెడూ రెండూ ఉన్నాయి అందరిలో'

ఆ యువకుడు కొంచెంసేపు మాట్లాడలేదు. తరువాత అతడే అన్నాడు.

'ఇంకా మీ హాబీలేమిటి?'

'బొమ్మలు వేస్తుంటాను. ఈ మధ్య పత్రికలో నాగరిక యువతి చిత్రం వేశాను చూసే వుంటారు.' బసవరాజు చిన్నగ నవ్వాడు.

'ఓహో ఆ కటింగ్ వుందా!'—

'ఇంటిలో పెట్టి వచ్చా. రేపు తెస్తాను, రేపు వస్తారుగా'—

'ఆ — ఆ! మీకోసమైనా తప్పక వస్తాను. ఈ వూరొచ్చి మూడు నెలలైంది. మీలా మనస్సు విప్పి మాట్లాడిన వాళ్ళే లేరు'—

'నేను మాత్రం వారం రోజుల్నుంచి యిక్కడకు వస్తున్నాను. ఎవ్వరూ పలకరించలేదు. ఎవరి గురించి పట్టించుకోక

పోవడం పట్టణాలకే చెల్లింది లెండి'—

ఇద్దరూ నవ్వుకున్నారు. ఆ నగరంలో తనను ఎవరు పలకరిస్తారు? ఎందుకు పలకరిస్తారు? అయినా ఎవరో ఒకరు పలకరించాలనే తపన బసవరాజుది.

'ఇవాళ కలుసుకున్నాం. మన స్నేహం యిలాగే పెరగాలి'—ఆ యువకుడు ఊహా లోకాల్లో తిరుగుతూ అన్నాడు.

'తప్పకుండాను. ఈ రోజుల్లో బంధువులకన్న స్నేహితులే నయం. మంచి స్నేహితు ఉండాలి కాని' — బసవరాజు అన్నాడు.

'నిజం ఫ్రెండ్! నాకీ ఉద్యోగం మీ వంటి మంచి మిత్రుడువల్లే వచ్చింది — మంచి స్నేహితుడంటే జ్ఞాపకం వచ్చాడు— నా ఫ్రెండు ఒకడికి ఫిలిమ్ కంపెనీ వుంది. అందులో యేమైనా ఖాళీలున్నాయేమో ప్రయత్నిస్తాను'— ఆయువకుడు చిగిలి కళ్లను వింతగా కదిలిస్తూ అన్నాడు'

నిజంగా సినిమా పరిశ్రమలో చేరి నంత ఆనందం కల్గింది బసవరాజుకు. అందులో 'ఆర్ట్ సైడ్'లో శ్రమించి, ఉన్నత ప్రమాణాలు సాధించడానికి యీ కాలంలో సినిమా పరిశ్రమ ఒకటి అనే అభిప్రాయం బసవరాజుకుంది. కాని యే అవకాశం లేకుండా ఆరంగంలో చేరడం కష్టం. చేరినా మంచి 'ప్రొడ్యూసరో డిస్ట్రిబ్యూటరో?' అండగా నిలవకపోతే యెముగూ బొదుగూ ఉండదు. బసవరాజు తన అభిప్రాయం చెప్పాడు.

'మీరు మీ వూళ్లో కూర్చుంటే అవకాశాలు రావు మద్రాసు పోవాలి, ప్రయత్నించాలి' ఆయువకుడు బసవరాజు ఆలోచనను సమర్థించాడు కాని అతడి అలసతను నిరసించి, కర్తవ్యం వుపదే శించాడు.

'ఏ సోర్సూ' లేకుండా మద్రాసు వెళ్లడం, అక్కడ కూర్చుని యింటి దగ్గరనుండి డబ్బు తెప్పుకుని ఘనాగా తిరగడం నాకు చేతకాదు. అంత డబ్బూ లేదు'—

'అదీ నిజమేలెండి. అందుకే మా ఫ్రెండ్ కంపెనీలో ప్రయత్నిద్దాం'—

'ఇంక లేద్దాం! నా కోసం మావాళ్లు చూస్తుంటారు'—అని లేచాడు బసవరాజు.

# దాటలేనిపరిధి

ఎంత అదృష్టవంతులు—యింటిదగ్గర మీకోసం కూర్చునే వాళ్లున్నారు. మాలాంటివాళ్లకు హోటల్లో ఆప్యాయత ఖరీదుకు దొరుకుతుంది. అదీ రేషన్!— అంటూ యువకుడు లేచి పాంటు దులుపు కొని సర్దుకొన్నాడు.

'గుడ్ నయిట్! రేపు యిక్కడే తప్పక కలుద్దాం'—అని యిద్దరూ తమ తమ దారులు పట్టారు.

---




'పదివిముషాల పరిచయంతో బాగా సన్నిహితమైన అతడు బలహీనుడా? తను బలహీనుడా! రెండు బలహీనతలో, రెండు ఆశయాలో, కలిస్తే కాని యిద్దరిమధ్య స్నేహం జరగదు.

మరునాడు యిలాంటి ఆలోచనలతో బసవరాజు పార్కుకువచ్చాడు. జేబులో పెట్టుకొనివచ్చిన తను గీసిన బొమ్మ నాలుగైదుసార్లు చూసుకున్నాడు. నిము షాలు గడుస్తున్నాయి. అతను రాలేదు. రోజుచూసే దృశ్యాలమీద యివాళ అతడి దృష్టి లేదు. ఆ యువకుడు రావాలనే ఆశ తప్ప మరొకటి చూడాలనే ధ్యాస లేదు. కొంత సేపటికి ఆయువకుడు 'టకప్' చేసుకొని వచ్చాడు.

'హలో ఫ్రెండ్'—అన్నాడతను.

'హలో'—విష్ చేశాడు బసవరాజు.

'మీరే ముందు వచ్చేశారే!'

'సాయంత్రం యెప్పుడవుతుందా? అని కాచుక్కూర్చున్నాను. కాగనే వచ్చేశాను.'

'ఫ్రెండంటే అలాగుండాలి—సినిమాకు వెళదాం'—యువకుడు కూర్చోకుండానే అన్నాడు.

'ఇంట్లో చెప్పలేదు.'

లోపల సినిమాకు వెళ్లాలనియున్నా జేబులో డబ్బులు లేకపోవడంవల్ల బసవరాజు తప్పించుకోవాలని అన్నాడు.

'ఏంటి ఫ్రెండ్! మీరేం చిన్నపిల్లలా! ఇంక డబ్బుగురించి ఆలోచించకండి— మా ఫ్రెండ్ పిక్చర్ ఆడుతోంది. పాస్ తీసుకువచ్చాను—లెండి. 'లేట్' అవు తుంది'—యువకుడు తొందర చేశాడు.

జేబులోని బొమ్మ జేబులోనే వుండి పోయింది. అది చూపించాలనుకున్నా, చూపించే ధైర్యం చేయలేక పోయాడు బసవరాజు. ఆ యువకుడూ బొమ్మ గురించి ప్రశ్నించలేదు. గతం గతమే— ప్రస్తుతం అనుభవించు. నిన్నటి మాటలు యివాళ యెందుకు? అనే మనస్తత్వం ఆ యువకుడిది అనుకున్నాడు బసవరాజు.

'ఇంకా ఆలోచనే! లెండి'—'అని అతడు బసవరాజు చేయి అందుకొని లేపాడు. ఇద్దరూ రిక్షాయెక్కారు.

రిక్షాకు యివ్వడానికికూడా డబ్బులు లేవు. కెళ్లి వేసుకున్నా యివ్వడానికి పది పయిసలు లేవు. అలాంటి పరిస్థితిలో

ఫ్రీగా సినిమాకెళ్ళడమంటే బసవరాజుకి బాధే. పైకి గంభీరంగా, ఆనందంగా కన్పడుతున్నాడంతే.

రిక్షా మువ్వల చప్పుడు చేసుకుంటూ ముందుకు సాగుతోంది. సాయంకాలం విసిరిన ఊదా రంగులో నగరం వింతగా మెరుస్తోంది. రోడ్డుమీద నడిచిపోతున్న అమ్మాయిల గురించి అతడేదో చెప్తున్నాడు. బసవరాజు పరధ్యానంగా వింటున్నాడు.

గుంటూరులో తను చదువుకొనేటప్పుడు అక్కడి హాస్పిటల్ నర్సులతో తనకు పరిచయముండేదనీ, యిప్పటికీ వాళ్ళు తనంటే పడి చస్తారని, మారేజీకన్న యిదే బాగుందనీ ఆయువకుడు గర్వంగా చెప్పుకుంటుంటే బాగుండదని బసవరాజు నవ్వాడు. అదీగాక అతనిప్పుడు అతని చేతిలో వున్నాడు. అతని పరిధిలోనే కొంచెం సేపుండాలి. అంకెకంతకు శ్రుతి మించుతున్న అతని వాగుడుకు బసవరాజు బుర్ర తిరిగిపోతోంది.

స్త్రీలంటే కొన్ని నిర్దిష్ట అభిప్రాయాలున్న మనిషి బసవరాజు. సంఘంలో స్త్రీకి ప్రత్యేక రక్షణ, గౌరవం వుండాలనే ఆలోచన అతనిది. నేడు ఉద్యోగాల పేరుమీద ఆ స్త్రీలనుభవిస్తున్న సుఖశాంతులు గురించి బేరీజువేసి బసవరాజు భయపడతాడు. ఇతరదేశాల్లో యేమో కాని యీ దేశంలో స్త్రీలు వుద్యోగాలకు రావడం వల్ల వారి గౌరవమర్యాదలు పాడుచేసుకున్నవారేకాక, నిరుద్యోగసమస్యకు కొంత బాధ్యులవుతున్నారనే వాదన బసవరాజుది.

ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వుద్యోగాలకొచ్చే స్త్రీలను పరిషత్తు ప్రెసిడెంట్ల దగ్గర్నుంచి, అవకాశం వున్న ప్రతివాడు లొంగదీసుకోవడం, లొంగకపోతే వుద్యోగం ఊడకపోవడం చేస్తున్నారీ రోజుల్లో. ఇలాంటివి ఈ సమాజం సుస్థిరతకు భంగమనే దృఢనిశ్చయం గలవాడు బసవరాజు.

హాస్పిటల్స్‌లో నర్సులుగా పనిచేసే వాళ్ళను అవసరాలు తీర్చుకొందుకు వాడుకొని వాళ్ళనుగురించి బయట హాస్యంగా చౌకబారుగా మాట్లాడేవాళ్ళంటే అసహ్యం, పగ వున్నాయి బసవరాజుకు. కాని అతడి అభిప్రాయాలు వెలువరిస్తే పరిహసిస్తారు.

# దాటలేని పరిధి

పెద్దగా ఛాందసుడని నిరసిస్తారు. అందుకని సామాన్యంగా బసవరాజు అలాంటి ప్రసంగాలు తేడు. అలాంటి మనుష్యులతో మాట్లాడడు. అందుకే అతని పరిధి ఈ శతాబ్దిలో చాలా చిన్నది.

నిన్న పార్కులో ఈ కాలం అమ్మాయిలమీద, వాళ్ళ కారెక్టర్‌మీద నమ్మకం లేదన్న పెద్దమనిషి యితడేనా? అనిపించింది బసవరాజుకు. తన మనస్సునుబట్టి, తన అనుభవాలనుబట్టి లోకాన్ని చూసి, విమర్శించడం మనిషి బలహీనత. బసవరాజు వింటూ కూర్చున్నాడు.

'మీరుకూడా యిక్కడ 'జాబ్' చూసుకోండి—ఇద్దరం ఒకేరూములో హాయిగా గడపవచ్చు'—యువకుడు ఆశగా అన్నాడు.

'తప్పకుండాను'—

నీలాంటివాడితో నాకు సరిపడదు అని నిక్కచ్చిగా చెప్పలేక బసవరాజు ముక్తసరిగా అని మందహాసం చేశాడు.

ఇంతలో హాలు రానేవచ్చింది ఆ యువకుడు రిక్షా డబ్బులిచ్చి మానేజర్ దగ్గరకు వెళ్ళాడు, తిరిగి అతడు వచ్చేవరకు బసవరాజు తన అసహాయతను పరిశీలించి. యింట్లో అత్తయ్యవాళ్ళు యేమనుకుంటారోననే ఆలోచిస్తుండి పోయాడు. పదినిముషాల్లో అతడు తిరిగివచ్చాడు, బసవరాజును తీసుకొని 'బాల్కనీ' లోకి వెళ్ళాడు. తమ వెనకాముందూ 'అరిస్టోక్రాటిక్' లేడీస్ అండ్ జంటిల్‌మన్ కూర్చున్నారు. అందరూ అధునాతనంగా అలంకరించుకున్నవాళ్ళే. తమప్రక్క కూర్చున్న భర్తల చెవుల్లో మధ్యమధ్య గుసగుసలాడుతున్నవాళ్ళే. అదొక ఆనందం. ఆ ఆనందం మరొకచోట యెలా వస్తుంది. కష్టంలో భాగం పంచుకోవడం వేరు, సుఖంలో యే అసూయ లేకుండా సుఖం పంచుకోగల భాగస్వామి భార్య ఒక్కతే. స్త్రీకి భార్యగా వుండే అధికారం గౌరవం అది

'మాడు ఫ్రంట్! ఆవిడ వాళ్ళు బన్ రొట్టెలాగుంది' — యువకుడు బసవరాజు చెవిలో అన్నాడు. బసవరాజు యిబ్బంది పడ్డాడు. ఇలాగే పిక్చర్ నడుస్తున్నంత సేపూ యువకుడు కామెంట్స్ విసురుతున్నాడు.

సభ్యసమాజంలో మసలడం ఆ యువకుడికి చేతకాదు. అతడితో కూర్చోవడం బసవరాజుకు బాధగానే వుంది. బట్టలు షోకుగా వేసుకోవడంలోనే నాగరికత ఇమిడింది కాని, మానసిక సంస్కారాలు కొందరికే పరిమితమయ్యాయి.

ఇంటర్‌వెల్ అయింది. లైట్లు వెలిగాయి. బసవరాజు హాలంతా కలయజూశాడు. ఒకే వెరైటీ. ఒకే ఆనంద సాధనం. ఆ ఆనందాన్ని అందరూ సమంగా ఆస్వాదించగలరా అంటే ఆయా మనుష్యుల మానసిక పరిణతి మీద ఆధారపడి ఉంటుంది. హాలులో మనుష్యుల ఆర్థిక అంతస్తులు వేరు, మానసిక అంతస్తులు వేరు

నలభై అయిదు పైసల టికెట్ వాళ్ళలో విస్తృత జ్ఞానం వుండొచ్చు, బాల్కనీలో యిమిడి కూర్చునే వస్త్రాలంకారానికి ఆ సంస్కారం వచ్చేంత జ్ఞానం వుండకపోవచ్చు. టిక్కెట్టు కొనుక్కొనుకుండే స్తోమతు సభ్యసమాజంలో మసలేందుకు లేనివాళ్ళ కొందరు ఎంతఘోరం? మానసిక వికాసమున్నవాళ్ళంతా యేకమైతే!—బసవరాజు ఆలోచనలు 'ఫాన్'లా, దీపం చుట్టూ పురుగుల్లా పరిభ్రమిస్తున్నాయి. పురుగులు తిరగడానికి ఆధారం దీపం. 'ఫాన్' తిరగడానికి విద్యుత్తు. ఒకటి కోరిక మరొకటి ధర్మం.

బసవరాజుకు ఆలోచించడం ధర్మం: అతని ఆలోచన మనిషి ఆధారంగా పరిభ్రమిస్తుంది.

ఆ యువకుడు మాత్రం అమ్మాయిల మీద, వయ్యారుల యౌవ్వన సోయగాల మీద 'కామెంట్స్' విసురుతున్నాడు. బసవరాజు తప్పక విని నవ్వుతున్నాడు. (బాధగా)

కొంచెం లావుగావున్న ఆమె పిరుదులు తిప్పుకుంటూ 'లైన్' దాటి వస్తోంది. బసవరాజు కాళ్ళు లోపలకు ముడుచుకున్నాడు. యువకుడు ఆమెను దగ్గరగా రానిచ్చి, గిరగిర వలయాలు తిరుగుతున్న ఆమె పిరుదులకు—తగిలేలా కాళ్ళు ముందుకు చాచాడు. ఆమె—యిబ్బందిగా చూసి ముందుకు పోయింది. అదే క్రింది తరగతిలో ఐతే సాచి కొడుతుంది. మరిక్కడ సభ్యతలేక అడ్డు.

— 'తిండి కొంచెం తగ్గించాలి — శేష

పోతే 'యెక్సర్‌సైజు' చేయాలి!—యువకుడు 'జోక్' వేశాడు. ఈ మాట విన్న యిద్దరు ముగ్గురు కుర్రాళ్లు—'బ్రహ్మాండం గురూ!' అని పకపక నవ్వారు 'కోరస్'గా.

స్త్రీని గౌరవించాలనే నాగరికులూ, విద్యార్థులూ యిలా స్త్రీని అవమాన పరచడంలో అర్థం యేమిటన్నట్లు బసవరాజు చూశాడు.

మొత్తానికి సినీమా పూర్తయింది. ఇద్దరూ బయటపడ్డారు.

'మీరేం హుషారుగా లేరే!—ఇంట్లో చెప్పలేదని బాధపడుతున్నారా? మీ పద్ధతేం నాకు నచ్చలేదు. 'గ్రాడ్యుయేట్' అదీ గాక 'ఆర్టిస్ట్'—'డేరింగ్ నేచర్' కావాలి. ఎదురుగా శృంగార సామగ్రి వున్నప్పుడు నోటినిండా కీర్తించాలి' — యువకుడు గబగబ అంటున్నాడు. బసవరాజు ముఖంలోని మార్పులు యువకుడు గుర్తించలేక పోతున్నాడు. చీకటిలో దీపాలు గుడ్డిగా వెలుగుతున్నాయి. బసవరాజు మౌనంగా నడుస్తున్నాడు.

'నేను యిలా వెళతాను. రాత్రి నిద్ర పట్టడానికి యింతకన్న సాధనం లేదు. రేపు 'పార్కు'లో కలుద్దాం! గుడ్ నైట్!' — శరీర సుఖాలు ఖరీదుకు దొరికే పేటకు దారితీస్తూ యువకుడు మందహాసంతో మలుపు తిరిగాడు.

శని వదిలిందని నిట్టూర్చాడు బసవరాజు. జేబులో డబ్బులేట్లేవు. ఆకలి వేస్తోంది. ఇంటికి చేరితే భోజనం చేయొచ్చు, కాని నడిచి వెళ్లాలి. 'ఉసూరో'మంటూ యింటికి చేరేసరికి అత్తయ్య మావయ్య వీధి గుమ్మంలో వున్నారు, బసవరాజుకోసం యెదురు చూస్తూ.

'ఏమిరా! ఎక్కడికి పోయావ్? ఈ వూళ్లో 'రాష్ డ్రైవింగ్' —'యాక్సిడెంట్స్' తరుచుగా జరుగుతుంటాయి. నే నెంతో 'యాంగ్జైటీ' 'ఫీ'లవుతున్నాను.'

మావయ్య యెంతో ఆప్యాయంగా అడిగాడు.

'కాలేజీఫ్రెండ్' ఒకడు 'మెడికల్ రిప్రజెంటేటివ్'గా పని చేస్తున్నాడు, ఇవాళ కాంపు కొచ్చాట్ట యిక్కడికి — సెంటర్లో కనబడి 'పిక్చర్'కి లాక్కుపోయాడు. చెప్పే 'టైం'లేక పోయింది—సాయంత్రం వచ్చావా?' అన్నాడు బసవరాజు మామూలు ధోరణిలో, యాక్సిడెంటల్‌గా జరిగిన సంఘటనను—యాక్సిడెంటల్ అబద్ధంగా మార్చి.

'భోజనానికి తీసుకురాక పోయావా?'—అత్తయ్య అంది.

బసవరాజు గుండెల్లో రాయి పడింది. 'యాక్సిడెంట్స్' 'అకేషనల్'గా కాక 'యూజువల్'గా జరిగే విజయవాడ గాలి వంట బట్టింది. ఒక అబద్ధం ఆడినవాడు అబద్ధాల వలను సులభంగా అల్లగలడు.

'లేదత్తయ్యా! వాడు రాత్రి బండికి వెళ్లిపోతాడు'—బసవరాజు అన్నాడు.

'టిఫిన్ గట్టిగా పడిందా?'—

'టిఫినేం ఖర్మమే—భోజనం చేసే వుంటారు. ఏరా చేశావా? చేస్తావా?'—మావయ్య అన్నాడు.

ఉన్నతంగా ఊహించి ఒక స్నేహితుణ్ని గురించి చెప్పాక యిలాంటి చిన్న సందర్భంలో నిజం చెప్పేయడం బాగుండదు కనక బసవరాజు మరొక అబద్ధమాడాడు— 'భోజనం చేసి, వాడిని స్టేషన్లో దిగబెట్టి, మీరు కంగారు పడుతుంటారని వచ్చేశాను.'—

'అందుకే యింత ఆలస్యమయింది. పడుకో? పొద్దుటే మాట్లాడుకుందాం!'— మావయ్య అన్నాడు.

కాళ్లే కాకుండా కడుపుకూడా పీకుతుండగా గ్లాసుడు మంచినీళ్లు త్రాగి మంచంమీద వాలాడు బసవరాజు.

ఏమిటి? ఆ యువకుడితో తనంత 'క్లోజు'గా తిరిగాడు. అయినా మనస్సు కలవలేదు. అతడు మాత్రం తనతో యెందుకు సన్నిహితమయాడు? ఏమైనా యింక ఆ మనిషి కనబడకూడదు.

నలుగురితో స్నేహం చేసుకోవడం అతడికి 'వ్యానిటీ' తనకు స్నేహం ఒక పవిత్రానుబంధం. స్నేహం చేసుకోవాలనే తపన యిద్దర్నీ కలిపింది. దృక్పథాలు వేరు కావడంతో విడదీస్తుంది.

సమాజాన్ని వేటాడుతూ విమర్శించడం అతడికి సరదా. సమాజాన్ని అర్థం చేసుకుంటూ గౌరవించడం బసవరాజు ఆదర్శం. ఎవరి పరిధి వారిది. ఆ పరిధులు దాటి రాలేనివారు మరల కలుసుకోలేరు, కలుసుకోవాలనుకోరు. ఆ పరిధులగురించి తెలియనంతవరకు జరిగే సంఘటనలు 'యాక్సిడెంట్స్', సన్నివేశాలు 'వ్యానిటీ'లు అంతే!

# ప్రశ్నోత్సవం

..కె. రామలక్ష్మి..

**కె. ఎస్. వి జి. ఆర్, బొబ్బిలి**

అక్కయ్యా స్త్రీ పురుషుని అర్థం చేసుకున్నంత సులువుగా పురుషుడు స్త్రీని అర్థం చేసుకోలేదు కారణం?

ఇదేం ప్రశ్న చిట్టిచెల్లెలా? పురుషుడు స్త్రీని అర్థంచేసుకుందుకు ప్రయత్నిస్తే స్త్రీలకేఅనర్థం.

**ఎమ్, ఎస్, ఎన్. సాంబల్పూరు**

మీకూ పండితులకీ తేడా ఏమిటి వేడవ్?.

వయస్సు సార్!

**పి బి. ఎన్, హైదరాబాదు**

మీ కథల్లో, నవలల్లో ఎక్కువగా 'సరళ' అనే పేరు వాడుతూ ఉంటారు. మీకా పేరంటే అంత ఇష్టమా?

నే చదువు చెప్పే రోజుల్లో నా స్టూడెంటు 'సరళ' ఉట్టి కోతి. ఇప్పుడు పిల్లల తల్లి. అయినా అల్లరి మటుకు పెరిగిందే గాని తరగలేదు. [సరళా, దయచేసి ఈ జవాబు చదవకు సుమా!]

**ఏ. ఆర్. ఎన్, పత్తికొండ**

మనిషికి మనస్సు కావాలి. మనస్సుకి శాంతి కావాలి. ఈ రెండూ కావాలంటే ఏమిటి చేయాలంటారు?

మనిషిలా బ్రతకటం అలవాటవ్వాలి.

**జి. వి ఎల్, భీమడోలు**

నీకు నలుగురో ముగ్గురో అమ్మాయిలన్నావుకదూ? నాకుమాత్రం నలుగు రబ్బాయిలున్నారు. మీ అమ్మాయిలని మా అబ్బాయిలకిస్తే బాగుంటుంది కదా?

పెళ్ళిమాట్లైనా లేకుండానే ఏకవచన ప్రయోగం చేస్తున్నావు చిట్టితల్లీ. ఇంక నీతో వియ్యం కూడానా?!

**పి బి. ఆర్, సత్రగబ్బి**

ఏమండీ మూడు నిముషాలు సినిమా ఉందన్నా కూర్చునిచూసే ప్రేక్షకుడు మూడునిముషాల జాతీయగీతానికి లేచి వచ్చేయడానికి కారణం?

జాతీయతా భావంలేక. ఇలాంటివన్నీ ఒక రెంత చెప్పినా రావు. తమకి తాముగా—దేశగౌరవం,జాత్యాభిమానం, మొదలైనవి పెంపొందించుకోవాలి. అంతే. కట్టిపెట్టి నీతిబోధ చేస్తే తెంపుకు పోయి తిరగబడతారు! ఒదిలేస్తే— కనీసం తోచి విననైనా వింటారేమో

**యు. ఎస్. కె, బాలసోర్**

సోదరీ మీ పార్వతీ కృష్ణమూర్తి ఎక్కడికైనా వినోదయాత్ర చేస్తున్నారా ఏమిటి? కొంపతీసి అక్కడే స్థిరపడిపోరు కదా?'

సెకండ్ హనిమూన్‌లో ఉన్నారు! వస్తారెప్పుడో మీరు మీ లేఖలో కోరిన డాక్టరుగారి చిరునామాకోసం ప్రయత్నిస్తున్నా.దొరకగానే వ్రాస్తాను

**కె. ఎల్. ఎస్, ధర్మవరం**

సౌందర్యవతి అయిన స్త్రీకి మరింత అందమిచ్చేది ఏమిటి?

నన్నని చిరునవ్వు.

**జి. కె ఆర్, కాకినాడ**

మన దేశంలో విజ్ఞానం ముందుకు పోయిందా?

ఆఁ మా తిరువాయూరు రథాన్ని బుల్‌డోజర్‌తో తోయిస్తున్నంతశరవేగంగా[?]ముందుకుపోయింది.

**డి. వి ఎస్. పి బరంపురం**

మీ వారి అందమైన గెడ్డంవలన మీకుగాని, మీవారికిగాని లాభం ఉందా?

మీ వంటి వారి కళ్ళు పడుతున్నాయిగా! ఇక్కడ జెలసీతో చస్తున్నాను!

**బి. ఎస్, విశాఖపట్నం**

కాలానికి తట్టుకొని నిల్చింది సంప్రదాయ సాహిత్యం. మరి అభ్యుదయ కవిత్వం?

కాలం జరగనివ్వండి మరి!

**ఎమ్ కే. ఆర్, పిఠాపురం**

మీకూ ఇతర రచయిత్రుల జీవితానికీ తేడా ఏమిటి?

ఒకరి జీవితంతో పోల్చుకోకుండా నా జీవితం నేను హాయిగా గడపడమే— నా పద్ధతి.

**వై. ఆర్ ఆర్, జగిత్యాల**

భూమిపైగల మనిషిలాగే దేవుడు కూడా మనిషేకదా అతనికి జననం మరణం ఉండవా!

దేవుడి పేర్లెట్టుకున్న వాళ్ళని దేవుళ్ళనుకోవడం లేదుకదా తమ్ముడూ?!

**నాగరశ్రీ, ఆర్లగడ్డ**

శ్రీ శ్రీ విప్లవహింస గొప్పదా? గాంధీ అహింస గొప్పదా?

కాగితంమీద రెండూ గొప్పగానే ఉన్నాయి నాకు

శ్రీ శ్రీ కవిత్వానికి సరైన కొలబద్ద ఏదంటారు?

పాపులారిటీ.

**రాధిక, మడికొండ**

కలలే నిజమైతే?

తమరు మడికొండలోకాక మధురానగరిలో ఉంటారు.

**విజయరామ్ శ్రీకూర్మం**

సూటిప్రశ్నకు డొంక తిరుగుడు సమాధానమిచ్చే వారిని ఏమనాలండి రా—ల. గారూ?

చేతనైనవారని!

**జె కె. ఎల్ ఆర్, పాడికొండ**

పొలిటీషియన్ దేవుడైతే?

ప్రసాదం ఉండదు, హుండీ అసలే ఉండదు!

**ఎన్. వి ఆర్. విశాఖపట్నం**


ఏమండీ రామలక్ష్మిగారూ, ఈమధ్య నక్సలైట్ల ప్రవర్తన చూస్తుంటే డబ్బు సంపాదించడం అంత తెలివితక్కువ బుద్ధి తక్కువపని వేరొకటి లేదని, ధనార్జన ప్రాణ సంకటములాగున్నదని అనిపిస్తుంది.

కాని ఏం చేస్తాం? ఓసారి సంపాదించడం మొదలు పెట్టాక ధనార్జనలాంటి క్రానిక్ జబ్బు ఇంకోటి ఉండదు.

**జి వి. ఆర్, మద్రాసు**

'నాకూతురు చేయిపట్టకల్గిన వ్యక్తి పౌరుషంగా బ్రతుకుతూ, పెళ్ళాం ప్రాణాలు కొరుక్కు తినకుండా ఉంటే చాలు' అన్నారు. పౌరుషం, కొరుక్కు తినడం ఈ మాటలను వివరిస్తారా?

నిజంగా అర్థంకాకే అడుగుతున్నారా రమణగారూ, పౌరుషంగా అంటే— స్వంత ఆర్జనతో— కానికీ అర్ధకీ తండ్రిని అడగనివాడై ఉండాలని నా వూహ. ఇంకక 'కొరుక్కు తినడం'— 'నీ వాళ్ళేం పెట్టారేం?' అంటూ క్షణానికీ, అరక్షణానికీ, పిల్ల పుట్టింటివారిని దెప్పడం, చిన్నచూపు చూడడం అని నా ఉద్దేశ్యం. పెళ్లి చేసుకున్నందుకు ఎంత నోరు మూసుకుపడి ఉండాలన్నా పెళ్లి చేసేదాకా పెంచి పెద్దచేసిన తల్లితండ్రులని ఈనాడు అధికారం అందిపుచ్చుకున్నంత మాత్రాన అల్లుడి హోదాలో ఆడిపోసుకోవడం ఏ ఆడకూతురూ సహించలేదు. భార్యాభర్తల మధ్య అనేక చిన్నచిన్న, పెద్ద పెద్ద పేచీలకి యీ అర్థంతో దెప్పిపొడవడాలూ చిన్నచూపు చూడడాలూ— అని నా నమ్మకం. ●


తప్పక చూడండి
"నా జన్మభూమిని
కాపాడేందుకు
సర్వదా నేను సిద్ధమే"
దేశవిద్రోహులకు తగిన
గుణపాఠం చెప్పిన
సాహసవీరుని గాథ !!!
టి.సి.యస్.పిక్చర్స్
జన్మభూమి
నిర్మాత: టి.సి.సుబ్బన్న
దర్శకత్వం: జి.విశ్వనాథం
రచన: జి.కె.మూర్తి B.A.
సంగీతం: కోదండపాణి
కెమేరా: గోపాలరావు
ఆంధ్రా: జయశ్రీ, నైజాం: ఉషా
KALAKAR

# నాయిక పాత్రలో గీతాంజలి

'పిల్లాలు' చిత్రంలో గీతాంజలి కథా నాయికగా నటించి మెప్పించింది. అయినా, ఆమెను ఏ నిర్మాత హీరోయిన్‌గా బుక్ చెయ్యలేదు. ఉపనాయికగానో, హాస్య నాయికగానో వేషాలు వేసి, ప్రేక్షకులను ఒప్పించింది. చాలాకాలం తర్వాత గీతాంజలిని మళ్లీ నాయికగా చూచే అవకాశాన్ని శ్రీ స్వరాజ్య లక్ష్మి ప్రొడక్షన్స్ అధినేతలు కల్పించారు. కాంతారావుకు నాయికగా గీతాంజలి నటించనున్న యీ చిత్రానికి బి. వి. శ్రీనివాస్ దర్శకుడు. ఇది జానపదం. అయినా ఫ్యామిలీ సెంటిమెంట్స్ నిండుగా వున్నాయి. ఈ చిత్రంలో కాంతారావు తండ్రికొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తండ్రికి అర్ధాంగిగా అంజలీదేవి నటిస్తున్న యీ చిత్రానికి జి. కె. మూర్తి కథకుడు. ఈ చిత్రానికి సంబంధించిన అన్ని పాటలను టి. వి. రాజు రికార్డు చెయ్యడం పూర్తయింది. శ్రీ రామ్మూర్తి, విశ్వేశ్వరరావు నిర్మించే యీ 'సోషియో — ఫోక్' చిత్రంలోని ముఖ్య పాత్రలను విజయలలిత, ధూళిపాళ, బాలకృష్ణ, రాజనాల (విలన్) గార్లు పోషిస్తున్నారు. షూటింగు జూన్ 21న ప్రారంభమవుతుంది.

* * *

'మెరుపు వీరుడు' చిత్రాన్ని ప్రేక్షక జనరంజకంగా రక్తి కట్టించిన ఎడిటర్ — కమ్ — డైరెక్టరు హరినారాయణ మరొక జానపదాన్ని డైరెక్టు చేస్తున్నారు. ఒకప్పుడు 'ఖడ్గతిక్కన' చిత్రాన్ని రామినీడు దర్శకత్వంలో తలపెట్టిన శ్రీ జాన్, సి. జె. పి. ప్రొడక్షన్స్ పేరిట నిర్మించనున్న యీ చిత్రంలో కాంతారావు నాయక పాత్రను పోషిస్తున్నారు. కథను నిర్మాతే వ్రాసారు. షూటింగు జూలైలో ప్రారంభమవుతుంది.

* * *



'జన్మభూమి'లో విజయలలిత, కాంతారావు

చిత్రసమీక్ష:

# జన్మభూమి

ఎంత తీసినా జానపద చిత్రమవుతుందనేది తెలుగు సినిమాపరిశ్రమ నిర్వచనం! ఎలా తీసినా జనం చూస్తారని నిర్మాతల ధైర్యం! ఈ విధానమే ఇప్పుడిప్పుడు విడుదల అవుతున్న కొన్ని చిత్రాలను దెబ్బ తీస్తున్నది. పద్ధతి మారేదెప్పుడో! పరిశ్రమకి మేలు జరిగేదెప్పుడో?

టి. సి. యస్. పిక్చర్స్‌వారి 'జన్మభూమి' చిత్రంలో ఇప్పటి తెలుగు పరిశ్రమలోవున్న ఒకస్థాయి నటీనటులంతా తెరనిండుగా కనిపించడం చిత్రానికి ఒక వింత శోభకూర్చిందనే చెప్పాలి!

కాని, ఒక చిన్న కథని అంతమంది నటీనటులమీద నడ్డడం సామాన్యమైన విషయంకాదు. అందుకే కథలో పటిష్టత సడలిపోయింది. అయినా వాళ్ళు జలదరించే కథానస్తువు చిత్రీకరణకి ఆయువు పట్టుగా నిలిచి చిత్రాన్ని చూడమని ప్రోత్సహిస్తుంది. ఇదే ఈ చిత్రంలోని ప్రత్యేకత!

కోటలో కలహాలు శృతిమించి రాగాన పడడం— కోటపతలి సామంతులు దీమంతులై ఎదురు తిరిగి అధికారదాహాన్ని తీర్చుకోబోయి ఆహుతికానడం— ఇందులో ఇతివృత్తం.

కథానాయకుడుగా కాంతారావు పాత్ర గురించి ఇందులో విశేషించి చెప్పతగింది లేదుగాని పతాక సన్నివేశంలో దెబ్బతిన్న దీరుడుగా అతని నటన జనాన్ని బాగా ఆకట్టుకుంటుంది. కథానాయకిగా రాజశ్రీ నటన మనోహరంగానేవుంది. పాత్రలని సానపట్టేవుంటే రాజనాల, రామకృష్ణ, బాలయ్య, రామ్మోహన్‌లు జన్మభూమికి కంఠహారాలుగా నిలిచేవారు! ఉన్నంతలో త్యాగరాజు, సత్యనారాయణ పాత్రలు— వారి నటన బాగున్నాయి. విజయలలిత పాత్ర, స్వభావం నృత్యాలు ఆమెని రాకుమార్తె అనిపించవు. ఆమెకు తోడు జ్యోతిలక్ష్మి నృత్యంకూడా వుంది. బాలకృష్ణ, మీనాకుమారి, రామచంద్రరావు నవ్విస్తారు.

జి. విశ్వనాథం దర్శకత్వంలో నిర్మించిన ఈ జానపదానికి సంగీతం కోదండపాణి, రచన జి. కె. మూర్తి, కెమెరా గోపాలరావు నిర్వహించారు. నిర్మాత టి. పి. సుబ్బన్న.

—సితరాజు.



"శ్రీకృష్ణవిజయము"లో ఎన్. టి. రామారావు.

'దేవదాసు' 'కన్యాశుల్కం' 'ఏకవీర' లాంటి కళాత్మక చిత్రాలను నిర్మించిన డి ఎల్ నారాయణ యిప్పుడు క్రైం వైపుకి మొగ్గారు. కథను నిర్మాత వ్రాసారు మాటలను జూనియర్ సముద్రాల, సంగీతాన్ని శంకర్ సమకూరుస్తున్నారు. పి. సుబ్రహ్మణ్యం యీ చిత్రానికి దర్శకుడు శ్రీ సుబ్రహ్మణ్యానికి దర్శకత్వభారాన్ని ప్రథమంగా అప్పగించినది డి ఎల్ నారాయణగారే చిత్రానికి సంబంధించిన పాటలన్నీ రెడీగా వున్నాయి షూటింగు జూలై 10 న ప్రారంభమౌతుంది చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎస్వీరంగారావు, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబులు పోషిస్తారు. కథానాయిక, హాస్యరసపోషకుని పాత్రలను కొత్తవాళ్ళకు యివ్వాలనుకుంటున్నట్టు శ్రీ డి. ఎల్. నారాయణ వెల్లడించారు.

# కొత్త దర్శకుడు సంగీత దర్శకుడూ

ప్రముఖ నిర్మాత శ్రీ రామానాయుడు వెండితెరకు ఒక దర్శకుడ్ని, ఒక సంగీత నిర్దేశకుడ్ని పరిచయం చేస్తున్నారు ఈ చిత్రకథను తురయూర్‌మూర్తి వ్రాయగా, మాటలను బొల్లిముంత శివరామ కృష్ణయ్య సమకూరుస్తున్నారు జూలైలో షూటింగు ప్రారంభమౌతుంది. ముఖ్య భూమికలను జగ్గయ్య, వాణిశ్రీలు ధరిస్తున్నారు. దర్శకుడు—పావయ్య. సంగీత సారధి – రాఘవులు.

శ్రీ ఘంటసాల, ఎం. ఎస్. విశ్వనాథం గార్లవద్ద సహాయకుడిగా పనిచేసిన శ్రీ రాఘవులుకు రామానాయుడుగారు సంగీత సారధ్యాన్ని అప్పగించారు.

హీరో నాగేశ్వరరావుగారితో ఎప్పుడు ప్రారంభిస్తారు? అని రామానాయుడు గార్ని ప్రశ్నించాను. 'అక్టోబరు నుండి అనుకుంటున్నాను.' మరి కథ రెడీగావుందా? 'హాఁ ఎస్. హిందిలో 'న్యూఢిల్లీ' చిత్రాన్ని చూచే వుంటారనుకుంటా. అదే 'కాలం మారింది—మనుషులు మారాలి' ఈ కథను 'టేకప్' చేసాను. దర్శకత్వాన్ని శ్రీ కె. ఎస్. ప్రకాశరావు, సంగీత దర్శకత్వాన్ని కె. వి. మహదేవన్ నిర్వహించే యీ చిత్రంలో శ్రీ అక్కినేని కథానాయకుడు.'

# తెలుగులో బాలక్

తెలుగుచిత్ర నిర్మాతల లిస్టులో మరొక సంఖ్య పెరిగింది. ఆయనపేరు సీతారామరాజు. శ్రీ డి. వి. ఎస్. రాజు గారి ఆఫీసులో జూన్ 22 న సాగర్ ఫిలింస్‌ను ప్రారంభించారు. ప్రప్రథమంగా పిల్లలకు ప్రాధాన్యతగల ఫ్యామిలీ సెంటిమెంట్సు నిండిన సాంఘికచిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించారు. అందుకే హిందీలో విజయవంతంగా ప్రదర్శింపబడ్డ 'బాలక్' చిత్రాన్ని కొన్నారు. తెలుగు కథా సంవిధానాన్ని నాగర్‌కోయిల్ పద్మనాభం, సముద్రాల తయారు చేస్తున్నారు. దర్శకత్వాన్ని శ్రీ సి. ఎస్ రావ్, సంగీత సారధ్యాన్ని టి వి రాజు నిర్వహించనున్న ఈ చిత్రం షూటింగు జూలైలో ప్రారంభమవుతుంది.

# ముగ్గురు కథానాయికలు

శ్రీ ఎన్. టి. రామారావు కథానాయకుడిగా నటించనున్న ఎస్. వి. ఎస్.



"రౌడీరాణి"లో కిస్‌మిస్, రాజబాబు.



"కిలాడీసింగన్న"లో విజయరాధిక, యస్. వి. రంగారావు, భవాని.

# సినిమా

పిక్చర్స్‌వారి సాంఘిక చిత్రానికి ఇంత వరకు అయిదు పాటలు రికార్డు చెయ్యబడ్డాయి. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వాన్ని కె. విశ్వనాథ్ నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్స్ వుండగలరని, నిర్మాత శ్రీ జగన్నాధరావు వెల్లడించారు. ఈ చిత్రానికి సముద్రాల రామానుజాచార్యులు సంభాషణలను; టి. వి. రాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

* * *

శ్రీ ఎన్. టి. ఆర్. హీరోగా నటిస్తున్న 'విజయం మనదే' త్వరలోనే విడుదలవుతుంది. సరోజాదేవి నాయికగా, దేవిక చెల్లెలిగా నటించిన ఈ సాంఘిక కథాగమనం కలిగిన జానపదాన్ని విఠలాచార్య డైరెక్టు చేసారు. శ్రీ సాంబశివరావు నిర్మించిన ఈ చిత్రానికి ఘంటసాల సంగీతసారథి.

## యన్. టి. ఆర్. 200 చిత్రాలు

ఎస్.ఆర్ ఎస్టేట్స్ భారీ ఎత్తున నిర్మిస్తున్న 'కోడలు దిద్దిన కాపురం' షూటింగు శరవేగంతో సాగిపోతూంది. ఇది రామారావుగారి 200వ చిత్రం. ఈ చిత్రానికి యోగానంద్ దర్శకుడు. మాటలను డి. వి. నరసరాజు, సంగీతాన్ని టి. వి. రాజు సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలో కనిపించే పాత్రలను ఎన్. టి. రామారావు, జగ్గయ్య, రేలంగి, నాగభూషణం, పద్మనాభం, సత్యనారాయణ, సావిత్రి, వాణిశ్రీ, సంధ్యారాణి, త్యాగరాజు, ధూళిపాళ, మిక్కిలినేనిగార్లు పోషిస్తున్నారు.

1949లో రంగప్రవేశం చేసిన శ్రీ రామారావు 20 సంవత్సరాల్లో 200 చిత్రాల్లో నటించడం తేలికైన విషయం కాదు. సాలుకు సగటున పదిచిత్రాల్లో నటించారన్న మాటే. ఇప్పటికీ శ్రీ రామారావులో తొలినాటి ఉత్సాహం, వృత్తిలో దీక్ష కనిపిస్తూనేవుంది

## రంగేళీరాజా

హీరో నాగేశ్వరరావుగారిని 'శభాష్ రాజా'గా చూసారు. అందులో 'శభాష్'గా నటించారని మీరంతా అన్నారు. చిత్రాన్ని ఆదరించారు ఇప్పుడు 'శభాష్‌రాజా'ను రాజ్యంపిక్చర్స్‌వారు 'రంగేళీరాజా' రూపంలో పంపిస్తున్నారు. 'శభాష్ రాజా'ను డైరెక్టు చేసిన శ్రీ సి.ఎస్. రావు 'రంగేళీరాజా'ను డైరెక్టరు చెయ్యడం ఒక విశేషం.

రాజ్యం పిక్చర్స్ హైదరాబాదు సారథీ స్టుడియోలో జులై 1న 'రంగేళీరాజా' చిత్రాన్ని ప్రారంభించారు. టైటిల్ పాత్రను శ్రీ నాగేశ్వరరావు ధరించే ఈ హాస్య సమ్మిళితమైన ఫ్యామిలీ సెంటిమెంటల్ కథకు భమిడిపాటి మాటలను వ్రాసారు. శ్రీ ఘంటసాల సారథ్యంలో జూన్ 14న మూడుపాటలు రికార్డు చెయ్యబడ్డాయి. శ్రీమతి లక్ష్మీరాజ్యం అండ్ శ్రీధరరావులు నిర్మిస్తున్న ఈ చిత్రానికి కమల్‌ఘోష్ ఛాయను, జి వి. సుబ్బారావు శిల్పాన్ని నిర్వహిస్తున్నారు. చిత్రంలోని ప్రధానపాత్రలను కాంచన, చలం, గుమ్మడి, సత్యనారాయణ, వందనలు పోషిస్తున్నారు. ఈ చిత్రం రాజశ్రీ పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

* * *

## సినిమా డైరీ

● ప్రొడ్యూసర్స్ కంబైన్స్ నిర్మిస్తున్న కలర్ చిత్రానికి "ఇద్దరమ్మాయిలు" అని పేరు పెట్టారు

● అశోక్‌మూవీస్ నిర్మిస్తున్న చిత్రానికి "పవిత్రబంధం" అనిపేరు పెట్టారు.

● "శ్రీకృష్ణ విజయము" షూటింగు జూన్ 19 నుండి 27 వరకు జరిగింది. ఎన్. టి. రామారావు, జమున, జయలలిత, రంగారావు, దేవిక, సంధ్యారాణి పాల్గొన్నారు. [ప్రసాద్‌స్టూడియో]

● నవశక్తి పిక్చర్స్‌వారి షూటింగు జూన్ 15 నుండి 24 వరకు జరిగింది. [ప్రసాద్‌లో] రామారావు, శారద శ్యామల, పద్మనాభంలు పాల్గొన్నారు.

● శ్రీస్వరాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి షూటింగు జూన్ 21న వాహినీ స్టుడియోలో ప్రారంభమైంది. కాంతారావు, అంజలీదేవి, రాజనాల పాల్గొన్నారు. ఈ చిత్రంలో గీతాంజలి కథానాయిక.

'మెరుపువీరుడు' చిత్రాన్ని నిర్మించిన అజంతా మూవీస్ తమ రెండవ ప్రయత్నంగా ఒక క్రయం(థ్రిల్లర్‌ను ప్లాన్ చేస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలను శ్రీ కొమ్మూరి సాంబశివరావు వ్రాస్తున్నారు. ఎడిటరు హరినారాయణ దర్శకత్వాన్ని; ఘంటసాల సంగీత దర్శకత్వాన్ని నిర్వహిస్తారు.

* * *

ప్రొడ్యూసర్స్ కంబైన్స్ నిర్మిస్తున్న మొదటి తెలుగు కలర్‌చిత్రం పూర్తయింది. ఈ చిత్రానికి 'ఇద్దరమ్మాయిలు' అని పేరుపెట్టారు. ఇద్దరు అమ్మాయిలుగా వాణిశ్రీ (ఒకే అమ్మాయి) నటించింది. ఒక అమ్మాయి ప్రియుడిగా హీరో నాగేశ్వరరావు; మరొకమ్మాయి భర్తగా శోభన్‌బాబు నటించారు. కన్నడంలో విజయశంకా ప్రయోగించిన 'కప్ప



"మూగప్రేమ"లో వాణిశ్రీ, విజయలలిత, శోభన్‌బాబు

తెలుపు' చిత్రంయొక్క తెలుగురూపమే యీ 'యిద్దరమ్మాయిల'కథ; కన్నడ చిత్రాన్ని డైరెక్టుచేసిన ఎస్. ఆర్. పుట్టన్న తెలుగు చిత్రాన్నికూడా డైరెక్టు చేసారు. ఈ చిత్రానికి డి. వి. నరసరాజు రచనా విభాగాన్ని, కె. వి. మహదేవన్ సంగీత విభాగాన్ని నిర్వహించారు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎస్వీరంగారావు, గుమ్మడి, రాజబాబు, రావి కొండలరావు, రమాప్రభ, వాగర్య, రుక్మిణి

## సినిమా

గార్లు పోషించారు ఈ చిత్రం అతి త్వరలో నవయుగా పిక్చర్స్‌ద్వారా విడుదలవుతుంది ఈ చిత్రనిర్మాతను యిటీవల జెమినీస్టుడియోలో కలిసినప్పుడు, వారి ద్వితీయ చిత్రానికి సంబంధించిన కథను డైరెక్టరు పుట్టన్నతో చర్చించడాన్ని చూశాను. నెక్స్టు పిక్చర్ ఎప్పుడు? అని అడిగాను. 'నాదగ్గర మూడు కథలు రెడీగా వున్నాయి. హీరోకు చదివి వినిపించి, రెండవ చిత్రాన్ని ప్రారంభించా లనుకుంటున్నాను' అన్నారు. ఈచిత్రాన్ని కూడా పుట్టన్నే డైరెక్టు చేస్తారు.

## పవిత్రబంధం

'సుమంగళి' చిత్రాన్ని నిర్మించిన అశోక్‌మూవీస్ ప్రస్తుతం నిర్మిస్తున్న చిత్రానికి 'పవిత్రబంధం' అని పేరు పెట్టారు. ఈ టైటిల్‌ను హీరో నాగేశ్వరరావు పెట్టినట్టు నిర్మాతల్లో ఒకరయిన ప్రతిభాశాస్త్రి వెల్లడించారు. ఈ చిత్రానికి ఆరుద్ర రచనను, రాజేశ్వరరావు సంగీతాన్ని, రామకృష్ణరావు ఛాయను, కృష్ణారావు శిల్పాన్ని, సత్యం కూర్పును నిర్వహిస్తున్నారు. శ్రీ టి. గోవిందరాజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, వాణిశ్రీ కాంచన, పద్మనాభం, గీతాంజలి, నాగయ్య, జి. వరలక్ష్మి, కృష్ణంరాజ్,

## మీకు తెలుసా?

ఇప్పుడు ప్రముఖ నేపథ్యగాయకులుగా చెలామణి అవుతున్న వాళ్ళంతా దర్శి ప్రారంభంలో చిత్రపరిశ్రమ 'అన్‌ఫిట్' అనిందట.

పి. బి. శ్రీనివాస్ గాయకుడు మాత్రమే కాదు. అయిదు భాషలు నేర్చిన వాడు.

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం తనకు నచ్చిన పాత్ర వస్తే సినిమాల్లో నటించగలనన్నాడు. పాటలతోనే తీరికలేదు—యిక నటుడయితేనో?

నటి కె. ఆర్. విజయకు కిరిణి పండ్లు అంటే చాలా యిష్టమట ఆమె తినడమేగాక తనకు తెలిసిన వాళ్ళందరికీ యీ కిరిణిపండ్లను పంచి పెడుతుందట.



"మల్లెల మనసు"లో అనిత, విజయనిర్మల.



'తల్లి దండ్రులు'లో సావిత్రి.

పెరుమాళ్ళు, రావికొండలరావులు నటిస్తున్నారు. శ్రీ వి. మధుసూదనరావు డైరెక్టు చేస్తున్న 'పవిత్రబంధం' చిత్రానికి టి. వి. ఎస్. శాస్త్రి సహనిర్మాత.

* * *

వేముల నాగభూషణం, కన్యకా పరమేశ్వరి కథని 'పార్వతీ విజయం' పేరుతో త్వరలో ఆంధ్రలో విడుదల చెయ్యడానికి సిద్ధపరుస్తున్నారు శ్రీ వెంకటరామ పిక్చర్స్ పతాకంపై తెనిగిస్తున్న ఈ చిత్రంలో రాజ్‌కుమార్, కల్పన, విజయలలిత, రమాప్రభ మొ॥ వారున్నారు. గబ్బిట వెంకటరావు రచన చేశారు. దర్శకుడు హనుమ్సారు కృష్ణమూర్తి.

—శ్రీనివాస్ ●

## అవీ.. ఇవీ!

ఇటీవల మద్రాసు టి. నగర్‌లోని త్యాగరాజ మందిరంలో శ్రీలాల్‌గుడి పూర్ణచందర్ గాత్రం—ఫిడేల్ కచేరీ జరిగింది. శ్రీలాల్‌గుడి పూర్ణచందర్ ఆంధ్రులు, అపారమైన సంగీత విద్యను ప్రసాదించిన తన గురువు, మహావిద్వాంసులైన శ్రీలాల్‌గుడి జయరామన్‌గారికి కృతజ్ఞతా సూచకముగా తనపేరు అంకితం చేసుకున్న ప్రథమ శిష్యులు

ఆ రోజు కచేరీ ప్రారంభానికి సంగీత సామ్రాట్ శ్రీ చెంబై వైద్యనాథభాగవతార్, సంగీతశాస్త్ర కోవిదులు శ్రీ సాంబమూర్తి, పద్మశ్రీ నాగయ్య మొదలైన ప్రముఖులు, అనేకమంది సంగీత విద్వాంసులు, రసికులు విమర్శకులు విచ్చేసారు.

త్యాగరాజమందిరం ప్రతినిధిగా శ్రీరామచంద్ర అప్పారావుగారిచే కానుకగబడిన బంగారు పతకమును, సంగీత సామ్రాట్ శ్రీ చెంబై వైద్యనాథ భాగవతార్ శ్రీ లాల్‌గుడి పూర్ణచందర్‌కు బహూకరిస్తూ "నాద సుధారస" అనుబిరుదును ప్రసాదిస్తూ ఆశీర్వదించారు.

శ్రీ హరి అచ్యుతరామశాస్త్రి వయొలిన్‌తో, శ్రీకుత్తాలం విశ్వనాథయ్యర్ మృదంగంతో ఈ సంగీత కచేరీకి సమర్థనీయంగా సహకరించారు.

—ఒ. వి.

ఏర్పాటు చేస్తే తమ ప్రిస్టేజికి దెబ్బ అన్నారు. జనసంఘం ఎక్కడ బలంగా ఉందో అక్కడే తామూ సభ చెయ్యాలన్నారు. ప్రధాన మంత్రి వీరి చెప్పుడు మాటలకి లొంగి పోయారు.

ఈ సందర్భంలో 'హిందూస్తాన్ టయిమ్స్' వార్త ఒకటి ఉదహరిస్తాను—

# న్యూఢిల్లీ లేఖ

(7వ పేజీ తరువాయి)

'2000 మంది పోలీసుభటులూ, 16 మంది గెజెటెడ్ పోలీసు ఆఫీసర్లూ, ఒక సి. ఐ. డి., 48 గంటలు రిహార్సు చేశారు., ఒక డిప్యూటీ కమిషనరు, మునిసిపల్ కమిషనర్ ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు— అప్పుడే ప్రధానమంత్రి ఇందిరాగాంధి చాందినీ చవుక్‌లో 60 నిమిషాల ఉపన్యాసానికి నాంది జరిగింది

'ఈ ఒక్కసారికి చాందినీ చవుక్‌లో రద్దీ, వ్యాపారం, చివరికి బస్సులు కూడా లేవు. రయిలే స్టేషన్, ఫవుంటెన్ బస్ టెర్మినస్‌లని ఎర్రకోట అవతలి వయిపుకి మార్చారు ఎందరో ప్రయాణికులు తమ మామూలు బస్సులు ఎక్కటానికి మయిలు దూరం ఎక్కువ నడవ వలసి వచ్చింది.

'తిలక్ వంతెన వద్ద నుంచి, రింగ్ రోడ్ద్వారా, సభ జరిగే చోటుదాకా పోలీసులు వరుసగా నుంచున్నారు. ప్రతి మూలలోనూ పోలీసు రేడియో 'అవుట్ పోస్ట్'లు కనిపిస్తూనే ఉన్నాయి చాందినీ చవుక్ పెద రస్తాలో ఎన్నో 'బారికాడ్'లు ఏర్పరచారు.

'షాపులవాళ్లని పోలీసువారు తనిఖీ చేశారు, ఎవరెవరికి తుపాకీలయిసెన్సులు ఉన్నాయి వగయిరా. ప్రతి ఇంటి కప్పుమీదా కాపలా పెట్టారు. టవున్ హాల్ మీద కూడా పోలీసువార నుంచన్నారు.

'సాయంత్రం 6 గంటలకి షాపులు చాలా వరకూ మూసివేశారు. జనం అప్పటికి గుమిగూడటం ప్రారంభించారు. వీరిని అదుపులో పెట్టటానికి పోలీసులు ఎంతో కష్టపడారు ఏ జనం కోసం శ్రీమతి గాంధి ఉపన్యాసం ఇచ్చారో వారిని వేదికకి కొన్ని వందల గజాల దూరంలో ఉంచటం జరిగింది. వారు గుద్దులాడుకున్నారు నలిగారు, చెమటల వోడ్చారు...

'వేదిక ఎత్తు సుమారు 7.5 అడుగులు దాని వైశాల్యం సుమారు 13 చదరపు గజాలు. చాందినీ చవుక్ నుంచి ఫతేపూర్ దాకా ఫ్లడ్‌లయిట్లు ఉజ్జ్వలంగా వెలిగిపోయాయి. [వేదికకి తొమ్మిది స్తంభాలు ఉన్నాయి. దానిని కట్టటానికి ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ అనుమతి తీసుకోకపోవటంచేత దానిని విరగ కొట్టారని ఒక వాద వివాదం జరిగింది.....]

## కర్చుల అంచనా

'ఈ సభ మొత్తం కర్చు.... కొన్ని లక్షల రూపాయలు ఉంటుందని అంచనా....

"ప్రధాన మంత్రి 'జైహింద్'తో సభ ముగిసినప్పుడు పోలీసు ఆఫీసర్లు ముఖాల మీద స్వేద బిందువుల్ని తుడుచుకుని 'అమ్మయ్య'! అనుకున్నారు....."

ఈ ప్రాంతం అంతా పోలీసు రాజ్యం అయిపోయిందన్న మాట.

గుంపులని బట్టి ప్రజాదరణని లెక్క వెయ్యలేము. 1971 లో మునిసిపల్ ఎన్నికలు జరిగినప్పుడు నిజానిజాలు తెలుస్తాయి. చీలిపోయిన కాంగ్రెసు ఢిల్లీలో గెలవ గలదా? ప్రధానమంత్రిని ఈ విధంగా వినియోగించుకునే బదులు ఢిల్లీలో పదవులకి ప్రాకులాడే రాజకీయవాదులు తమ ఇంటిని చక్క బెట్టుకుంటే మంచిది.



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



భారతి